సాహిత్యం గత వారంరోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

9-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 280, పేజీలు : 10+4 వెల : 6.50

విద్యుత్‌షాక్‌తో ఏనుగు మృతి 3లో

50 వేల మందికి నాలుగే టాయిలెట్లు గాజాలో దీనస్థితి 5లో

# ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం

## ● ఆహారశుద్ధి రంగంలో ప్రత్యేక కృషి ● జిల్లాకు ఓ ఆహార కేంద్రం ● మిల్లెట్ బోర్డు ఏర్పాటు: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** ఆహారశుద్ధి రంగంలో మేక్‌ఇన్ ఆంధ్రప్రదేశ్ మార్క్ స్పష్టంగా కన్పించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. ఉద్యాన పంటలసాగులో రైతులకుఅన్నివిధాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఉద్యాన పంటల ఉత్పత్తులకు పెట్టుబడికి తగిన గిట్టుబాటు ధరను కల్పిస్తామన్నారు. ప్రత్యామ్నయ పంటల సాగులో భాగంగా ఉద్యాన పంటలు,చిరు ధాన్యాల సాగును ప్రోత్సహిస్తామన్నారు. ఉద్యాన రైతు ఆయా తరుణాల్లో సైతం ఆర్థికంగా పరిపుష్టంగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆహారశుద్ధి రంగంలో తమ ప్రభుత్వం ఇప్పటికే పలు అడుగులు ముందుకు వేసిందని, పెద్దపెద్ద సంస్థలు ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు వచ్చాయన్నారు. ఈ రంగంలోను రూ.వందల కోట్లుపెట్టుబడులు వస్తున్నాయన్నారు.

జిల్లాకో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను టార్గెట్‌గా పెట్టుకుని ముందుకు వెళ్తున్నారు.మొత్తం 25 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు అందుబాటులోకి రావాల్సి వుందన్నారు. చిరుధాన్యాల విషయంలో ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. మిల్లెట్ బోర్డు ఏర్పాటు దిశలో చర్యలు ముందుకు సాగుతున్నాయన్నారు. రైతులను ఉద్యానపంటల సాగుదసలో ప్రోత్సహించేందుకు అన్నిరకాలుగా ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తోందని తెలిపారు. వ్యవసాయాన్ని అత్యంత కీలక ఆర్థికవనరుగా గుర్తించినట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. వ్యవసాయరంగంలో కౌలు,చిన్న,సన్నకారు రైతాంగానికి భాగస్వామ్యాన్ని అందిస్తున్నామన్నారు.వారికి రైతు భరోసా పెట్టుబడి సాయంతో పాటుగా బ్యాంకుల ద్వారా రుణాలను అందిస్తున్నామన్నారు.అన్ని రకాల రాయితీలను వారి అందిస్తోన్నట్లు వివరించారు. ఆహారశుద్ధి రంగంలో కొత్త విధానం అమలు ద్వారా ప్యాకేజింగ్ పరిశ్రమకు ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టామన్నారు.

రైతు ఆధారిత విధానంగానే దీనికి ప్రభుత్వం రూపకల్పన చేసినట్లు సిఎం జగన్ తెలిపారు.ఆహార శుద్ధి రంగంలో మేక్ ఇన్ ఆంధ్రప్రదేశ్ మార్క్ స్పష్టంగా కనిపించాలనే ఉద్దేశంతో కొత్త విధానానికి రూపకల్పన చేసామని ఆ దిశలో చర్యలు సత్వరం జరగాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఉద్యానపంట సాగు, వాణిజ్యపంటల సాగును మార్కెట్ స్థితి గతులకు అనుగుణంగా ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకు వీలుగా నూతన ఆహారశుద్ధి విధానం అమల్లోకి వచ్చినందున రైతు భరోసా కేంద్రాలు ప్రాథమిక ప్రాసెసింగ్ కేంద్రాలుగా మారనున్నట్లు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలు నైపుణ్యాభివృద్ధి సంస్థలు, ఆగ్రో ప్రాసెసింగ్ క్లస్టర్ల అభివృద్ధి, ఆహార న్యాణ్యతా పరీక్షకేంద్రాలు, విత్తన నిర్వాహణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారులు ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.ప్రాసెసింగ్ రంగంలో మామిడి, అరటితో, చీనీ, బత్తాయిలతో పాటుగా టమోటోను ప్రోత్సహించాలన్నారు. ఉద్యాన రంగంలో అన్ని ఉత్పత్తులను ప్రాసెసింగ్ రంగంలోకి తీసుకుని రావడం వలన ≫2

## 'నాట్ బిఫోర్ మి' విచారణ నుంచి తప్పుకొన్న జడ్జి

### ఎంపి రఘురామ పిటిషన్

**విజయవాడ, నవంబరు8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేస్తూ వైకాంగ్రెస్ పార్టీ రెబెల్ ఎంపి కనుమూరి రామకృష్ణంరాజు దాఖలు చేసిన ప్రజావ్యాజ్యంపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. సిఎం జగన్.ఆయన బంధుగణం, వివిధ కంపెనీలకు రూ.కోట్లులో అనుచిత లబ్ది చేకూరులా వైకాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, రూపొందించిన పాలసీలపై సిబిఐ దర్యాప్తు కోరుతూ రఘురామ ఫిల్ వేసారు.

దీనిపై " నాట్ బీఫోర్‌మీ" అంటూ విచారణ నుంచి జస్టిస్ రఘునందనరావు తప్పుకున్నారు.ఈ పరిస్థితుల నడుమ రఘురామ ఫిల్ విచారణకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం రిజిస్ట్రీని ఆదేశించారు. నర్సాపురం నుంచి వైఎస్సార్సీ అభ్యర్థిగా లోక్‌సభ సభ్యునిగా గెలిచిన రఘురామ కృష్ణరాజు మూడేళ్లకుపైగా తన పార్టీపై ధ్వజమెత్తున్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో పలు పిటిషన్లు వేసారు. తాజాగా ఆయన ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలుచేస్తూ పిటిషన్‌ను వేసారు.ఈ ≫2



బుధవారం 96వ పడిలోకి ప్రవేశించిన బిజెపి అగ్రనేత అద్వానీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రధాని మోడీ

## అద్వానీకి 96 వసంతాలు

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ అగ్ర నేత, మాజీ ఉప ప్రధాని లాల్‌కృష్ణ అద్వాని (ఎల్‌కే అద్వాని) 96 వ సంవత్సరంలో అడుగుపెట్టారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌నాథ్‌సింగ్ ఢిల్లీలోని అద్వానీ నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు పలువురు కేంద్రమంత్రులు, పార్టీ సీనియర్‌నేతలు ఆయనను కలిసి శుభాకాంక్షలు చెప్పి ఆశీస్సులు అందుకున్నారు. 1927 నవంబరు 8న ఆయన జన్మించారు. బిజేపి వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు. 2 లోక్‌సభస్థానాలున్న బిజేపిని కేంద్రంలో అధికారంలోకి తీసుకురావడంలో అద్వానీదే కీలక పాత్రగా చెప్పవచ్చు.

## ఐఆర్‌ఆర్ కేసుపై ఎసిబి కోర్టులో విచారణ వాయిదా

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగ్ రోడ్డులో అక్రమాల చేసారన్న అభియోగాలపై చంద్రబాబుపై నమోదైన కేసులో విజయవాడ ఎసిబి కోర్టులో బుధవారం విచారణ జరిగింది.ఈ విచారణను ఈ నెల 29వ తేదికి వాయిదావేసింది.ఐఆర్‌ఆర్ కేసులో మాజీ మంత్రి పి,నారాయణ అక్రమాలకు పాల్పడ్డారని నేటి విచారణ సందర్భంగా సిఐడి పిటిషన్ వేసింది. ఐఆర్‌ఆర్ కేసు విచారణను ఎసిబి కోర్టు వాయిదా వేసింది.ఇక చంద్రబాబు స్కిల్ స్కామ్‌పై క్వాష్ పిటిషన్‌పై ఇప్పటికే సుప్రీం కోర్టు తీర్పు రిజర్వు చేసింది.ఈ తీర్పు నేడు వెలువడుతుందని చంద్రబాబు న్యాయవాదులు భావించారు. అయితే తీర్పు వెలువడలేదు. మరో పక్క ఈ నెల 9న చంద్రబాబు ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్ విచారణ జరుగుతుంది. సుప్రీం కోర్టు చంద్రబాబు కేసుల విషయంలో వెలువరించే నిర్ణయాన్ని అనుసరించి కొన్నికేసుల్లో పిటి వారెంట్లుపై ఎసిబి కోర్టు విచారించే అవకాశం ఉంది.

## ఆస్తుల కేసులో సిఎం జగన్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు

### హరిరామజోగయ్య పిల్ విచారణ

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త :** ఆస్తుల కేసులో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి.. తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నాలుగు వారాలు వాయిదావేసింది. 2024లో ఎపి శాసనసభ ఎన్నికలు జరిగేలోగా జగన్‌పై నమోదైన కేసులను తేల్చాలని కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)ని ఆదేశించాలని అభ్యర్థిస్తూ మాజీ ఎంపి, కాపు సంక్షేమ సంఘం నేత హరిరామ జోగయ్య దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్‌వి శ్రావణ్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం బుధవారం విచారించింది. పిటి షనర్ తరపు న్యాయవాది పోలిశెట్టి రాధా కృష్ణ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం ప్రజాప్రయోజన వ్యాజ్యంగా విచారించేందుకు అంగీకరించింది. పిల్‌గా నమోదు చేసి నంబరింగ్ ఇవ్వాలని రిజిస్ట్రీని ఆదేశించింది. జగన్‌తో పాటు సిబిఐని కూడా ప్రతివాదిగా చేర్చాలని ధర్మాసనం నోటీసులు జారీ ≫2

కోటంకలో పరువు హత్య 2లో

## వారికి సామాజిక న్యాయం తెలుసా?



### బస్సు యాత్రలో డిప్యూటీ సిఎం రాజన్నదొర

### వైఎస్సార్సీ, టిడిపి పాలనల మధ్యగల తేడాను ప్రజలు గమనించాలి : మంత్రి

**మెంటాడ (విజయనగరం జిల్లా), నవంబరు 8, ప్రభాతవార్త:** సామాజిక స్పృహ. సామాజిక న్యాయం అంటే ఏంటో టిడిపి నాయకులకి, జనసేన నాయకులకి తెలియదని డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర విమర్శించారు. ఈ కారణంగానే టిడిపి నాయకులు, జనసేన నాయకులు వైఎస్సార్సీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర గురించి అవహేళనగా మాట్లాడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. బుధవారం విజయనగరం జిల్లా సాలూరు నియోజకవర్గ పరిధిలో వైఎస్సార్సీ సామాజిక సాధికార బస్సు యాత్ర జరిగింది. అంతకు ముందు మెంటాడ మండలం పోరాం గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రాజన్నదొర మాట్లాడుతూ టిడిపి పాలనకు, వైఎస్సార్సీ పాలనకు మధ్య ఉన్న తేడాని గమనించాలని ప్రజలకు సూచించారు. అంబేడ్కర్, జ్యోతిబా పూలే, జగ్జీవన్ రామ్, అల్లూరి సీతా రామరాజు, కొమురం భీం గురించి టిడిపి నాయకులు, జనసేన నాయకులకు తెలియదని ఆక్షేపించారు. వీళ్లందరి ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా సిఎం జగన్ పరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోని భగవద్గీత, బైబిల్,ఖురాన్ లాగా భావించబట్టే జగన్ హామీలన్నింటినీ నెరవేరుస్తున్నారని రాజన్నదొర స్పష్టం చేశారు. మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఒక్క హామీని కూడా టిడిపి నెరవేర్చలేదని అపహాస్యం చేశారు. గతంలో ఇచ్చిన ఎన్నికల హామీలకే దిక్కులేదంటే తగుదునమ్మా అంటూ ఇప్పుడు మళ్లీ టిడిపి కొత్త హామీలతో జనంలోకి వస్తోందని ఎద్దేవా చేశారు.

వైఎస్సార్సీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ చేపట్టిన సామాజిక సాధికార యాత్ర విజయవంతంగా కొనసాగుతోందన్నారు. నాలుగున్నరేళ్ల వైఎస్సార్సీ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకు చేపట్టిన ఈ యాత్రకి ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోందన్నారు. ఉత్తరాంధ్రా ప్రాంతానికి చెందిన వెనుకబడిన, బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చెయ్యాలనేదే సిఎం జగన్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే ఒక గిరిజనుడికి ఉప ముఖ్యమంత్రి పదవి లభించిందని, వెనుకబడిన వర్గాలకు చెందిన అనేక మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులయ్యారని మజ్జి శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఉదహరించారు. విశాఖలో రాజధాని ఏర్పాటు, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ≫2

## ● ఇసుక కేసు

### చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ

# 22కు వాయిదా



**విజయవాడ, నవంబరు8, ప్రభాతవార్తప్రతినిధి:** ఉచిత ఇసుక విధానం ముసుగులో అవినీతికిపాల్పడ్డారని, రాష్ట్ర ఖజానాకకు భారీగా నష్టం తెచ్చారంటూ సిఐడి విపక్షనేత నమోదు చేసిన కేసులో చంద్రబాబునాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను ఈ నెల 22వ తేదికి వాయిదా వేసారు. ఈలోగా కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు సిఐడిని ఆదేశించింది.రాజకీయ కార్యకలాపాలకు తనను దూరంగా ఉంచాలని, న్యాయ విచారణ ప్రక్రియలో మునిగిపోయేలా చేయాలని, ఇతరత్రా తనను మానసికంగా వేధించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని చంద్రబాబు తన న్యాయవాదుల ద్వారా దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌లో ఆరోపించారు.తనను ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ ఉద్దేశమని చంద్రబాబు తన పిటిషన్‌లో కోర్డుకకు వివరించారు. వైకాంగ్రెస్‌పార్టీ పాలనలో ఇసుక అక్రమాలు,అవినీతిపై తాను,ఇతర ప్రతిపక్షాలు కలిసి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నామన్నారు. తమ నోళ్లు మూయించాలనే తమపై కేసు పెట్టారని తెలిపారు.ప్రభుత్వం ప్రతీకారానికి పాల్పడుతుందన్నారు.ఈ అంశాన్ని విచారిస్తామని, సిఐడి కౌంటరు దాఖలుచేయాలని హైకోర్టు ఆదేశించింది. ఇప్పటికే చంద్రబాబుకు అనారోగ్య కారాణాలతో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మధ్యంతర బెయిల్‌లభించింది. నిన్న హైదారాబాద్‌లో ఆయనకు కంటి శస్త్ర చికిత్స జరిగింది.

**ఫైబర్‌నెట్ స్కామ్ కేసు సుప్రీంకోర్టులో విచారణ**

సిఐడి చంద్రబాబును నిందితునిగాపేర్కొంటూ కేసు నమోదు చేసింది..ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు తన లాయర్ల ద్వారా సుప్రీం కోర్టును ఆశ్రయించారు.ఈకేసు విచారణను గతంలో సుప్రీంకోర్టు ఈ నెల 9కి వాయిదా వేసింది. గురువారం ఈ కేసు విచారణ జరుగాల్సి వుంది.ఈ కేసు కన్నా ముందు చంద్రబాబు స్కిల్ స్కామ్‌తో సహా వివిధ కేసుల్లో తనను అక్రమంగా చేర్చారంటూ సుప్రీం కోర్టులో వేసిన క్వాష్ పిటిషన్‌పై న్యాయస్థానం తీర్పును ప్రకటించే అవకాశం ఉంది.

## 'దిశ' యాప్ పేరుతో ఏదో దందా?

### పురుషుల మొబైల్స్‌లోకి ఎలా వెళ్తోంది?

### టిడిపి కార్యకర్తలపై 60 వేల తప్పుడు కేసులు

### పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్



**అమరావతి, నవంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** జగనాసుర పాలనలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఆవేదన వ్యక్తం చేవారు.. తెచ్చిన దిశా చట్టానికి దిక్కూమొక్కూ లేదన్నారు. మహిళల భద్రత అంటూ సర్కారు తెచ్చిన దిశ యాప్ పేరుతో ఏదో దందా నడుస్తోందని పేర్కొన్నారు మహిళలు డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన దిశ యాప్ పురుషుల మొబైల్‌లో బలవంతంగా డౌన్‌లోడ్ చేయించటం అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. ఇదే విషయాన్ని ప్రశ్నించిన అనకాపల్లి జిల్లా రేగుపాలెంకు చెందిన సైనికుడు సయ్యద్ ఆలీముల్లాపై పోలీసులు గూండాల్లా దాడి చేయటం దారుణమని పేర్కొన్నారు. దేశభద్రత కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టే సైనికుడు, ఎపికి వస్తే ఆయన ప్రాణాలకు రక్షణలేని దుస్థితి నెలకొందని లోకేష్ వ్యాఖ్యానించారు.

**సైకో కళ్లల్లో ఆనందం కోసమే తప్పుడు కేసులు:**

తప్పుడు కేసులు బనాయించటంలో కొంతమంది పోలీసులు గిన్నిస్‌బుక్‌లో స్థానం కోసం పోటీ పడుతున్నట్టుగా కన్పిస్తోందని లోకేష్‌పేర్కొన్నారు. రొంపిచర్లకుచెందిన నరసరావుపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస రెడ్డిని సామాజిక మాధ్యమాల్లో పోస్టుల కేసు విచారణకంటూ తీసుకెళ్లి అక్రమ మద్యం కేసులో ఇరికించారని ఆరోపించారు.

గత నాలుగున్నరేళ్లుగా టిడిపి కార్యకర్తలు, నాయకులపై రాష్ట్రవ్యాప్తంగా 60వేల తప్పుడు కేసులు బనాయించారని దుయ్యబట్టారు. సైకో సిఎం కళ్లల్లో ఆనందం కోసం న్యాయదేవత కళ్లకు గంతలుకట్టి టిడిపి కేడర్‌ను ఇబ్బందుల పాల్జేస్తున్న కొంతమంది పోలీసులు త్వరలో మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని లోకేష్ పేర్కొన్నారు.

## బస్సు దుర్ఘటన కేసు

# డ్రైవర్, డిపోమేనేజర్ సస్పెన్షన్

### మృతుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వోద్యోగాలివ్వడానికి హామీ




**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ఇటీవల జరిగిన ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాల్లో ఒక్కొక్కరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించనున్నారు. ప్రభుత్వం ఈ ఘటన విషయంలో బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని నిర్ణయించింది. సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి మృతుల కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియాను అందిస్తున్నారు. సిఎం ఆదేశాలకు అనుగుణంగానే మృతుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని విజయవాడ సెంట్రల్ తహసీల్దార్ వెన్నెల శ్రీను ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపారు. ప్రమాద ఘటనలో మృతురాలు మోతాని కుమారి కుమారుడు కిశోర్‌బాబుకు అతని అర్హతలను అనుసరించి క్లాస్-4 ఉద్యోమివ్వాలని ప్రతిపాదించారు.చనిపోయిన మరో చిన్నారి చెర్రీ తండ్రి ఎలిషాను ప్రభుత్వ డ్రైవర్‌గా మార్చాలని తహసీల్దార్ ప్రతిపాదన చేసారు.

ఎలిషా ప్రస్తుతం రాష్ట్రమంత్రి కారుమూరి నాగేశ్వర రావువద్ద ప్రైవేటు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఆర్టీసీలోనే అవుట్ సోర్సింగ్ ≫2

## నేటినుంచి 'వై ఆంధ్రా నీడ్స్ జగన్' కార్యక్రమం

### గణనీయంగా పెరిగిన తలసరి ఆదాయం: సజ్జల

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో తలసరి ఆదాయం గణనీయంగా పెరిగిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.ఈ విషయంలో గత ప్రభుత్వ హయంలో 17వ స్దానంలో ఉంటే, సిఎం జగన్ పాలనలో 9వ స్దానంలో ఉన్నామన్నారు.కరోనా కారణంగా రెండేళ్లు ఆర్థిక సంక్షోభం ఏర్పడినా లక్ష్యాలకు అనుగుణంగా పని చేసామన్నారు.ఏ సంక్షేమ కార్యక్రమాన్ని ఆపలేదన్నారు.ఏపీలో ఈ నెల 9 నుంచి "వైఆంధ్రా నీడ్స్ జగన్" కార్యక్రమం ప్రారంభమవుతుంది. సిఎం జగన్ పాలనలో జరిగిన సంక్షేమం.అభివృద్ధిని ప్రజలకు ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ యంత్రాంగం ప్రజల ముందు ఉంచుతుంది.సచివాలయాల ద్వారా జరిగిన అభివృద్ధిని ప్రజల ముందుపెడతారు.ఇది కదా అభివృద్ధి అంటే అని అధికార యంత్రాంగం ప్రజలకు నేరుగా వివరిస్తుంది.ఈ సందర్భంగా బుధవారం సజ్జల మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గత నాలుగున్నర ≫2



బుధవారం డెహ్రాడూన్‌లోని రాజ్‌భవన్‌లో ఉత్తరాఖండ్ గవర్నర్ గుర్మీత్‌సింగ్, సిఎం పుష్కర్ సింగ్‌తో రాష్ట్రపతి ముర్ము

# ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం

≫ రైతు సాగుపై మరింత ఆసక్తి పెరుగుతుందన్నారు. దీనితో పాటు ఆర్థికంగా పరిపుష్టం కాగలమనే నమ్మకం, గ్యారెంటీని కలుగుతుందన్నారు. రైతుకు ఆ దిశలో భరోసాను ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వ్యవసాయరంగాన్ని మనం ప్రధాన ఆర్థికవనరుగా భావిస్తున్న దశలో రైతులకు అత్యంత ప్రయోజనాన్ని కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో తాజా పరిస్థితులు, ఇతరంశాలపైన ఆయన అధికారులనుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. ఆయా పథకాలను అమలు చేసే క్రమంలో అనుసరించాల్సిన విధానాలపై పలు మార్గదర్శకాలు, సూచనలు చేసారు. రైతులకు అవసరమైన పనిముట్లును రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తోందన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ఇవి అందుబాటులో ఉంటాయన్నారు. తమ ప్రభుత్వం ఆహారశుద్ధిరంగంలో తీసుకుని వస్తున్న విధానాల వలన టమోటా సహా ఆయా పండ్లతోటలకు నష్టాలు లేని పరిస్థితులు ఏర్పడనున్నాయన్నారు.

రైతులు మార్కెట్ ఆటుపోటులను తట్టుకునే దిశలో చర్యలు చేపట్టామన్నారు. ఇందుకు సంబంధించి తాము అమలులోకి తెచ్చిన పాలసీకి మంచి స్పందన లభిస్తుందన్నారు. చిరుధాన్యాలకు మార్కెటింగ్‌ను కల్పించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా చిరుధాన్యాలను అందించే దిశలో చర్యలు తీసుకున్నామన్నారు.



ఆగ్రాలోని తాజ్‌మహల్ వద్ద యమున ఒడ్డున పేరుకుపోయిన చెత్తా చెదారం. అదే వాయు కాలుష్యానికి కారణం

# రాష్ట్రంలో ఎన్నికల సంఘం ఆదేశాలు బేఖాతరు

## ప్రజల విజ్ఞప్తులు బుట్టదాఖలు

### దొంగ ఓట్లు, అర్హుల పేర్లు తొలగింపుపైనే ప్రభుత్వం దృష్టి

### ఎన్నికల కమిషన్‌ను కలసిన అనంతరం మీడియాతో అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాలను కలెక్టర్లు, కిందిస్థాయి అధికారులు ఖాతరుచేయటం లేదని, ప్రతిపక్షాలు, ప్రజల విజ్ఞప్తులను కూడ బుట్టదాఖలు చేస్తున్నారని టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడుతోపాటుపార్టీ శ్రేణులు బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రఎన్నికల కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అధికార పార్టీ అండతో తప్పులు చేస్తున్న క్రిందిస్థాయి ప్రభుత్వ సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల ప్రధానాధికారిని కోరారు. చాలా చోట్ల జిల్లా కలెక్టర్లు, ఎలక్షన్ కమిషనర్ ఆదేశాలను అమలు చేయటం లేదని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎన్ని ఆదేశాలు ఇచ్చారు. ఎన్ని అమలయ్యాయి.. తప్పుచేసిన వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే అంశాలపై దృష్టిపెట్టి కఠినంగా వ్యవహరించాలని రాష్ట్రఎన్నికల ప్రధానాధికారిని కోరారు. ఈబృందంలో టిడిపి నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎంఎ షరీఫ్, వర్ల రామయ్య, పరుచూరి అశోక్‌బాబు, పిల్లి మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు.. ప్రజలు వైఎస్సార్సీ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని పసిగట్టిన జగన్‌రెడ్డి అతని ప్రభుత్వం ఓటర్ల జాబితాలో అవకతవకలకు తెరలేపిందని, దొంగ ఓట్లుసృష్టించటం, అర్హుల ఓట్లు తొలగించటం అనే తంతుని నిరంతరం కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రత్యేకంగా దొంగఓట్ల కోసమే జగన్‌రెడినడ వలంటీర్లు, సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు కన్పిస్తోందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా ఉపాధ్యాయులు, కొందరు ప్రభుత్వాధికారులు ఎన్నికల వ్యవస్థలో కీలకంగా పనిచేసేవారన్నారు. కానీ జగన్‌రెడ్డి ఒక దుర్బుద్ధితో వలంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. ఆ వ్యవస్థలు ఎన్నికల ప్రక్రియలో వేలు పెట్టటం, ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడటం రివాజుగా మారిందన్నారు. ఈ మాట ఏం అనటం లేదని, అన్ని పార్టీలు, ప్రజలే అంటున్నారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మీడియాలో వచ్చే కథనాలు కూడ ప్రజల అభిప్రాయాన్ని ధృవీకరిస్తున్నాయని తెలిపారు.

**విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో చెట్టుకి ఓటుహక్కు కల్పించారు:**

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఒక చెట్టుని ఓటర్ల జాబితాలో ఓటు హక్కు ఉన్న వ్యక్తిగా ఈ ప్రభుత్వం చిత్రీకరించిందన్నారు. ఒక్కో వ్యక్తికి మూడు, నాలుగుచోట్ల దొంగఓట్లు కల్పించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సాధారణ వ్యక్తులకు కాదు, ఏకంగా ప్రభుత్వ పెద్దలు, మంత్రులుగా ఉన్నవారికి రెండు, మూడు చోట్ల ఓట్లు ఉన్నాయన్నారు. అనిల్‌కుమార్ ఎవరో ఈ ప్రభుత్వానికి, అధికారులకు తెలియదా? అనిప్రశ్నించారు. ఇలాంటి అనైతిక పద్ధతుల్లో మరీ ముఖ్యంగా కేవలం దొంగ ఓట్లతోనే వచ్చేఎన్నికల్లో గెలవాలని జగన్‌రెడ్డి విశ్వప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

**ప్రతిపక్షాల విజ్ఞప్తులు, ఎన్నికల సంఘం ఆదేశాలను జిల్లా కలెక్టర్లు, అధికారులు బుట్టదాఖలు:**

ఎప్పటికపుడు ఎన్నికల ప్రక్రియలోజరిగే తప్పులు, ఓటర్ల జాబితాకు సంబంధించిన తప్పుల్ని స్థానికంగా ఉండే జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్తున్నామని, వారు స్పందించకపోతే ఎపుడూ వీలైతే అపుడు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కలుస్తున్నామని తెలిపారు. కానీ పైస్థాయి నుంచి వచ్చే ఆదేశాలను జిల్లా కలెక్టర్లు బుట్టదాఖలు చేస్తున్నారని తెలిపారు. దొంగ ఓట్లు, అర్హులైన ఓట్లు తీసేసిన దానికి సంబంధించి ఆధారాలతోసహా కలెక్టర్లకు ఫిర్యాదు చేస్తున్నా వారుస్పందించటం లేదన్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో**

ఓట్ల సమస్యలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే.వాటిని పరిష్కరించకుండా మరలా కొత్త ఫామ్6, ఫామ్7, ఫామ్ 8 ఇతర ఇవరాలు అడగటం సరికాదన్నారు. కొత్త ఓటర్ల చేర్పులు, చనిపోయినవారి ఓట్లు తొలగించటం అదేవిధంగా ఓటర్ల జాబితాను సరి చేయటం అనేది ఎన్నికల ప్రక్రియలో చాలా కీలకమని అన్నారు.. గతంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వెరిఫికేషన్ చేసినపుడు పైన చెప్పిన మూడు



అంశాలకు సంబంధించి అధికారులు, బిఎల్వోలు ఓటర్ల నుంచి సమాచారం సేకరించేవారన్నారు. కానీ గత నెలలో ఎన్నికల కమిషన్ విడుదల చేసిన డ్రాఫ్ట్‌ఓటర్ లిస్ట్ చూశాక ఆ సమాచారంపై క్షేత్రస్థాయి సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోలేదని అర్థమైందన్నారు.. ఫామ్6,ఫామ్7,ఫామ్8 వివరాలు ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో కన్పిస్తున్నాయి గానీ, ఓటర్ల జాబితా సవరణలో వాటికి సంబంధించిన మార్పులు,చేర్పులు కన్పించటం లేదన్నారు.. 2లక్షల 9వేల ఫామ్6 దరఖాస్తు చేస్తే, ఆ వివరాలు ఎన్నికల కమిషనప్ వెబ్‌సైట్‌లో నమోదయ్యాయని అన్నారు.కానీ క్షేత్రస్థాయిలో వాటికి సంబంధించిన ఓటర్ల చేర్పుల ప్రక్రియ జరగలేదన్నారు. అలాగే ఫామ్ 7 దరఖాస్తులు 5.58 లక్షలు ఇచ్చామని, ఓటర్ల జాబితాలో సవరణలుసూచిస్తే, ఫామ్ 8 దరఖాస్తులు 7.18 లక్షల వరకు ఎన్నికల కమిషన్‌కు అందించామన్నారు.

## తుమ్మల ఇంట్లో పోలీస్ సోదాలు

**ప్రభాతవార్త ఖమ్మం, నవంబరు 8 :** ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నివాసాల్లో బుధవారం పోలీసులు సోదాలు నిర్వహించారు. నగరంలోని గొల్లగూడెంలో తొలుత పోలీసులు ఈ సోదాలు జరిపారు. అనంతరం బైపాస్‌రోడ్‌లోని శ్రీసిటీలో కూడా ఏకకాలంలో వరుస సోదాల పరంపర కొనసాగింది. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు ఉదయం తుమ్మల తన నివాసం నుంచి వెళ్లిపోయారు. ఆయన వెళ్లిన అనంతరం పోలీసులు తుమ్మల ఇంట్లోకి వచ్చారు. ఆ సమయంలో ఇంట్లో తుమ్మల సతీమణితో పాటు కొందరు అనుచరులు ఉన్నారు. తుమ్మల ఇంట్లో పెద్ద ఎత్తున డబ్బులు, ఓటర్లను ప్రలోభపెట్టే వస్తువులు ఉన్నట్లు వచ్చినఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఎలాంటి డబ్బు, ఇతర వస్తువులు లభించలేదని సమాచారం. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి, ఖమ్మం బిఆర్‌ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రజాస్వామ్యం అంటే మరచిపోయి చిల్లర పనుల కోసమే ఇలాంటి పనులు చేయిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాజకీయంగా తనను ఎదుర్కొలేక చివరి ప్రయత్నంగా పోలీసులను వాడుకుంటున్నాడని మంత్రి హోదాలో డిపాజిట్ కోసమే ఇలాంటి కుయుక్తులు పన్నుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పువ్వాడ హయాంలో ఖమ్మంలో ప్రజాస్వామ్యం అంటే మరచిపోయారని ఓటమి ఖరారైందని ఆవేశంతో ఇలాంటి కుట్రలు కుయుక్తులు ఎతుగడలకు పాల్పడటమేగాక పోలీసులు కూడా ఎందుకు సహకరిస్తున్నారో అంతుపట్టడం లేదన్నారు. కేసిఆర్ లాంటివాడే తన ముందు బచ్చా అని, మంత్రి అజయ్ స్థాయి ఏంటో అర్థం చేసుకోవాలన్నారు. తన ఇంట్లో సోదాలు చేసినంత మాత్రన తాను తనతోవున్న కార్యకర్త కూడా బెదరడని ఈ ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.

## కోటంకలో పరువు హత్య

**గార్లదిన్నె, నవంబరు 8 ప్రభాతవార్త :** అనంతపురంజిల్లా గార్లదిన్నె మండల పరిధిలోని కోటంక గ్రామంలోని కోమల(17) పరువు హత్యకు గురైంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కోమల అదే గ్రామానికి చెందిన రమణ రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. ప్రేమ విషయం తెలియడంతో కోమల తల్లిదండ్రులు అంజమ్మ, ఎర్రితాతలు, కూతురు ప్రేమను మానుకోమని హెచ్చరించినా, మానుకోకపోవడంతో మంగళవారం సాయంత్రం కొడుకు రాముతో ముగ్గురు కలిసి ఉరివేసి హత్య చేసినట్లు పోలీసులకు తెలియజేసి స్టేషన్‌లో లొంగిపోయినట్లు తెలియజేశారు. సంఘటనా స్థలానికి సిఐ అస్సార్ బాషా, గార్లదిన్నె పోలీస్ సిబ్బంది చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు వారు తెలియజేశారు.

## తప్పుకొన్న జడ్జి

≫పిటిషన్ నేడు విచారణకు రాగా న్యాయమూర్తి జస్టిస్ రఘునందనరావు విచారణ పరిధి నుంచి తప్పుకున్నారు. రఘురామకృష్ణరాజు ఇంకా వైఎస్సార్సీలోనే కొనసాగుతున్నప్పటికి విపక్ష టిడిపి సానుభూతి పరునిగా ఉన్నారు.ఈ కేసు విచారణ మరో వారంలోపు నూతన బెంచి విచారించే అవకాశం ఉందంటున్నారు. సిఎం జగన్ ఆయన బంధు గణం ప్రభుత్వపరంగా అవినీతికి పాల్పడుతున్నారని రఘురామ ఆరోపిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 09-11-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
ఏకాదశి ఉ.10.41, ఉత్తర రా.9.57
వర్జ్యం లేదు, దు.ఉ.9.57-10.42
2) మ.2.30-3.16
శుభసమయం ఉ.5.00-5.40,
స్వాతి కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## 'వై ఆంధ్రా నీడ్స్ జగన్' కార్యక్రమం

≫ఏళ్ల పాలన గమనిస్తే అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రానికి సంపూర్ణ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. వారిని మరింతంగా అభివృద్ధి చేసేందుకు 2019లో ఎపి జిఎస్‌డిపి 22వ స్థానంలో ఉందన్నారు. గత 2021-22 ఆర్థిక సంవత్సరంలో జాతీయస్థాయిలో రాష్ట్రం దేశంలో జీఎస్‌డీపీలో ప్రదమ స్థానంలో చేరిందన్నారు. 22-23 ఆర్థిక సంవత్సరంలోను రాష్ట్రం జాతీయ స్థాయిలో తన ఉనికిని బలీయంగా చాటుకుందన్నారు. విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. రూ16,500 కోట్లతో ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చామని తెలిపారు. వ్యవసాయంలో ఒకప్పుడు 27వ స్థానంలో ఉంటే ఇప్పుడు దేశంలో 6వ స్థానంలో రాష్ట్రం ఉందన్నారు. వృద్ధిరేటు 8శాతం సాధించామన్నారు, తలసరి ఆదాయంలో ప్రస్తుం9వ స్థానంలో ఉన్నామన్నారు.."వైఆంధ్రా నీడ్స్ జగన్" కార్యక్రమం అన్నారు. రాష్ట్రంలోని 87శాతం కుటుంబాలకు సంక్షేమాన్ని అందించామన్నారు. ఎక్కడా లంచాలకు తావులేదన్నారు. వివక్షకు చోటులేదన్నారు. మనం అమలు చేసిన ప్రతీ కార్యక్రమం ఒక విప్లవమన్నారు. ధైర్యంగా ప్రతి ఇంటికి వెళ్లి అడగడం ఒక చరిత్ర అన్నారు. ఎన్నికల తరువాత కూడా ఎప్పుడూ ఎమ్మెల్యేలు ప్రజల మధ్యలోనే ఉన్నారు, వైఏపీ నీడ్స్‌జగన్ అనే కార్యక్రమాన్ని మనం ప్రజలకు మరింత మంచి చేయడానికి తీసుకుని వస్తున్నామన్నారు. నవంబర్ 1 నుంచి వై ఎపి నీడ్స్‌జగన్ అనే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమం డిసెంబరు 10 వరకు కొనసాగుతుంది. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలోకి తీసుకు వెళ్లాలన్నారు,.మండల స్థాయి నేతలు సచివాలయాలను సందర్శించాలన్నారు, రాష్ట్రంలో జరిగిన మంచి గురించి ప్రజలకు చెప్పాలన్నారు. పేదవాడి గురించి ఆలోచించే ప్రభుత్వం సిఎం జగన్‌దన్నారు,,జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అడ్డుకోవాలని విపక్షాలు ప్రయత్నించి బొక్కబోర్లా పడ్డాయ న్నారు. చంద్రబాబు అవినీతి విశ్వరూపం ప్రజలు గుర్తించారన్నారు.

## డిపోమేనేజర్ సస్పెన్షన్

≫ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న మరో మృతుడు యడ్లపల్లి వీరయ్య సోదరీమణులు స్వప్న, విజయరాణిల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగమివ్వాలని తహసీల్దార్ ప్రతిపాదించారు. ఇక ప్రమాద ఘటనపై విచారణ జరిపిన కమిటీ ప్రమాదానికి తగిన శిక్షణ లేకుండా డ్రైవర్ ప్రకాశం బస్సు నడిపినందునే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపించింది. ఆయనకు ఆటోగేర్ సిస్టమ్ బస్సు నడపడంలో తగిన శిక్షణ లేదని ఆరోపించింది. ఈ విషయాన్ని గుర్తించని ఆటోనగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రవీణ్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ వివి లక్ష్మి నివేదికలో స్పష్టం చేసింది. ఈ నివేదికను అనుసరించి డ్రైవరుతో సహా ఇద్దరు అధికారులు సస్పెండయ్యారు. మరోపక్క ప్రమాద ఘటన రోజు ప్రాథమిక విచారణ ఆర్టీసీ సంస్థ ఎండి ద్వారకా తిరుమలరావు ఈ ప్రమాదానికి గురైన డ్రైవరుకు 62ఏళ్లవారని, అనుభవం కలిగిన వారని ప్రమాదం ఎందుకు జరిగిందో విచారిస్తామని చెప్పడం విశేషం!

## హైకోర్టు నోటీసులు

≫చేసింది. ఇంతకు మునుపు సాంకేతిక కారణాలతో పిల్‌గా పరిగణించలేమని రిజిస్ట్రీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ విషయమై తుది నిర్ణయం తీసుకోవాలని సిజే ధర్మాసనం ముందుంచింది. ధర్మాసనం సూచించిన సాంకేతిక అంశాలతో మార్పులు చేస్తూ హరిరామజోగయ్య మళ్లీ పిటిషన్ వేశారు. ఈ పిల్‌పై ఈ రోజు విచారణ జరిగింది. జగన్‌పై సిబిఐ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, మరోమారు శాసనసభ ఎన్నికలకు వెళుతున్నారని, ఆయనపై నమోదైన కేసుల విచారణలో జాప్యం జరుగుతోందని విచారణ వేగవంతం అయ్యేలా సిబిఐని ఆదేశించాలని పిల్‌లో జోగయ్య కోర్టుకు నివేదించారు.

ప్రజాప్రతినిధులపై దాఖలైన కేసులను వీలైనంత త్వరగా తేల్చాలని సుప్రీంకోర్టు గతంలో వెలువరించిన కేసుల విషయాన్ని ప్రస్తావించారు. జగన్‌పై నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

## న్యాయం తెలుసా?

≫వైద్య కళాశాలల ఏర్పాటు కూడా ఇందులో భాగమేనన్నారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఇది పూర్తయితే వందలాది మంది యువతకి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు.

వైఎస్సార్సీ అరకు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు మాట్లాడుతూ సామాజిక న్యాయం సాధించిన ఘనత ఒక్క సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. జగన్ అనుసరించిన సామాజిక న్యాయం వల్లనే వెనుకబడిన వర్గాలకు చెందిన ఎంతో మంది నామినేటెడ్ పదవులు, రాజకీయ పదవులు పొందారని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులుగా అయ్యారని పేర్కొన్నారు. వైఎస్సార్సీ ఉత్తరాంధ్రా ఇన్‌ఛార్జ్ వైవీ సుబ్బారెడ్డి, కురుపాం, గజపతినగరం ఎమ్మెల్యేలు పాముల పుష్పశ్రీ వాణి, బొత్స అప్పల నరసయ్య తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## వార్తాఫలం

**మేషం :** మీ నడవడికలో మంచి మార్పులు చోటు చేసుకుంటాయి. పొగడ్తలకు ఏమాత్రం లొంగరు.

**వృషభం :** విలాసవంతమైన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఆశించిన ఋణాలు లభించవు.

**మిథునం :** అనుకున్న విధంగా పనులను పూర్తి చేయగలుగుతారు. దురభ్యాసాలకు దూరంగా ఉంటారు.

**కర్కాటకం :** వృత్తి, ఉద్యోగాలపరంగా అదనపు బాధ్యతలను స్వీకరిస్తారు. కొత్తదనం కోరుకుంటారు.

**సింహం :** చిరు పరిచయాలు మరింతగా బలపడతాయి. కొత్త వర్గం ఆత్మీయ వర్గంగా పరిణమిస్తుంది.

**కన్య :** కోర్టు వ్యవహారాలు వాయిదాలలో ఉంటాయి. కొనుగోలు అమ్మకాలను సాగిస్తారు.

**తుల :** అధిక ధనవ్యయాన్ని కలిగి ఉంటారు. మీ భావజాలంలో మార్పులు చోటు చేసుకుంటాయి.

**వృశ్చికం :** ఆర్థికంగా మెరుగైన ఫలితాలను సాధించగలుగుతారు. ప్రయోజనాలకు ముప్పువాటిల్లదు.

**ధనుస్సు :** అవరోధాలను అవలీలగా అధిగమించగలుగుతారు. మీ ఆంతర్యం అర్థం చేసుకోవడం కష్టం.

**మకరం :** విస్తారమైన చర్చలను సాగిస్తారు. కార్యక్రమాలలో స్పష్టత లోపిస్తుంది. లౌక్యం లోపిస్తుంది.

**కుంభం :** వ్యాపారంలో పురోగతికి ఉపకరించే ఒప్పందాలను చేసుకుంటారు. ధనలాభం.

**మీనం :** ధనాన్ని ఇచ్చిపుచ్చుకునే విషయంలో జాగ్రత్తలు పాటించండి. ధన వ్యయ సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కౌ. హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:08/11/23

| DAY - SINGAM SERIES Dr No:212 | DAY - KUIL SERIES Dr No:212 |
|---|---|
| 1st Prize Rs.100000/- 214123 | 1st Prize Rs.100000/- 126709 |
| 2nd Prize Rs.7000/- 89539 | 2nd Prize Rs.7000/- 35733 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08468 18397 39857 43346 46344 | 02652 06692 10367 21197 41215 |
| 55185 65550 76102 85834 93130 | 44352 50696 56958 58768 63530 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0207 0592 2000 2275 4361 4372 5342 | 1185 1423 2347 3036 3460 4331 5342 |
| 6121 8330 9315 | 5486 9234 9458 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0273 0510 2860 5576 5691 6023 7705 | 3216 3367 4756 5206 5650 6496 7135 |
| 7992 9036 9609 | 8714 9556 9805 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0052 1311 3011 4775 6055 7341 8571 | 0038 1206 2648 4874 6762 7744 8991 |
| 0090 1447 3042 4920 6186 7589 8624 | 0200 1459 2826 4955 6821 7820 9119 |
| 0093 1570 3324 5035 6382 7609 8689 | 0273 1547 2947 5215 6837 8006 9171 |
| 0185 1662 3395 5051 6662 7642 8868 | 0308 1671 2997 5251 6948 8021 9518 |
| 0199 1714 3541 5296 6690 7724 8946 | 0314 1690 3106 5280 7067 8027 9536 |
| 0530 1716 3748 5363 6749 7733 9127 | 0685 1792 3189 5382 7108 8044 9645 |
| 0556 1976 3967 5379 6752 7746 9456 | 0743 1913 3439 5402 7334 8147 9769 |
| 0682 2041 4050 5488 6766 7767 9470 | 0808 1975 3913 5424 7403 8333 9784 |
| 0685 2109 4114 5519 6831 7847 9737 | 0894 2091 4041 5646 7457 8378 9915 |
| 0722 2144 4145 5528 6880 7850 9797 | 0921 2158 4089 5709 7600 8408 9992 |
| 0790 2145 4149 5800 7148 7938 | 0923 2205 4376 5776 7603 8510 |
| 0844 2287 4170 5809 7209 7946 | 0947 2217 4404 5867 7605 8633 |
| 1127 2380 4485 5900 7248 8009 | 1109 2228 4463 6216 7622 8696 |
| 1159 2406 4592 5928 7275 8235 | 1125 2484 4510 6491 7680 8801 |
| 1212 2641 4683 5990 7312 8461 | 1129 2613 4710 6536 7730 8837 |

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:08/11/23

| DAY - ROSA SERIES Dr No:212 | DAY - DEAR SERIES Dr No:212 |
|---|---|
| 1st Prize Rs.100000/- 325978 | 1st Prize Rs.100000/- 273856 |
| 2nd Prize Rs.7000/- 56528 | 2nd Prize Rs.7000/- 70147 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00948 01462 06504 23251 29970 | 03995 04894 05035 28049 37160 |
| 31317 41508 59685 86221 87795 | 50008 59140 80140 96882 97590 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1925 2641 4485 5171 5265 5648 8411 | 0020 2653 3472 4918 7045 8222 8619 |
| 8766 8824 9276 | 8838 9195 9898 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1618 1945 2502 5103 6853 7600 8565 | 1087 1268 2125 3642 4054 4094 5702 |
| 8951 9231 9941 | 5916 8213 8438 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1735 3183 4909 6365 7877 8888 | 0210 1855 3457 4248 5950 8033 9312 |
| 0012 1752 3394 5121 6402 7887 8972 | 0581 1975 3471 4295 5959 8037 9374 |
| 0076 1787 3405 5153 6522 7929 8993 | 0741 2082 3532 4343 5964 8157 9608 |
| 0119 1821 3457 5175 6549 8053 9026 | 0778 2236 3554 4491 6053 8307 9614 |
| 0267 1879 3535 5312 6567 8081 9056 | 0792 2293 3588 4515 6215 8327 9669 |
| 0303 1960 4122 5342 6709 8095 9223 | 1063 2452 3620 4651 6702 8346 9725 |
| 0344 2116 4239 5517 7200 8139 9455 | 1084 2479 3774 4666 6723 8410 9760 |
| 0379 2138 4258 5528 7237 8170 9546 | 1242 2657 3801 5148 6870 8528 9782 |
| 0506 2257 4312 5602 7346 8194 9553 | 1280 2768 3860 5214 6951 8614 9858 |
| 0598 2504 4351 5718 7457 8283 9752 | 1352 2817 3991 5228 7168 8683 9983 |
| 1149 2725 4454 5737 7512 8321 | 1414 2867 4070 5424 7257 8774 |
| 1301 2771 4467 6042 7679 8571 | 1623 2898 4078 5525 7509 8795 |
| 1342 2776 4514 6142 7731 8603 | 1743 2903 4157 5820 7555 9000 |
| 1608 2999 4571 6232 7754 8639 | 1776 3062 4167 5835 7817 9166 |
| 1694 3172 4894 6277 7829 8739 | 1837 3229 4212 5883 7963 9278 |

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:08/11/23

| DAY - THANGAM SERIES Dr No:212 | DAY - VAIRAM SERIES Dr No:71 |
|---|---|
| 1st Prize Rs.100000/- 542263 | 1st Prize Rs.50000/- 984260 |
| 2nd Prize Rs.7000/- 99810 | 2nd Prize Rs.7000/- 78656 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05068 09984 11764 11812 18818 | 03804 04114 06490 15254 32205 |
| 36472 48078 53241 76017 99801 | 32923 36431 47938 61040 93105 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0034 1476 1738 2266 2411 2459 3726 | 0616 2995 3823 5577 6922 7364 8152 |
| 4478 7201 7630 | 8481 9535 9713 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0294 0873 1399 2534 3057 3370 4692 | 1320 1569 3660 4233 4786 5405 5762 |
| 4825 5286 7220 | 6912 7109 8513 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 1253 2957 4115 6051 7597 8564 | 0196 1933 3247 4956 6443 7792 9256 |
| 0087 1304 3082 4190 6116 7638 8742 | 0730 2033 3249 5097 6466 7933 9280 |
| 0101 1307 3137 4486 6397 7724 8927 | 0797 2160 3710 5146 6662 8070 9351 |
| 0280 1331 3220 4490 6516 7755 9143 | 0811 2281 3726 5193 6762 8211 9358 |
| 0414 1396 3379 4633 6539 7847 9148 | 1002 2290 3735 5194 6811 8229 9414 |
| 0451 1603 3570 4642 6613 7881 9204 | 1017 2418 3979 5227 6887 8298 9544 |
| 0539 1687 3580 4705 6650 8011 9208 | 1032 2498 4144 5323 6888 8319 9577 |
| 0626 1961 3603 4891 6791 8146 9792 | 1144 2605 4169 5340 6891 8623 9740 |
| 0669 1991 3657 4966 6799 8159 9830 | 1168 2610 4249 5437 6941 8726 9881 |
| 0824 2177 3720 5064 6864 8189 9871 | 1176 2744 4277 5452 7076 8937 9930 |
| 1021 2194 3755 5280 7060 8197 | 1255 2954 4391 5721 7106 9086 |
| 1159 2375 3848 5381 7221 8239 | 1541 3080 4407 5767 7407 9137 |
| 1178 2442 3854 5418 7327 8335 | 1581 3112 4556 5971 7588 9154 |
| 1216 2741 4030 5628 7351 8420 | 1755 3175 4878 6167 7589 9165 |
| 1245 2953 4052 5705 7426 8512 | 1781 3203 4952 6417 7629 9236 |

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:08/11/23

| DAY - NALLANERAM SERIES Dr No:212 | DAY - MANI SERIES Dr No:71 |
|---|---|
| 1st Prize Rs.50000/- 414304 | 1st Prize Rs.50000/- 816224 |
| 2nd Prize Rs.7000/- 62830 | 2nd Prize Rs.7000/- 84853 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 39565 47800 53518 69336 69507 | 01775 13809 15823 16349 28496 |
| 80050 80720 81547 81927 95821 | 42555 46888 61850 66603 76632 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1680 2182 3039 4249 6306 6527 8571 | 0125 3107 3391 4405 4735 6080 7714 |
| 9692 9863 9865 | 7888 8208 8434 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0039 1837 4248 4392 4584 4589 4699 | 0897 1727 1786 5078 5163 6620 7484 |
| 7437 7933 8640 | 8012 8086 9599 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0052 1860 3425 4721 6109 7331 9365 | 0038 2007 3261 4319 5832 7168 8258 |
| 0091 1880 3469 4812 6166 7470 9409 | 0194 2022 3365 4577 5845 7235 8597 |
| 0220 1944 3582 4813 6187 7635 9417 | 0372 2223 3384 4632 5878 7269 8603 |
| 0373 2042 3896 4858 6276 7656 9489 | 0595 2339 3480 4688 5879 7415 8777 |
| 0744 2512 3902 4872 6447 7839 9598 | 0597 2438 3641 4978 5891 7435 9014 |
| 0815 2628 3970 4953 6507 8033 9715 | 0639 2547 3661 5059 5892 7604 9072 |
| 0888 2667 4001 5184 6513 8116 9751 | 1007 2579 3685 5107 6212 7719 9100 |
| 0990 2767 4223 5231 6592 8358 9779 | 1045 2600 3714 5112 6310 7754 9366 |
| 1136 2886 4228 5264 6868 8623 9818 | 1307 2711 3782 5149 6509 7796 9435 |
| 1240 2910 4438 5269 6872 8637 9933 | 1347 2717 3882 5231 6661 7827 9576 |
| 1389 3026 4549 5335 6876 8721 | 1396 2745 4020 5335 6800 7972 |
| 1419 3208 4553 5514 6970 8950 | 1453 2873 4076 5402 6833 8003 |
| 1423 3270 4563 5523 7067 9021 | 1552 3023 4094 5517 6900 8010 |
| 1492 3274 4674 5571 7176 9142 | 1807 3049 4122 5610 7034 8017 |
| 1624 3361 4686 5913 7200 9171 | 1929 3135 4145 5638 7145 8102 |

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:08/11/23

| DAY - KUMARAN SERIES Dr No:212 | DAY - VISHNU SERIES Dr No:212 |
|---|---|
| 1st Prize Rs.50000/- 647445 | 1st Prize Rs.50000/- 746897 |
| 2nd Prize Rs.7000/- 36181 | 2nd Prize Rs.7000/- 38175 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12021 16298 30786 40217 60300 | 16514 40904 42850 45849 48673 |
| 63712 68445 75147 75299 95426 | 52296 58665 76435 82652 91326 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0533 0594 1701 2617 5421 5935 8039 | 3116 3464 3971 4206 4306 4601 5007 |
| 8728 8770 8911 | 5842 7907 8899 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0392 1237 1867 2682 3521 4628 4894 | 0774 1310 1841 3566 3832 4269 4901 |
| 7747 8179 9424 | 7070 7655 9063 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1691 2904 4009 5593 7514 8969 | 0271 1078 3191 4549 5871 7344 8460 |
| 0030 1732 2991 4057 5708 7853 9003 | 0287 1082 3277 4606 5893 7347 8547 |
| 0110 2078 3131 4064 5873 8219 9130 | 0337 1342 3394 4664 5969 7506 8572 |
| 0305 2110 3147 4224 5879 8238 9143 | 0386 1652 3571 4702 6168 7520 8949 |
| 0474 2283 3160 4281 5924 8348 9479 | 0395 1718 3593 4759 6184 7597 9214 |
| 0514 2302 3325 4417 6079 8354 9524 | 0411 1746 3606 4846 6197 7682 9393 |
| 0530 2368 3342 4437 6469 8408 9707 | 0473 1776 3694 4857 6230 7835 9777 |
| 0700 2396 3430 4692 6522 8428 9745 | 0518 1879 3961 4895 6292 7884 9908 |
| 0854 2425 3491 4700 6576 8433 9769 | 0608 2031 4077 5240 6304 7954 9982 |
| 0978 2595 3512 4764 6683 8482 9966 | 0630 2174 4110 5312 6423 8035 9997 |
| 1133 2633 3532 4807 6730 8517 | 0654 2351 4153 5363 6564 8217 |
| 1167 2661 3546 4812 6882 8801 | 0687 2445 4155 5369 6786 8227 |
| 1295 2690 3672 5216 6945 8818 | 0837 2848 4156 5488 6915 8339 |
| 1357 2781 3770 5244 6965 8865 | 0851 3035 4397 5511 6931 8418 |
| 1615 2858 3816 5527 7059 8959 | 0991 3095 4476 5553 7177 8422 |

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:08/11/23

| SWARNALAXMI SERIES Dr No:212 | DAY - LION SERIES Dr No:71 |
|---|---|
| 1st Prize Rs.50000/- 685310 | 1st Prize Rs.50000/- 816242 |
| 2nd Prize Rs.7000/- 52632 | 2nd Prize Rs.7000/- 27155 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17334 28211 28968 39145 39702 | 16515 27674 38103 49105 49836 |
| 41567 63122 74606 85816 96217 | 51605 62951 73525 84263 95181 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 4248 4809 6457 6649 6680 7147 7937 | 0146 0853 2482 2840 2929 4219 4935 |
| 9121 9237 9577 | 7929 9747 9794 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2105 3518 3809 4282 4412 6122 6511 | 0985 1396 2677 3848 4784 7920 8285 |
| 6604 7505 7577 | 8436 8984 9245 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0055 2038 3161 4286 6458 7870 9681 | 0020 1929 3219 4658 6557 8111 9454 |
| 0362 2087 3225 4321 6508 7882 9704 | 0179 2135 3365 4688 6574 8123 9502 |
| 0386 2117 3245 4481 6524 7911 9717 | 0197 2157 3685 4721 6769 8420 9567 |
| 0629 2268 3408 4990 6756 8019 9752 | 0739 2531 3787 4868 6903 8502 9615 |
| 0662 2467 3511 5017 6774 8193 9773 | 0990 2587 3805 4921 6952 8650 9633 |
| 0769 2578 3533 5083 6854 8204 9874 | 1013 2623 4048 4966 6994 8695 9725 |
| 0890 2597 3593 5400 7204 8566 9878 | 1146 2635 4083 5168 7070 8838 9808 |
| 0944 2651 3614 5401 7330 8614 9915 | 1206 2775 4226 5249 7256 8894 9845 |
| 1203 2690 3630 5655 7425 8639 9922 | 1483 2789 4238 5546 7461 8953 9921 |
| 1256 2818 3636 5713 7464 8887 9986 | 1523 2878 4239 5697 7545 9005 9977 |
| 1322 2829 3774 5791 7517 9234 | 1528 2881 4252 5912 7766 9010 |
| 1340 2830 3911 5928 7601 9483 | 1566 2954 4407 6086 7850 9090 |
| 1411 2837 4080 6083 7605 9564 | 1819 2979 4428 6115 7868 9225 |
| 1706 2838 4139 6345 7655 9608 | 1865 3024 4502 6443 8063 9401 |
| 2035 3103 4165 6422 7794 9625 | 1899 3031 4512 6490 8098 9433 |

# 100మంది రుత్విక్కులతో శివయ్యకు కోటి బిల్వార్చన: అమ్మవారికి కోటి కుంకుమార్చన

## డిసెంబర్ 12న స్వర్ణమ్మకు నదీ హారతులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహణకు బుధవారం జరిగిన అర్చకులు, అధికారులు, ధర్మకర్తల మండలి సమావేశంలో తీర్మానించారు. ధర్మకర్తల



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇఓ కెవి సాగర్‌బాబు, అలయ స్థలపతి డాక్టర్ స్వామినాధన్, ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్, ఆలయ ముఖ్య అధికారులతో వివిధ అంశాలపై చర్చించారు.

**కార్తీక మాసం ప్రత్యేకంగా ఉండాలి:** సాధారణంగా కార్తీక మాసంలో శివాలయాలకు భక్తులు విశేషంగా వస్తారని అంతేకాక శివాలయంలో దీపం వెలిగిస్తే ఎంతో పుణ్యం వస్తుందని, ప్రయోజనకరంగా ఉంటుందని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అభిప్రాయం వ్యక్తం చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆది నుంచి దీపాలు వెలిగించే సంప్రదాయం ఉందన్నారు. ఈ ఏడాది కార్తీక మాసం పురస్కరించుకొని స్వామి వారికి కోటి బిల్వార్చన, అమ్మవారికి కోటి కుంకుమార్చనలు నిర్వహించాలని సూచించారు. డిసెంబర్ 12న స్వర్ణమ్మకు నదీ హారతులివ్వటానికి సూచించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నదీ హారతులను స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో అమలు చేస్తున్నామని ఈ ఏడాది భారీ ఎత్తున నిర్వహించుటకు చైర్మెన్ ప్రతిపాదించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో 2012లో స్వామి వారికి కోటి బిల్వార్చన, అమ్మవారికి కోటి కుంకుమార్చన నిర్వహించినట్లు రికార్డుల్లో ఉందని చైర్మెన్ వివరించారు. అయితే చైర్మెన్ శ్రీనివాసులు ప్రతిపాదనపై స్పందించిన ఆలయార్చకులు, స్థలపతి, ప్రధానార్చకులు సూచిస్తూ ఈ మహత్తర కార్యక్రమం జరగాలంటే కనీసం వందమంది రుత్వికులు కావాలని అలాగే వేదపండితుల సారధ్యంలో పది రోజులు పడుతుందని వివరించగా అందుకు ఇఓ కెవి సాగర్‌బాబు ఆమోదించారు.

**భక్తులకు ఇబ్బంది లేకుండా..** కార్తీక మాసం మహిళా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తెల్లవారు జాము 4గంటల నుంచే దర్శనాలు, మహిళా భక్తులకు కార్తీక దీపాలు వెలిగించుకొనుటకు ప్రత్యేక స్థలం కేటాయించాలని చైర్మెన్ సూచించారు. ఈ నెల 17న నాగుల చవితి సందర్భంగా ఆలయం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు చైర్మెన్ వివరించారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. నాగుల చవితి నాడు రుద్రపాదాల వద్ద ఉన్న నాగశిలలకు ప్రత్యేకాభిషేకాలు నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని చైర్మెన్ అధికారులకు సూచించారు. కార్తీక మాసంలో ఆలయం నిర్వహించే ఉత్సవాల్లో ప్రత్యేకత చోటు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో చైర్మెన్ తో పాటు ఇఓ కెవి సాగర్‌బాబు, స్థానాచార్యులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, ఉప ప్రధానార్చకులు రామనాధన్ గురుకుల్, వరదాగురుకుల్, పారోహితులు అర్ధగిరిస్వామి, ఇఇ నూకారత్నం, డెప్యూటీ ఇఓ జే. వెంకటసుబ్బయ్య, ఎఇఓ ఎకె ధనపాల్, డిఇ శ్రీనివాసరెడ్డి, సూపరింటెండెంట్ శ్రీహరి, నాగభూషణంనాయక్, నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెలరోజుల పాటు 'విద్యార్థి మేలుకో- భవిష్యత్ కాపాడుకో'

### జగన్‌రెడ్డి విద్యార్థులకు చేసిన మోసంపై అవగాహన కార్యక్రమాలు

### వర్సిటీలను వైఎస్సార్సీ కార్యాలయాలుగా మార్చిన ప్రభుత్వం

### జగన్ మోసాలపై డిసెంబర్ 7న రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు

### తెలుగునాడు విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మానం ప్రణవ్ గోపాల్

**అమరావతి, నవంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగున్నరేళ్ల జగన్‌రెడ్డి పాలనలో విద్యా వ్యవస్థను భ్రష్టుపటించారని, విద్యార్థులకు జరిగిని అన్యాయంపై వారిలో చైతన్యం కలిగిస్తామని తెలుగునాడు విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మానం ప్రణవ్ గోపాల్ అన్నారు. బుధవారం పార్టీ జాతీయ కార్యాలయంలో తెలుగునాడు విద్యార్థి విభాగం పార్లమెంటరీ అధ్యక్షులు, కార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా భవిష్యత్‌కార్యాచరణపై చర్చించారు. ఆనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నవంబర్ 18న 'విద్యార్థి మేలుకో- భవిష్యత్ కాపాడుకో' కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు. నవంబర్ 22 నుంచి డిసెంబర్ 22 వరకు నెల రోజులపాటు విద్యార్థులకు జగన్‌రెడ్డి చేసిన మోసంపై వివిధ రూపాల్లో అవగాహన కల్పిస్తామని తెలిపారు.. అదేవిధంగా జగన్‌రెడ్డి విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలులోజరిగిన అన్యాయంపై విద్యార్థుల్లో చైతన్యం తీసుకొచ్చేలా కార్యక్రమాలు ఉంటాయన్నారు. పాఠశాలలను ప్రయోగశాలలుగా మార్చి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారని అన్నారు.. నాణ్యమైన విద్యను దూరంచేశారని,



బుధవారం సమావేశంలో మానం ప్రణవ్ గోపాల్ తదితరులు

విశ్వవిద్యాలయాలను వైకాపా కార్యాలయాలుగా మార్చేశారని ఆయన దుయ్యబట్టారు.. మనబడి -నాడు నేడు, విద్యాకానుక, బైజూస్‌వంటి పథకాలను అడ్డంపెట్టుకుని దోచుకుంటున్నారని విమర్శించారు.. పీజీ విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్‌ను రద్దుచేశారని, విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌ను నిర్వీర్యంచేశారని దుయ్యబట్టారు.. ఇలాంటి పథకాలను పట్టించుకోకపోవటం బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు విద్యను దూరంచేశారని దుయ్యబట్టారు.. విద్యార్థి లోకానికి జగన్‌రెడ్డి చేసిన మోసాలపై డిసెంబర్7న రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఫిర్యాదులు చేస్తామన్నారు. అంతేకాకుండా అనేక అవగాహన ర్యాలీలు , సదస్సులు, సమావేశాలు నిర్వహించి విద్యార్థులందరినీ ఏకతాటిపై తెస్తామన్నారు. ప్రత్యేక హోదా అంటూ విద్యార్థులను రెచ్చగొట్టి తీరా అదికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పారన్నారు. రాబోయే రోజుల్లో అదే విద్యార్థులు జగన్‌రెడ్డిని ఇంటికి పంపించటం ఖాయమన్నారు.



## ఎస్వీజూలో గాయపడిన ఏనుగు మృతి

**తిరుపతి,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తూరుజిల్లాలో ముగ్గురు వ్యక్తులు, కొన్ని పశువులపై దాడిచేసి ప్రాణాలు తీసిన మగ ఏనుగు(16)తిరుపతి ఎస్వీజూలో సంరక్షణలో ఉంటూ గాయాలతో మృతి చెందింది. అడవిలో యధేచ్ఛగా సంచరించే ఈ ఏనుగు తిరుపతి ఎస్వీజూలో నెలన్నరరోజులుగా ఉంటున్నా కోపోద్రిక్తమైన ప్రవర్తనతో తరచుగా గాయాలు చేసుకుని చికిత్స అందించినా ఫలితం లేకపోయిందని ఎస్వీజూ క్యూరేటర్ వివరించారు. గత ఆగస్టునెలలో చిత్తూరుజిల్లా గుడిపాల మండలం ఆరుల్‌పురం గ్రామ సరిహద్దుల్లో ముగ్గురు వ్యక్తులపై దాడిచేసి హతమార్చడం, కొన్ని పశువులను హతమార్చి పంటలను ధ్వంసం చేసిన మగ ఏనుగును ఆగస్టు 31న బంధించి తిరుపతి ఎస్వీజూకు తరలించారు. ప్రత్యేకంగా కొయ్యతో తయారుచేసిన వసతిలో ఉంచి సంరక్షిస్తున్నామన్నారు. అయితే అది గాయాలకు గురవడంతో ప్రతిరోజూ జూ పశువైద్యులు చికిత్స చేస్తున్నారు. అయితే వైద్యానికి సహకరించక అనారోగ్యంతో ఇబ్బంది పడింది. చివరకు మంగళవారం మధ్యాహ్నం మృతి చెందింది. జూ పార్కు వైద్యుడు డాక్టర్ నవీన్, ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం ఆచార్య డాక్టర్ ఆనందరావు సిబ్బంది సమక్షంలో పోస్టుమార్టమ్ నిర్వహించారు.

# సోషల్‌మీడియాలో అనుచిత పోస్టింగ్‌లను తీవ్రంగా పరిగణిస్తాం

### - ఎపి సిఐడి చీఫ్ సంజయ్, సైబర్ క్రైమ్ ఎస్పీ హార్షకుమార్

**-సోషల్ మీడియాను దుర్వినియోగం చేసుకుంటే ఎదురయ్యే పరిస్థితులపై విజయవాడ, విశాఖల్లో అవగాహన సదస్సులు - ప్రతిపక్షాలపై అనుచిత పోస్టింగ్‌లు పెట్టేవారిని వదిలిపెట్టం - న్యాయమూర్తులు, సిఎం కుటుంబసభ్యులపైన పోస్టింగ్‌లు పెట్టిన వారిని గుర్తించాం**

**విజయవాడ,నవంబరు 8, ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక మాధ్యమాలు(సోషల్‌మీడియా)లో అనుచిత పోస్టుల వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణిస్తామని ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్ హెచ్చరించారు.. ఈ విషయంలో బాధితులు ఎవ్వరైన వారి పక్షాన సీఐడీ నిలుస్తుందన్నారు. ప్రతిపక్షాలపై అసభ్యకరమైన పోస్టులపై కుడా కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేసుకుంటే ఎదురయ్యే పరిస్థితులపై విజయవాడ, విశాఖల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఇందులో మీడియా సంస్థలను భాగస్వాములను చేస్తామన్నారు. బుధవారం సాయంత్రం సైబర్ క్రైమ్ ఎస్పీ హార్షకుమార్‌తో కలిసి ఆయన ప్రచార విభాగం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సోషల్ మీడియాలో అసభ్యమైన, అవమానకరమైన, అశ్లీలమైన పోస్టింగులను నియంత్రిస్తూ ఆ రంగంలో సుహృద్భావ వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర సీఐడీ కీలకంగా పనిచేస్తుందన్నారు. ఈ వ్యవహారంపై సైబర్ క్రైమ్ పూర్తి నిఘా పెట్టిందన్నారు. నకిలీ ఖాతాలతో సామాజిక మాధ్యమాలను పెట్టే వారు తమను గుర్తించలేరనే భ్రమతో ఉన్నారన్నారు. అది చాలా సాధారణ ప్రకియ అన్నారు. వారిని తెలికగా గుర్తించి




సమావేశంలో సీఐడీ చీఫ్ సంజయ్, హార్షకుమార్

చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సీఎం జగన్‌పైన ఆయన కుటుంబ సభ్యులపైనా అనుచిత పోస్టులను పెడుతున్నారన్నారు. ఇలాంటి వారిని ప్రోత్సహించే వారిపైన కఠిన చర్యలుంటాయన్నారు. హైకోర్టు జడ్జిలపైనా అనుచిత పోస్టులు పెడుతున్నారన్నారు. ఇటీవల మహిళా న్యాయమూర్తి పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన అంశంపైనా దృష్టి పెట్టామన్నారు. ఈ మధ్య కాలంలో మంత్రులపైనా అనుచిత పోస్టులను పెట్టినవారిపై కచ్చితంగా చర్యలుంటాయన్నారు. ప్రతిపక్ష నేతలపైనా సామాజిక మాధ్యమాల్లో పెడుతున్న పోస్టులను పరిశీలిస్తున్నామన్నారు. సోషల్ మీడియాను అనుచిత పోస్టులు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. వారిపై కఠిన చర్యలుంటాయన్నారు. గత ఏడాది 1450 పోస్టుల, ఈ ఏడాది 2164 సోషల్ మీడియాలో వచ్చిన అభ్యంతరకర మేసేజ్‌లను తొలిగించామన్నారు. న్యాయ వ్యవస్థపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు సాగిస్తే చాలా తీవ్రమైన చర్యలుంటాయన్నారు. అవసరమైతే వారి ఆస్తుల జప్తు చేస్తామన్నారు. ఇతర దేశాలలో ఉండి, అశ్లీల, అసభ్యకరమైన పోస్టులు పెట్టేవారిపై కేసులు నమోదు చేసామన్నారు. ఆయా దేశాల రాయబార కార్యాలయాలతో సంప్రదింపులకు సీఐడీ ప్రత్యేక బృందాలను పంపించామన్నారు. యూకె, అమెరికా దేశాలకు సీఐడీ బృందాలు పంపామన్నారు.. ఇప్పటికే 45 కేసుల్లో ఐదిగురిపై ఎల్‌వోసి ప్రోసీడింగ్స్ చేపట్టామన్నారు. రాజకీయ పార్టీలపై ఉన్న అభిమానంతో అసభ్యకరపోస్టులు పెట్టి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దన్నారు. హైకోర్టు న్యాయమూర్తిపైన అనుచిత పోస్టింగ్‌లు పెట్టిన 19మందికి నోటీసులు ఇచ్చామన్నారు. ఇందులో మాజీ ఎంఎల్‌సీ బుద్దా వెంకన్న కుడా ఉన్నారు. గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేరుతో గోరంట్ల రామ్ అకౌంట్‌హ నడుపుతున్నారన్నారు. ఆయనకు నోటీసులు ఇచ్చామన్నారు. సోషల్ మీడియాలో అసభ్యకర మెసేజ్‌లు పెట్టే 2972 మందిపై సైబర్‌బుల్లింగ్ షీట్స్ ఓపెన్ చేసామన్నారు. సీఎం ఆయన కుటుంబ సభ్యులని ఉద్దేశించి అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న అకౌంట్లు గుర్తించామన్నారు. సోషల్ మీడియా పేరుతో పరిధి దాటి అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న వారిని కఠినంగా శిక్షించే రీతిలో కేసులు నమోదు చేస్తామన్నారు. యువతను రెచ్చగొట్టి మరి పోస్టింగ్‌లు పెట్టిస్తు న్నారని, ఎవ్వరు గుర్తించరు కేసులు ఉండవని నమ్మిస్తున్నారు.

## 'హాస్టళ్ల సమస్యలు పరిష్కరించండి'

### జెఎన్‌టియు గురజాడ విద్యాలయం

**విజయనగరం నవంబర్ 8 ప్రభాతవార్త (ప్రతినిధి):** వసతిగృహాల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జెఎన్‌టియు గురజాడ విద్యాలయం విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. విద్యార్థులు బుధవారం ఉదయం హాస్టళ్ల నుంచి బయటకు వచ్చారు. విద్యాలయం ప్రవేశ ద్వారం వద్ద బైఠాయించారు. వసతి గృహాల ఇన్‌చార్జిలకు తమ సమస్యలు విన్నవించినా పట్టించుకోకపోవడంతో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ ఎఐఎస్‌ఎఫ్‌ఐ తదితర విద్యార్థి సంఘాలు విద్యార్థులకు మద్దతు పలికాయి. తమ డిమాండ్ల పరిష్కారం కోసం విద్యార్థులు ఎండను సైతం లెక్క చేయలేదు. తమ డిమాండ్ల పరిష్కారానికి అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలనే డిమాండ్‌తో విద్యార్థులు బైఠాయించారు. మెస్ నిర్వహణ బాగోలేదని వాష్ రూమ్‌లకు తలుపులు లేవని తాగునీటి సౌకర్యం కూడా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీసుల సమక్షంలో జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల ప్రధానాచార్యుడు శ్రీకుమార్ వచ్చి సమస్యలపై వినతి పత్రం ఇవ్వాలని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు సూచించారు. అయితే విద్యార్థులు అంగీకరించలేదు. ఉపకులపతి రావాలని పట్టుబట్టారు.

ఈ నేపథ్యంలో ఉపకులపతి కె. వెంకట సుబ్బయ్య వచ్చి వసతిగృహాల ఇన్‌ఛార్జిలకు విద్యార్థులకు వినతులు ఇవ్వాలని సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.

# తిరుమల సమాచారం



## అపురూప భాండాగారాలు తాళపత్రగ్రంథాలు

### - డిజిటలైజ్ సమాచారం పుస్తకరూపంలో: టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** మన పూర్వీకులు మనకు అందించిన అపురూప విజ్ఞాన భాండాగారాలైన తాళపత్ర గ్రంధాలను డిజిటలైజ్ చేసి భావితరాలకు అందించాలని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. ఇందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని అధికారులకు సూచించారు. సాహిత్య, శాస్త్ర, సాంకేతిక తదితర అనేక అంశాలపై మన పూర్వీకులు తాళపత్ర గ్రంధాలలో లిఃంచారని, చాలా సంవత్సరాల క్రితం టిటిడి విలువైన తాళపత్ర గ్రంధాలను ఎస్వీ ప్రాచ్యపరిశోధన సంస్థ (ఓఆర్ఐ)కి ఇచ్చిందన్నారు. మ్యానుస్క్రిప్ట్ ప్రాజెక్టు ద్వారా అనేక విలువైన తాళపత్ర గ్రంధాలను డిజిటైజ్ చేయడానికి ఎస్వీ యూనివర్సిటీ , ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం పరసప్పర సహకారంతో పనిచేయాలన్నారు. అవసరమైన స్కానర్లను టిటిడి సమకూరుస్తుందన్నారు. ఓఆర్ఐ నుండి వచ్చిన తాళపత్ర గ్రంధాలను డిజిటలైజ్ చేసిన తరువాత తాళపత్రాలు, కాపీలను వారికి తిరిగి అందిస్తామన్నారు. డిజిటలైజ్ చేసిన సమాచారాన్ని టిటిడి పుస్తకరూపంలో ముద్రించి భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తుందన్నారు. బుధవారం మధ్యాహ్నం టిటిడి పరిపాలన భవనంలో జరిగిన సమావేశంలో టిటిడి జెఇఓ సదాభార్గవి, తిరుపతి ఎస్వీయూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య డాక్టర్ రాజారెడ్డి, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యామ్, ఎస్వీయూ ప్రాచ్యపరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్లు ,టిటిడి పిఆర్ఓ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠద్వార దర్శనమ్ - ఆన్‌లైన్ టిక్కెట్లు కోటా 10న విడుదల

### - శ్రీవాణి బ్రేక్ దర్శనం అదే రోజు

**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలేశుని ఆలయంలో డిసెంబర్ 23 నుండి 2024 జనవరి 1వతేదీ వరకు వైకుంఠద్వార దర్శనమ్ కోసం ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, శ్రీవాణి బ్రేక్ దర్శనాలు టిక్కెట్లు కోటాను ఈనెల 10వతేదీ శుక్రవారం ఉదయం విడుదల చేస్తున్నారు. ఆ రోజు ఉదయం 10గంటలకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు 2.25లక్షలు, రోజుకు 2వేల టిక్కెట్లు లెక్కన పదిరోజులకు 20వేల శ్రీవాణి దర్శన టిక్కెట్లు అదే రోజు మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేయడానికి తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఐటి విభాగం ఏర్పాట్లు చేసింది. అదేరోజు సాయంత్రం 5గంటలకు గదుల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులు ఈ విషయాలను తెలుసుకుని ముందుగానే ఆన్‌లైన్‌లో వైకుంఠద్వార దర్శనాల టిక్కెట్లు బుక్‌చేసుకోవాలని టిటిడి కోరింది. ప్రసిద్ధ హిందూ వైష్ణవదేవాలయం తిరుమల వెంకన్న ఆలయంలో అత్యంత పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశి, ద్వాదశిఘడియల్లో వైకుంఠద్వారదర్శనం ముక్తికి మార్గంగా భక్తులు భావిస్తారు. ఈ ఏడాది డిసెంబర్ 23వతేదీ వైకుంఠ ఏకాదశి ఘడియలు రావడంతో



ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాన్ని తెరచి పదిరోజులపాటు దర్శనమ్ కల్పిస్తారు. ఇక ఆఫ్‌లైన్‌లో తిరుపతిలోని 9కేంద్రాలలో 100 కౌంటర్లలో డిసెంబర్ 22వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు రోజుకు 50వేల లెక్కన 4.25లక్షలు విడుదల చేస్తారు. పదిరోజుల దర్శన టిక్కెట్లు పొందిన భక్తులకు మహాలఘు(జయవిజయులవరకే)దర్శనం మాత్రమే ఉంటుంది.

## అలిపిరిలో విశ్రాంతి మండపంపై పురావస్తు శాఖకు టిటిడి లేఖ

### - పునర్‌నిర్మాణం కోసం పురావస్తుశాఖ అనుమతి కోరాం :టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం పరిధిలో పురాతన మండపాలు శిధిలావస్థకు చేరుకునేస్థాయిలో ఉన్నాయని, అందుకే వాటిని పున:నిర్మించాలని ఆలోచనతో ఉన్నామని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. అయితే పురాతన కట్టడాలు తొలగించి మళ్ళీ యధావిధిగా అక్కడి స్థంబాలను, కళాఖండాలను పున:నిర్మాణంలో ఉపయోగిస్తున్నామన్నారు. తిరుమలలో పార్వేట మండపం కూలిపోయే ప్రమాదంలో ఉంటే రాతి మండపాన్ని పున:నిర్మించామని, పాత మండపంలోని శిల్పాలను, కళాఖండాలను అదే రీతిలో కొత్తమండపంలో ఏర్పాటు చేశామన్నారు. కొత్తమండపాన్ని కొద్దిగా ఎత్తు పెంచి ఉత్సవ మూర్తులు వేంచేపునకు, ఉత్సవాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉండేలా తయారు చేశామని వివరించారు. పురావస్తుశాఖ నిబంధనలు పాటించామని తెలిపారు. అలిపిరి వద్ద విశ్రాంతిమండపం శిధిలావస్థకు చేరు కుందని, కూలిపోయే స్థితిలో ఉందన్నారు. మరమ్మతులు చేయడానికి వీలులేకపోవడం వల్ల పున:నిర్మాణం తప్పనిసరి అని సాంకేతికి నిపుణులు నివేదిక సమర్పించారని ఇఓ ధర్మారెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ అలిపిరివద్ద విశ్రాంతిమండపం పున:నిర్మాణం చేపట్టే విష యంలో కొందరు పురావస్తుశాఖ అనుమతి తీసుకుని నిర్మించానలి వ్యక్తీకరించారని చెప్పారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియాకు లేఖ రాశామని, పురావస్తుశాఖ అనుమతి అవసరమా లేదా తెలియజేయాలని కోరామన్నారు. అనుమతి అవసరమైతే అను మతులు ఇవ్వాలని, లేకపోతే టిటిడినే పున:నిర్మిస్తుందని లేఖలో పేర్కొన్నామని ఇఓ స్పష్టం చేశారు. పురావస్తుశాఖ అనుమతి నిచ్చిన తరువాత విశ్రాంతిమండపంలోని రాతి స్తంభాలను, పైకప్పులో ఉన్న రాతిబండలను ఉపయోగకరంగా ఉన్న పరికరాలను తిరిగి ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఉప యోగం లేని పరికరాల స్థానంలో కొత్తవాటిని ఉపయోగించి నిర్మిస్తామని ధర్మారెడ్డి స్పష్టం చేశారు. దీనిపై అనవసర అపోహాలు చేయడం మంచిదికాదన్నారు.

## కళా విశారద డాక్టర్ సురభి లక్ష్మీశారదకు అరుదైన గౌరవం

### - ఈజిప్ట్ కైరో భారత రాయబార కార్యాలయంలో సత్కారం



**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** కళా విశారద డాక్టర్ సురభి లక్ష్మీశారదకు అరుదైన గౌరవం లభించింది. ఒయాసిస్ ఫౌండేషన్, ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్, భారత ప్రభుత్వం సంయుక్తంగా ఈజిప్ట్ కైరో భారత రాయబార కార్యాలయంలో ఏకతాన్ భారతీయ కళల సమాహారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి, ఆంధ్రనాట్యంతో సహా భారతీయ నాట్యవిన్యాసాలను ప్రదర్శించారు. హైదారాబాద్ కేంద్రంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లోను, జాతీయ స్థాయిలోను నాట్య ప్రదర్శనలు చేసి మంచి గుర్తింపును పొందిన డాక్టర్ సురభి లక్ష్మీశారద బాలగోపాల తరంగం. జావలీను ఏకతాన్ భారతీయ కళల సమాహారంలో నర్తించి. అభినయించారు. ఈజిప్ట్‌లో పళ్ళెంపై తొలిసారిగా నృత్య ,అభినయ విన్యాసం చేసిన డాక్టర్ సురభి లక్ష్మి శారదకు మంచి ప్రశంసలు లభించాయి. డీసీఎం గుప్తా టీఎస్, ఈజిప్ట్ కైరో భారత రాయబార కార్యాలయం ప్రతినిధి ప్రజాష్ కుమార్ చౌదరి డాక్టర్ సురభి లక్ష్మి శారదకు కళా శ్రేష్ట సమ్మాన్ అవార్డును ప్రధానం చేసారు. ఘనంగా సత్కరించారు.

వార్త

పాఠకుడు కాకుండా రచయిత కాలేడు.

- హేరీ గోల్డెన్

# పొల్లుమాటలతో జారుతున్న ప్రతిష్ట

కాలుజారితే వెనక్కి తీసుకోవచ్చు. నోరు జారితే చేయగలిగింది ఏమీ లేదంటారు. కొన్ని సున్నిత సమయాల్లో ఒక్క పొల్లు మాట మాట్లాడినా దాని ప్రభావం విపరీతంగా ఉంటుంది. బాధ్యతలు, అంతస్తులు, అధికారం పెరిగే కొద్దీ మాటలకు కూడా విలువ పెరుగుతుంది. కీలకపదవుల్లో ఉన్నవారు ప్రజాభిమానం పొందిన వారు ప్రతి విషయంలోనూ ఆచితూచి మాట్లాడాల్సిన అవసరం ఉంది. ఇదేదో చోటామోటా నాయకులు, గల్లీ లీడర్లు, పరిణితి చెందని ఆవేశపరులు ఏవరో మాట్లాడితే అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. కానీ కీలక పదవుల్లో ఉంటూ మంత్రులుగా, శాసనసభ్యులుగా,పార్లమెంటు సభ్యులుగా ఎంతో అనుభవం సంపాదించి సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ పెద్దరికం వెలగబెడుతున్నవారే అలా మాట్లాడితే ఏమనుకోవాలి? గతంలో అలా మాట్లాడిన పెద్దలెందరో ఇబ్బందులపాలై కనుమరుగైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇటీవల తెలుగురాష్ట్రాల్లో కొందరు నేతలు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో వాడుతున్న భాష, వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరమే కాదు జుగుప్సాకరంగా కనిపిస్తున్నది. తాజాగా తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొందరు నేతలు ఉపయోగిస్తున్నభాష, చేస్తున్న విన్యాసాలు చూసి ప్రజలే ముక్కున వేలేసుకుంటున్నారు. ఎందుకు అలా మాట్లాడుతున్నారు? ఏమి ఆశించి అలా వ్యవహరిస్తున్నారు? ఇప్పటికిప్పుడు వారికి అర్థంకాకపోయినా భవిష్యత్‌లో అనుభవంలోకి రాకతప్పదు. విమర్శలు, ప్రతివిమర్శలు ఉండాల్సిందే. అందులో మరోవాదనకు తావులేదు. కానీ అవి నిర్మాణాత్మకంగా ఉండాలి. ఆలోచించదగినవిగా ఉండాలి. గౌరవప్రదంగా ఉండాలి. అంతేకానీ ఆవేశంలోనో లేక మరేదో మనసులో పెట్టుకొని ప్రత్యర్థులను తూలనాడితే వారి గౌరవ ప్రతిష్టలను వారే కోల్పోయే పరిస్థితులు వస్తాయి.కొన్నిసార్లు సొంత పార్టీ నుంచి కూడా ఇబ్బందులు రాకతప్పదు. గతంలో కాంగ్రెస్‌పార్టీలో అత్యంత సీనియర్ నాయకుడిగా చెలామణి అవుతున్న మణిశంకర్ అయ్యర్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి మోడీని విమర్శించే సమయంలో ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్రదుమారం లేపాయి. కాంగ్రెస్ పార్టీ ఆయనపై చర్యలు తీసుకున్నా ఆ ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. అప్పుడే కాదు ఇప్పుడు కూడా నాయకులు అదుపు తప్పి పోతున్నారు. మాట్లాడే ముందు ఆలోచించడం లేదు. ఆలోచనారహితంగా బాధ్యతలు మరచి ముందువెనుక ఆలోచించకుండా వారి నోటివెంట మాటలు దొర్లుతున్నాయి. అయితే గతంలో తాము అలా మాట్లాడలేదని, పత్రికలే వక్రీకరిస్తున్నాయని సర్దిచెప్పుకునే ప్రయత్నాలు చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన తర్వాత అలా మాట్లాడలేదని చెప్పే అవకాశాలు లేకుండాపోయాయి. కొందరు నాయకులు నోటివెంట వెలువడుతున్న మాటలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. దీంతో వారి విలువే కాదు పార్టీ ప్రతిష్టకు కూడా భంగం కలుగుతుంది.అలా మాట్లాడడం వల్ల పార్టీపెద్దల నుంచి మంచి మార్కులు సంపాదించవచ్చునే భ్రమలో కొందరు నాయకులు ఉన్నట్లు కన్పిస్తున్నది. ఎంత పరుషపదాలతో ప్రత్యర్థులను తిడుతూ మాట్లాడితే అంత గొప్పగా మాట్లాడినట్లు భావిస్తుండడం దురదృష్టకరం. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి తారాస్థాయికి చేరిందని చెప్పొచ్చు. ఎన్నికల నాటికి ఏ పరిస్థితికి చేరుతుందోనని ప్రజాస్వామ్యవాదులు ఆందోళన చెందుతున్నారు. పత్రికల్లో రాయలేని, రాయకూడని భాష ఉపయోగిస్తున్నారు. అవన్నీ ఎలక్ట్రానిక్ మీడియాలో యథాతథంగా వచ్చేస్తున్నాయి. ఈ దుస్సంప్రదాయం అంతకంతకు పెరిగిపోతున్నది. వ్యక్తిగత దూషణలకు కూడా వెనుకాడడం లేదు. రాజకీయాల్లో మిత్రత్వం, శత్రుత్వం శాశ్వతం కాదని అందరికి తెలుసు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎప్పుడు, ఎవరు ఏపార్టీ నుండి మరే పార్టీకి గోడ దూకుతారో తెలియని సందిగ్ధపరిస్థితి. కప్పదాట్లు రాజకీయ పరిశీలకుల అంచనాలకు కూడా అందడంలేదు. రాబోయే రోజుల్లో ఈ పరిస్థితులు ఇంకా ఎలా మారిపోతాయో చెప్పలేం. తాము వ్యక్తిగతంగా విమర్శించిన నేతల పంచలో చేరి వారి దయాదాక్షిణ్యాలపై పనిచేయాల్సివస్తే ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించాలి. అందుకే విమర్శలు, ఆరోపణలు నిర్మాణాత్మకంగా ఉండాలి. రాజకీయాల్లోనే కాదు బంధుమిత్రులతోనో విడిపోయేటప్పుడు, విమర్శించే టప్పుడు మళ్లీ ఎప్పుడైనా కలుసుకోవలసిన పరిస్థితులు వస్తాయనే ఆలోచన ఉండాలి. అలానే కలుసుకున్నప్పుడు కూడా మళ్లీ ఎప్పుడైనా విడిపోతామనే విషయం కూడా మనసులో ఉంచుకొని ఎవరి హద్దుల్లో వారు ఉండాలి. అప్పుడే విమర్శలు కూడా పరిధిలో ఉంటాయి. ఇక కొందరు నేతలు తమ స్థాయి మరిచి రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నవారిపై ఇష్టానుసారంగా విమర్శలు గుప్పిస్తూ అభ్యంతరకరమైన భాషను ఉపయోగిస్తున్నారు. బహిరంగ సభల్లో అలాంటి భాష వాడినప్పుడు ప్రజలు చప్పట్లు కొట్టొచ్చు.కీలకమైన పదవుల్లో ఉన్నవారి నోటివెంటకూడా కొన్ని సందర్భాల్లో అలాంటి భాష వెలువడుతున్నది. ఈ దుస్సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రజాస్వామ్యంలో నాయకులు అనుకునేవారు ఐదేళ్లకోసారి ప్రజలవద్దకు పోక తప్పదు. అందుకే అంటారు ఎన్ని వంకర్లుతిరిగినా కావడి ఇంటికి చేరక తప్పదని. ప్రజలకు అనుకరణీయంగా, ఆదర్శణీయంగా ఉండాల్సిన నేతలే వ్యక్తిగత దూషణలతో హద్దూపద్దు లేకుండా గీతదాటుతూ మాట్లాడితే తాము కూడా అలా వ్యవహరిస్తే తప్పేంటని ప్రజలు భావిస్తే పరిస్థితులు ఎలా ఉంటాయో ఒక్కసారి నేతలు మనసుపెట్టి ఆలోచించాలి.

ప్రముఖ రాజకీయ పక్షాలు ఫలితాలకుగాక, విధానాలకు ప్రాధాన్యమిస్తాయి.



డి. టోక్విల్లి

ప్రపంచంలో ఎలాంటి సన్నాహం అవసరం లేని వృత్తి రాజకీయాలు ఒక్కటే.



రాబర్ట్ లూయిస్ స్టీవెన్‌సన్

## ప్రజావాక్కు



### పార్టీల తీరు విడ్డూరం!

రాష్ట్రంలో ఎన్నికల ప్రచార హడావిడి కొనసాగుతోంది. ఆయా రాజకీయ పార్టీలు మేనిఫెస్టోను వివరిస్తూ ప్రజల నుంచి ఓట్లు రాబట్టే ప్రయత్నంచేస్తున్నాయి.ఇందులో అధికార పార్టీ నాయకులు పెన్షన్‌వస్తుందా? రైతు బంధు, రైతు బీమా అందుతుందా అని అడుగుతున్నారు. ప్రతిపక్ష, విపక్షాలు మాత్రం గెలిచాక మేము అది చేస్తాం, ఇది చేస్తాం అంటున్నాయి. అదే విధంగా గ్యాస్ రూ.500కే ఇస్తామని ఓ పార్టీ, రూ.400కే అందిస్తామని కొన్ని పార్టీలు ప్రగల్భాలు పలుకుతున్నాయి. కానీ ఇక ఇంట్లో ఎంతమంది విద్యావంతులున్నారు? ఎందరికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది? రైతులు, చేనేతలు ఉన్నారా? వాళ్ళు ఎవరైనా ఆత్మహత్య చేసుకున్నారా? అని ఎందుకు అడగడం లేదు? అసలు ఇలాంటివి ఏవైనా ఆరా తీస్తున్నారా?

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో జరిగిన బస్సు ప్రమాద దుర్ఘటన బాధాకరం. ఫ్లాట్‌ఫాంపై ఉండాల్సిన బస్సు ప్రయాణికులు వేచిఉండే ప్రాంగణంలోకిదూసుకురావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. క్షణాల వ్యవధిలో జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు చనిపోవడంవారిలో ఏడునెలల చిన్నారి కూడా ఉండడం కలిచి వేస్తుంది. శిక్షణ ఎంతో అనుభవం కలిగిన డ్రైవర్లు ఉన్నప్పటికీఇటువంటి ప్రమాదం జరగడం ఆశ్చర్యం కలిగిస్తుంది. బాధిత కుటుంబాలను ఆర్టీసీ అన్ని విధాల ఆదుకోవాలి. ఆర్థిక సాయం అందించడమే కాక కుటుంబంలో ఒకరికి సంస్థలో ఉద్యోగం కల్పించే అవకాశాలను పరిశీలించాలి. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి. ప్రయాణికులకు అన్ని సౌకర్యాల కల్పనతోపాటు భద్రత కూడా ఆర్టీసీ మీదనే ఉందన్న విషయాన్ని గ్రహించాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పెరుగుతున్న మోసగాళ్లు

తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలలో రెండవ వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వివాహం అయినా కూడా భార్య ఉండగానే మరొక అమ్మాయితో రెండవ వివాహంచేసుకుంటున్నారు. ఈ విషయం స్థానిక పోలీసు స్టేషన్ ఎసిపి జిల్లా స్థాయి పోలీసు అధికారుల దృష్టికి వచ్చినా మోసగాళ్లు పట్టించుకోవడం లేదు. వీరిపై దిశా చట్టం,నిర్భయ చట్టం, గృహహింస చట్టం కింద కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

### నిబంధనలు పాటించాలి

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల30వ తేదీన శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి.ఎలక్షన్స్‌లో పోటీచేస్తోన్న అభ్యర్థులందరూ నామినేషన్లు వేయడం ప్రారంభించారు. కేంద్రఎన్నికల సంఘం ఈసారి ఒక కొత్త నిబంధనను ప్రవేశపెట్టింది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారికి నేరచరిత్ర ఏమైనా ఉంటే అందుకు సంబంధించిన పూర్తి వివరాలను అఫిడవిట్‌లో రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి.అలాగే అన్ని వార్తాపత్రికల్లో యథాతథంగా ప్రజలందరికి తెలిసే విధంగా వాటిని ప్రచురించాలని పేర్కొంది. దీనివల్ల ఓటు వేసే వారందరికీ ఎన్నికల్లో పోటీ చేస్తోన్న అభ్యర్థుల నేరచరిత్ర తెలుస్తుంది. ఎన్నికల ప్రచారం చేసే వారందరూ ప్లాస్టిక్‌తో తయారు చేసిన జెండాలను, పార్టీ కండువాలను వాడకూడదని సిఈసి తెలిపింది. ఇప్పటికే విపరీతమైన ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం నిత్యం పెరుగుతూ వస్తోంది. కావునా కేంద్ర ఎన్నికలసంఘం రూపొందించిన ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా అభ్యర్థులందరూ పాటించాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### ఎన్నికల సమరం

ఈనెల 30న తెలంగాణలో ఎన్నికలు జరగబోతున్నాయి. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల హడావుడిలో ఉన్నారు. ఇదివరకు ప్రజలను పట్టించుకోనివారు, వారి ఇబ్బందులను గమనించనివారు ఇప్పుడు విపరీతమైన ప్రేమను ఒలకబోస్తున్నారు. రాష్ట్రంలో ఈసారి పార్టీలన్నీ పోటీలు పడి వాగ్దానాలు చేస్తున్నాయి. రాజకీయ పక్షాలు అట్టహాసంగా తమతమ ప్రచార కోలాహలాన్ని ప్రారంభించాయి. అయితే రాష్ట్రానికి నేడు కావాల్సింది సుస్థిర ప్రభుత్వం. ఏ పార్టీ అయినాసరే నిలకడగా ఉండి, అయిదేళ్ల పరిపాలించే ప్రభుత్వం రావాలి. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా విపరీతంగా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలి. అందుకు దృఢమైన ప్రభుత్వం కావాలి. అందుకు వీలుగా ప్రజలు తమ తీర్పునివ్వాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### క్రీడా స్ఫూర్తి పెరగాలి

ఇటీవల కాలంలో మనదేశంలో ఏ క్రీడలోనైనా మనదేశమే గెలవాలి. ముఖ్యంగా క్రికెట్‌లో అని అభిమానులు ఎదురు చూడడం సబబుకాదు. ఎప్పుడూ మనదేశమే ఎలా గెలుస్తుంది. మనదేశం గెలవాలి అనుకుంటే తప్పులేదు. కాని ఆ అభిమానం వెర్రితలలు వేయరాదు. క్రీడలు ఇతర దేశాల మధ్య స్నేహ సంబంధాలు బలపడడానికే కాని ఏ దేశం గెలిచినా మనం ఆనంద పడాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

# ఒప్పంద అధ్యాపకుల హామీ అమలుకు నోచుకునేనా?

**ప్రస్తుత పరిస్థితుల్లో ఒప్పంద అధ్యాపకులను శాశ్వత అధ్యాపకులుగా పదోన్నతి కల్పించి వారిని పరిశోధనల దిశగా ప్రేరేపిస్తేనే విశ్వవిద్యాలయాలకు మనుగడ ఉంటుందనే అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మేధావుల అభిప్రాయాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. ఇప్పటికైనా ప్రభుత్వం విశ్వవిద్యాలయాల ప్రమాణాలను దృష్టిలోపెట్టుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ఒప్పంద అధ్యాపకులను శాశ్వత అధ్యాపకులుగా కొనసాగించడానికి చర్యలు చేపట్టాలని పలువురు భావిస్తున్నారు.**



వేదాంతం హరి కుమార్

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకుల జీవితాలు గాలిలో దీపాలు అయ్యాయి. తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే బతుకులు బాగుపడతాయనే ఉద్దేశ్యంతో 2001నుండి 2014 వరకు జరిగిన మలిదశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన విశ్వవిద్యాలయాల విద్యార్థులు, ఉద్యోగస్తులు చేసిన పోరాట పటిమ మరువలేనిది. రాష్ట్రం సాధించుకున్నాక ఉద్యమ కేంద్రాలైన విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురికావడం శోచనీయం. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఊరూరా తిరుగుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను చైతన్యవంతులు చేయడంలో విశ్వవిద్యాలయ ఒప్పంద అధ్యాపకులు మొదటి వరుసలో ఉన్నారు. రైల్‌రోకో, రాస్తారోకో, వంటవార్పు, సకల జనుల సమ్మె వంటి ఉద్యమాలను తమ భుజానా వేసుకొని జైలు జీవితం కూడా గడిపినారు. రాష్ట్రం సాధిస్తే తమకు ఉద్యోగాలు వస్తాయని భావించిన వారందరికీ నేడు ఎదురుచూపే ఆఖరిచూపు అవుతుంది. రాష్ట్రప్రభుత్వం విశ్వవిద్యాలయ ఒప్పంద అధ్యాపకులను శాశ్వత ప్రాతిపదికన నియమించడానికి అనేక ఆటంకాలను అధిగమించినప్పటికీ ఇప్పటివరకు కార్యరూపం దాల్చకపోవడం విచారించదగ్గ విషయం. గత 25-30 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారడంతో ఒప్పంద అధ్యాపకులు, తమ అనుభవాన్ని, అర్హతలను పరిశీలించి శాశ్వత ప్రాతిపదికన నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలో 1445 మంది ఒప్పంద అధ్యాపకులు పనిచేస్తున్నారు. గతంలో అనేకసార్లు శాసనమండలి, శాసనసభలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను పర్మినెంట్ చేయాలని చెప్పి సభాముఖంగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2015వ సంవత్సరంలో 1059 లెటర్‌ను తీసి యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్టిఫికేషన్ కూడా విశ్వవిద్యాలయాల్లో చేయడం జరిగింది. కానీ అది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా అడుగు ముందుకుపడలేదు. అసెంబ్లీలో స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించి ఇందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఉన్నత విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రసాధన సమయంలో రాష్ట్రంలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగస్తులు అందరిని శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేస్తామని నాటి ఉద్యమనేత నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విషయం అందరికీ తెలిసినదే. కానీ రాష్ట్రం సాధించి పది సంవత్సరాలు గడిచినప్పటికీ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను పర్మినెంట్ చేయకపోవడం శోచనీయమని పలువురు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జూనియర్, డిగ్రీ, కళాశాలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను శాశ్వత ప్రాతిపదికన నియమించుటకు ఏప్రిల్ 30వ తేదీ సచివాలయ ప్రారంభ సమావేశంలో మొదటి ఫైల్‌పై సంతకం చేసిన ముఖ్యమంత్రి రాష్ట్రవిశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఒప్పందం అధ్యాపకుల విషయంలో అందులో లేకపోవడం వర్సిటీలలో పనిచేస్తున్న అధ్యాపకులకు బాధకలిగించడంసహజం. రాష్ట్రంలో 12 విశ్వవిద్యాలయాల్లో 69 శాతం ఖాళీలు ఉన్నాయి. ప్రొఫెసర్, అసిసోయేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఈ మూడు కలిపి రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాల్లో 2880 పోస్టులకు కేవలం ఈ రోజు 800 మాత్రమే రెగ్యులర్ అధ్యాపకులుగా



పనిచేస్తున్నారు. 69శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సుమారు 2080 పోస్టులవరకు ఖాళీగా ఉంటే ఇప్పుడు యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు మొత్తం కూడా కేవలం 1356 (పివి నరసింహారావు వెటర్నటీ యూనివర్సిటీలో 22 మంది కాంట్రాక్టు అధ్యాపకులుపనిచేస్తున్నారు వీరిని కలుపుకొని) వీరందరినీ రెగ్యులరైజ్ చేసినా, ఇంకా చాలా ఖాళీలు మిగులుతాయి. వీటి ఖాళీలలలో పార్ట్‌టైం అధ్యాపకులు కూడా కొనసాగుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో కాంట్రాక్టు అధ్యాపకులని రెగ్యులరైజేషన్ చేస్తామని చెప్పింది. కాబట్టి ఆ హామీని నెరవేరుస్తూ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల అందరిని క్రమబద్ధీకరించాలని, అప్పుడే విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యా ప్రమాణాలు పెరుగుతాయని విద్యావేత్తలు భావిస్తున్నారు. ఉన్నత విద్యకు నిధులు కేటాయింపు తగ్గించి, 25శాతం విద్యార్థుల ప్రవేశాలను పెంచడం, దానికి అనుగుణంగా అధ్యాపకుల సంఖ్యను పెంచకపోవడం విచారకరం. దీంతో ఆర్థిక భారాన్ని మోయలేక సౌకర్యాల లేమితో యూనివర్సిటీలు కొట్టుమిట్టాడుతున్నాయి. దీనికితోడు పరిశోధనలు వినూత్న ఆవిష్కరణలకు ఎనిమిది శాతం నిధుల కోతను విధించడంతో గోరుచుట్టుపై రోకలిపోటులా యూనివర్సిటీ విద్య,పరిశోధనలు,మౌలిక వసతులు కొరవడి వెలవెలబోతూ,యువతను ఉన్నతవిద్యతో ప్రయోజకులను చేయడంలో విఫలం అవుతున్నాయి. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో లైబ్రరీ నిధుల కోతలతో జర్నల్స్ /పుస్తకాల కొరత,జీతభత్యాల చెల్లింపులో జాప్యం,సౌకర్యాల కొరత, తరగతి గదుల్లో అతిగా విద్యార్థుల సంఖ్య, వసతులు లేని హాస్టల్స్, పారిశుధ్యలేమి లాంటి అనేక సమస్యలు చుట్టుముట్టి విద్యాబోధన, పరిశోధనలు అంతరించే స్థాయికి చేరడం రాష్ట్ర ప్రగతికే గొడ్డలిపెట్టు కానున్నాయి. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో 2.7 శాతం మాత్రమే పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లను నిర్వహిస్తున్నాయి. విద్యార్థులు,అధ్యాపకుల నిష్పత్తిలో వ్యత్యాసాలు పరిశోధనా నిధుల కోతలు, పిహెచ్‌డి ప్రోగ్రామ్స్ లేకపోవడం, విద్యార్థుల్లో విద్యాప్రమాణాలు తరగడం,కనీస అవసరాలకునిధులు కాకపోవడం లాంటి అనేక తీవ్ర సమస్యల వలయంలో చిక్కుకున్న విశ్వవిద్యాలయాలు యువభారతానికి ఆశించిన స్థాయిలో ఉన్నత విద్యను అందించడంలో విఫలం అవుతున్నాయి. విశ్వవిద్యాలయాల్లో తగ్గిన విద్యాప్రమాణాలు, ప్రయోగశాల సౌకర్యాల లేమి, అధ్యాపకుల కొరత లాంటి పలుసమస్యలకు సమీప భవిష్యత్తులో సమాధానం దొరికే దారులు కనిపించడం లేవు. విశ్వవిద్యాలయ ఉమ్మడి నియామకాలకు సంబంధించిన ఫైలు గవర్నర్ టేబుల్ మీది నుంచి రాష్ట్రపతి భవనానికి చేరి కొన్ని నెలలు గడుస్తున్నా ప్రగతి కనిపించడం లేదు.విశ్వవిద్యాలయ స్వయం ప్రతిపత్తిని కాపాడడం,అవసర నిధులను కేటాయించడం,విద్యను పరిశోధనలకు ముడిపెట్టడం,విద్యాప్రమాణాలు పెంచడం,విద్యార్థులు,అధ్యాపకుల నిష్పత్తిని కాపాడటం,పాలనాసంస్కరణలు తేవడం,క్యాంపస్‌లో విద్య వాతావరణాన్ని నెలకొల్పడం, అధ్యాపకుల నియమకాల్లో రాజకీయ జోక్యాన్ని తగ్గించడం,ఆధునిక డిజిటల్ యుగ మేధోవికాసం ఫలించడం, నైపుణ్య యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే ఉన్నత విద్యలక్ష్యం.అలాంటి యూనివర్సిటీలనునిర్లక్ష్యం చేయడం సమాజానికి హానికరం. యువత నిర్వీర్యమైతే దేశపురోగాభివృద్ధి కుంటుపడుతుంది.ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం, కాకతీయ యూనివర్సిటీలో జరిగిన మాజీ ఉపకులపతుల సదస్సు, జెన్టీయూహెచ్ హైదరాబాద్‌లో జరిగిన సదస్సులలో అనేకమంది మేధావులు,పూర్వపు ఉపకులపతులు,ప్రస్తుతపరిస్థితుల్లో ఒప్పంద అధ్యాపకులను శాశ్వత అధ్యాపకులుగా పదోన్నతి కల్పించివారిని పరిశోధనల దిశగా ప్రేరేపిస్తేనే విశ్వవిద్యాలయాలకు మనుగడ ఉంటుందనే అభిప్రాయాలనువ్యక్తం చేశారు. మేధావుల అభిప్రాయాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి.ఇప్పటికైనా ప్రభుత్వం విశ్వవిద్యాలయాల ప్రమాణాలను దృష్టిలోపెట్టుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యనుఅందించాలనే సంకల్పంతో ఒప్పందఅధ్యాపకులను శాశ్వతఅధ్యాపకులుగా కొనసాగించడానికి చర్యలుచేపట్టాలని పలువురు భావిస్తున్నారు. ●

# సమ్మిళిత వృద్ధిలో దివ్యాంగుల పాత్ర పెరగాలి

ఐ.పి.రావు

భారతదేశంలో సుమారు 21 మిలియన్ల మంది అనగా రెండు శాతం జనాభా దివ్యాంగులుగా ఉన్నట్లు తెలుస్తోంది. దేశ సమ్మిళిత అభివృద్ధిలో వీరిపాత్ర కూడా సముచితంగా ఉండాలని పలు నివేదికలు చెబుతున్నాయి. చిన్న చిన్న లోపాలు, అంగవైకల్యం ఉన్నంత మాత్రాన వీరిపట్ల ఎవరూ వివక్షత చూపరాదు. నేరం అని కూడా గ్రహించాలి.అంతెందుకు ఇటీవల చైనాలో జరిగిన పారా ఆసియన్ గేమ్స్‌లో వీరు క్రీడా నైపుణ్యాలు, సామర్థ్యాలు ద్వారా మనదేశానికి 111 పతకాలు సాధించి దేశ గౌరవాన్ని కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేశారు. ఇకదేశ ఆర్థికాభివృద్ధికి కేంద్రాలు అయిన పరిశ్రమలు, ఆఫీసులు, ఉద్యోగ ఉపాధి కేంద్రాల్లో అనగా 'వర్క్‌ఫోర్స్'లో వీరికి అవకాశాలు బహు తక్కువగా ఉంటున్నాయి. మొత్తం దివ్యాంగుల్లో కేవలం 36 శాతం మాత్రమే పనిలో భాగస్వామ్యం ఉండుట గమనార్హం. ఈ 36 శాతంలో పురుషులు 47 శాతం కాగా, మహిళలు కేవలం 23 శాతంగా ఉన్నారు. ఇక్కడ కూడా లింగ వివక్షత స్పష్టంగా కనిపిస్తుంది. అంతేకాకుండా దివ్యాంగుల్లో గ్రామీణ ప్రాంతాల్లో 25 శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతుండగా, పట్టణ ప్రాంతాల్లో కేవలం 16 శాతం మంది మాత్రమే ఉపాధి అవకాశాలు పొందుతున్నారు అని నివేదికలు చెబుతున్నాయి. కార్పొరేట్, ప్రైవేట్ రంగాల్లో దివ్యాంగులకు సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం లేదు. ప్రతి వంద మంది దివ్యాంగుల్లో నలుగురు ప్రభుత్వ రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతుండగా కార్పొరేట్ రంగంలో ఒక్క శాతం మందికి మాత్రమే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించుట అత్యంత బాధాకరమైన విషయం. భారతదేశంలో



దివ్యాంగుల హక్కుల పరిరక్షణ కోసం 'రైట్స్ ఆఫ్ పెర్సన్స్ విత్ డిజెబిలిటీస్ యాక్ట్ 2016' ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ప్రైవేట్ రంగంలో సమాజంలో దివ్యాంగులకు సరైన సదుపాయాలు అందుబాటులోకి రాలేదు. 2019 ఆక్స్ఫామ్ నివేదిక ప్రకారం అవిద్య, నైపుణ్యాలు లేమి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో వెనుకబాటుతనం, చిన్నచూపు, వివక్షత లాంటి కారణాల వల్ల దివ్యాంగులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోలేకపోవుతున్నారు. వీరికి పని ప్రదేశాలు అందుబాటులో లేకపోవడం, రవాణా సౌకర్యాలు లేకపోవడంతో వర్క్‌ఫోర్స్‌లో భాగస్వామ్యం కాలేకపోతున్నారు. కార్పొరేట్ వ్యక్తులు తమతమ కంపెనీల సియస్ఆర్ నిధులు కూడా సరిగ్గాప్రాధాన్యత క్రమంలో ఖర్చు చేయడంలేదు. విద్యాసౌకర్యాలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి.మరిభవిష్యత్తులో మనదేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్న ప్రస్తుత సమయంలో,దేశంలో రెండుశాతంగా ఉన్న దివ్యాంగుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా చదువుతోపాటు నైపుణ్యాలు అభివృద్ధికి శిక్షణ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వరంగంలో వలే ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ అమలు జరిగేటట్లు చూడాలి. బడ్జెట్లో నిధులు ఎక్కువగా కేటాయించాలి. స్టార్టప్, చిన్నచిన్న పరిశ్రమల స్థాపనలో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఒకేషనల్ కోర్సులు అందుబాటులోకి తేవాలి. వీరికి అనుకూలంగా పని గంటలు ఏర్పాటు చేయాలి. చట్టాలు సక్రమంగా అమలు చేయాలి. మీడియా, సమాజం కూడా దివ్యాంగులకు బాసటగా నిలవాలి. దేశాభివృద్ధిలో దివ్యాంగులకు సముచిత స్థానం కల్పించడం ద్వారా సమ్మిళిత అభివృద్ధి మరింత మెరుగ్గా ఉంటుంది. ●

# వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రతి సంవత్సరం నవంబర్ 9వ తేదీన భారతదేశం అంతటా జాతీయ న్యాయసేవల దినోత్సవం జరుపుకుంటారు. 1995లో భారతదేశంలో తొలిసారిగా జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని జరుపుకున్నారు. భారత సర్వోన్నత న్యాయస్థానం ఈ వేడుక దినోత్సవాన్ని ప్రారంభించింది. సమాజంలోని బలహీనవర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు చేయబడింది. చట్టపరమైన అవగాహనను వ్యాప్తిచేయడం, నేర బాధితులకు పరిహారం అందించడం, లోక్ అదాలత్‌లను నిర్వహించడం దీని ఇతర లక్ష్యాలు. ఇది ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం. విధానాల ద్వారా వివాదాల పరిష్కారాన్ని ప్రోత్సహించడంపై కూడా దృష్టి సారిస్తుంది. సమాజంలో ప్రతివ్యక్తి వినియోగదారుడే. ప్రతిరోజు ఎన్నో వస్తువులు కొంటాం, సేవలు పొందుతుంటాం. మనం పొందేవన్ని మేలు చేసేవిగా ఉండాలి. మేలు చేసేవి పొందడం ప్రతి ఒక్కరి హక్కు. అందుగాను ప్రభుత్వం వినియోగదారులకు రక్షణను కల్పిస్తుంది. వినియోగదారుల వివాదాల పరిష్కార కేంద్రాలు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వినియోగదారుల రక్షణ మండళ్లు, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి సలహా సంఘాలు వినియోగదారుల సంరక్షణ కేంద్రాలు తదితర వేదికలు వినియోగదారునికి విన్నవించుకోవడానికి అందుబాటులో ఉన్నాయి. వినియోగదారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాదకారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కుతో అవసరాలు తీర్చడమే కాకుండా దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కుతో అవాంచిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగదారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ చేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు కూడా ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు, వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసుకోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం ప్రాతినిధ్యం వహించే హక్కు, వినియోగదారుల ఆసక్తిని వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం, వినియోగదారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగదారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవా లోపాలు, వస్తులోపాల నుండి పరిహారం పొందే హక్కు, వినియోగదారులు మోసానికి గురైనప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం, వినియోగదారుల విద్యాహక్కుతో వినియోగదారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ తమ జ్ఞానాన్ని పెంచుకోవడం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగదారుల హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మంది మోసపోతున్నారు. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుత ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈకామర్స్‌లో, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీనివల్ల చోటుచేసుకుంటున్నాయి. వినియోగదారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగిపోతున్న




ది. దీంతో వినియోగదారుల హక్కురక్షణ కోసం కొత్తచట్టాల ఆవశ్యకత ఏర్పడింది. 1986 నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసేవారు నిర్లక్ష్యంగా, మోసపూరితంగా వ్యవహరించినప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రపంచంలోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో అతి తక్కువ రుసుముతో దళారుల ప్రమేయం లేకుండా జిల్లా,రాష్ట్ర జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దానిస్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020జులై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగదారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావులేని రీతిలో శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశవ్యాప్తంగా వేర్వేరుస్థాయిల్లో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కారం సంస్థ ఏర్పాటుకు మార్గం సుగమంచేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసి జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం,ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. కేంద్ర ప్రభుత్వం ముందస్తుఅనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటుచేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం.ఈ కోర్టునే రాష్ట్రసంఘంగా కూడా వ్యవహరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసి వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్‌గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం,అధికారాల పరంగా క్వాసీ- జ్యుడీషియల్ యంత్రాంగంగా పనిచేస్తాయి. జాతీయ స్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు,విచక్షణాధికారాలు కల్పించారు.ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు.నూతన చట్టం ప్రకారం అరెస్టులు చేయించి అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలుశిక్షను, పది లక్షల రూపాయల వరకు జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్ర స్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభై శాతం లేదా రూ. 25వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలోఉన్న 30రోజులకు బదులుగా 45 రోజులుగా కాలవ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తోపాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగదారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేళ్లకు బదులు నాగేళ్లకు కుదించారు. గరిష్ట వయస్సు 65 ఏళ్లుగా నిర్ణయించారు. రాష్ట్ర లీగల్ సెల్ ఆథారిటీ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులపరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగదారుల హక్కు పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో, కళాశాల, విశ్వవిద్యాలయాల్లో పాఠ్యపుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగదారుల విద్య,చట్టం,ప్రాధాన్యం,అమలుపై గురించి తెలియ చేయాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 50 వేల మందికి నాలుగే టాయిలెట్లు

## గాజా శిబిరాల్లో దీనస్థితి!



**టెల్అవీవ్, నవంబరు 8:** గాజాపై ఇజ్రాయెల్ చేస్తోన్న ప్రతిదాడులతో పాలస్తీనియన్లు విలవిల్లాడిపోతున్నారు. ఇప్పటికే 10వేల మంది మృత్యువాత పడగా వేల మంది తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతున్నారు. లక్షల మంది నిరాశ్రయులతో దక్షిణ గాజాలోని శిబిరాలు నిండిపోతున్నాయి. ఈ క్రమంలో తమ ప్రాణాలు పోతాయని తెలిసినా పాలస్తీనా వైద్యులు, నర్సులు అక్కడే ఉంటూ యుద్ధక్షేత్రంలో సేవలందిస్తున్నారని, వారే నిజమైన హీరోలని అమెరికాకు చెందిన ఓ నర్సు పేర్కొన్నారు. గాజాలో మొన్నటి వరకు సేవలందించిన ఆమె అక్కడ ఎదురవుతోన్న సవాళ్లు, పౌరుల దీనస్థితి గురించి ఓ ఇంటర్వ్యూలో వివరించారు. దక్షిణ గాజాలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోని ఖాన్ యూనిస్ కేంద్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. దాదాపు 50 వేల మంది ఉంటే నాలుగు టాయిలెట్లు మాత్రమే ఉన్నాయి. రోజుకు నాలుగు గంటలు మాత్రమే నీటిని సరఫరా జరుగుతోంది. ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. పిల్లల్ని వెంటనే డిశ్చార్జి చేయాల్సి వస్తోంది. దాంతో కాలిన గాయాలు, స్వల్పంగా కాళ్లు, చేతులు విరిగిన చిన్నారులు అటూ ఇటు తిరుగుతుండటం కలచివేస్తోంది. సాయం కోసం వారి తల్లిదండ్రులు వేడుకుంటున్నప్పటికీ వైద్య పరికరాల సరఫరా లేకపోవడంతో ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. నీరు, ఆహారం ముప్పు మాకూ ఏర్పడింది. స్థానిక సిబ్బంది రక్షించకపోతే మేముచనిపోయేవాళ్లం. మేమున్న ప్రాంతాల మీద కూడా దాడులు జరుగుతున్నాయి. గాజాలో సురక్షిత ప్రదేశమంటూ ఏదీలేదు. ప్రతిచోట బాంబులు కురిపిస్తున్నారు. ఆసుపత్రులు మొత్తం నిండిపోతున్నాయి. అయినప్పటికీ పాలస్తీనా సిబ్బంది మాత్రం అక్కడే ఉంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. భీకర దాడుల్లో చనిపోయే ప్రమాదం ఉందని తెలిసినా సాధ్యమైనంత మంది ప్రాణాలు కాపాడేందుకే మొగ్గుచూపుతున్నారు. వాళ్లే నిజమైన హీరోలు అని అమెరికన్ నర్సు వివరించారు. అమెరికాకు చెందిన ఎమిలీ కల్లాహన్ సంక్షోభ సమయాల్లో మానవతా సేవలందించే డాక్టర్స్ విత్అౌట్ బార్డర్స్ అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం సంక్షోభం నెలకొన్న గాజాలోని అనేక ప్రాంతాల్లో 26 రోజులపాటు సేవలందించారు. తాజాగా అక్కడ పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారడంతో వారిని అక్కడ నుంచి తరలించారు. దీంతో ఆమె తిరిగి అమెరికాకు చేరుకున్నారు. ఈ క్రమంలోనే సిఎన్ఎన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె గాజాలోని దీనస్థితిని వివరించారు. ఇదిలా ఉంటే దాదాపు 23 లక్షల జనాభా కలిగిన గాజాలో ప్రస్తుతం 70శాతం మంది ఐక్యరాజ్యసమితి శిబిరాల్లో తలదాచుకున్నారని, సరైన సదుపాయాలు లేక అక్కడి పరిస్థితులు దారుణంగా ఉన్నాయని ఐక్యరాజ్యసమితి శరణార్థి విభాగం వెల్లడించింది.



## ఢిల్లీలో తీవ్ర వాయుకాలుష్యం

### పాఠశాలలకు శీతాకాల సెలవులు ప్రకటించిన ప్రభుత్వం

**న్యూఢిల్లీ, నవంబరు 8:** దేశరాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుంది. చుట్టుపక్కల రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగులబెట్టడంతో పాటు ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి పడిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం తాజాగా కీలక ప్రకటన చేసింది. రాజధానిలో తీవ్ర వాయుకాలుష్యం నేపథ్యంలో ఢిల్లీలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు శీతాకాల సెలవులు ప్రకటించింది. నవంబరు 9 నుంచి 18వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు ముందస్తు శీతాకాల సెలవులు ప్రకటించింది. నవంబరు 9 నుంచి 18వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు ముందస్తు శీతాకాల సెలవులు ప్రకటిస్తున్నట్లు విద్యాశాఖ ప్రకటన విడుదల చేసింది. సాధారణంగా ఢిల్లీలో పాఠశాలలకు శీతాకాల సెలవులు జనవరిలోఇస్తుంటారు. అయితేఈసారి తీవ్ర వాయు కాలుష్యం కారణంగా ముందుగానే ప్రకటించారు. ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. కాలుష్యానికి తోడు పెద్ద ఎత్తున పొగమంచు నగరాన్ని కమ్మేస్తోంది. దీంతో నగరంలో గాలి నాణ్యత భారీగా పడిపోయింది. పంజాబీ బాగ్‌లో గాలి నాణ్యత సూచీ 460కి చేరింది. ఆనంద్ విహార్‌లో 452, ఆర్‌కెపురంలో 433గా నమోదైందని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పేర్కొంది. ఢిల్లీ అంతటా గాలి నాణ్యత అధ్వాన్నంగా కొనసాగుతోందని పేర్కొంది.

కాలుష్యం నేపథ్యంలో ఢిల్లీతో పాటు నేషనల్ క్యాపిటల్ రీజియన్ పరిధిలోని గౌతమ్ బుద్ధానగర్, ఘజియాబాద్‌లో ఉన్నత పాఠశాలలను ప్రభుత్వం ఇప్పటికే మూసివేసింది. రాబోయే ఆరురోజులపాటు ఢిల్లీలో వాతావరణం మరింత అధ్వాన్నస్థాయికి చేరుకుంటుందని అంచనా. ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం ఉందని దాంతోకాలుష్యం స్థాయి మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే నవంబర్ 10న ఢిల్లీలో తేలిక పాటి వర్షం కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం పేర్కొంది. 13వ తేదీ వరకు ఉదయం వేళల్లో పొగమంచు పేరుకుపోతుందని పేర్కొంది.

## అమెరికా ప్రతినిధుల సభలో అరుదైన ఘటన

### తోటి సభ్యురాలి ప్రకటన సెన్సార్!

**వాషింగ్టన్, నవంబరు 8 :**పాలస్తీనా మూలాలున్న అమెరికా కాంగ్రెస్ సభ్యురాలు ఒకరు చేసిన వ్యాఖ్యలను ప్రతినిధులు సెన్సార్ చేసింది. ఇందుకోసం ఓటింగ్ నిర్వహించారు. అమెరికా ప్రతినిధుల సభలో పాలస్తీనా మూలాలున్న ఏకైక సభ్యురాలు రషీదా త్లైబ్ ఇజ్రాయెల్ హమాస్ వార్‌పై మాట్లాడుతూ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ఓ దశలో 'నదులనుంచి సముద్రాలవరకు' అనేపదం వాడారు. ఇజ్రాయెల్ నిర్మూలనను సూచించే విధంగా దీనిని వాడారంటూ చాలా మంది సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆమె ప్రసంగాన్ని సెన్సార్ రిపబ్లికన్లు పూర్తితీర్మానానికి అనుకూలంగా ఓటు వేయగా .. 22 మంది డెమోక్రాటిక్ పార్టీ సభ్యుల మద్దతు కూడా లభించింది.

## 'లాఫింగ్ గ్యాస్'పై యుకె నిషేధం!

**యూకే, నవంబరు 8 :**యూకే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా లాఫింగ్ గ్యాస్‌గా పిలిచే నైనరటస్ ఆక్సైడ్‌ను వినోదభరిత కార్యకలాపాల కోసం వినియోగించడంపై బ్రిటన్ ప్రభుత్వం బుధవారం నిషేధంవిధించింది. ఆ డ్రగ్‌ను ఉత్పత్తిచేయడం, సరఫరా లేదా విక్రయించడం వంటివి చేస్తే.. జైలు శిక్షను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఆ గ్యాస్ కారణంగా ప్రజల ఆరోగ్యానికి ముప్పు పొంచి ఉన్న నేపథనయంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బహిరంగ ప్రదేశాల్లో సుదీర్ఘ కాలం ఈ పదార్థాన్ని (నైట్రస్ ఆక్సైడ్) వినియోగించడం.. సంఘం వ్యతిరేక ప్రవర్తనకు కారణమయ్యే అవకాశముంది. ఇది కమ్యూనిటీలకు, ప్రజలార్యోనికి ముప్పు దీన్ని మేం అంగీకరించం అని నరబిటన్ పోలీసింగ్ మినిస్టర్ క్రిస్ ఫిలిప్ తన అధికారిక ప్రకటనలో వెల్లడించారు. వాస్తవం నుంచి దూరం చేసి ఓ భ్రమలో ఉండే అనుభూతినిచ్చే ఈ పదార్థం ఇబ్బందికర ప్రవర్తనలకు ఆజ్యం పోస్తుంది. ప్రజల ఆరోగ్యానికి కూడా ఇది ముప్పుగా మారుతోంది అని యూకే సర్కారు మరో ప్రకటనలో వెల్లడించింది. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వచ్చింది. అయితే, ఆరోగ్య సంరక్షణ కోసం, ఇతర పరిశ్రమల్లో చట్టబద్ధంగా నైట్రస్ అక్సైడ్‌ను వినియోగించడంపై ఈ నిషేధం నుంచి మినహాయింపు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కొత్త నిబంధనల కింద



ఎవరైనా ఈ లాఫింగ్ గ్యాస్‌ను దుర్వినియోగం చేస్తే జరిమానాతో పాటు జైలు శిక్షను ఎదుర్కోవాల్సి ఉటుంది. కనిష్టంగా ండేళ్ల నుంచి గరిష్ఠంగా 14 ఏళ్లవరకు జైలు శిక్ష పడే అవకాశముంది. బ్రిటన్ ఆరోగ్యశాఖ గణాంకాల ప్రకారం.. యూకేలో 16–24 ఏళ్ల వయసు వారు అత్యధికంగా వినియోగిస్తున్న మూడో డ్రగ్ నైట్రస్ ఆక్సైడ్ దీని ఎక్కువగా ఉపయోగించడం వ్లల రక్తహీనత బారిన పడే అవకావమున్నట్లు ఆరోగ్యనిపుణులు వెల్లడించారు. దీని తీవ్రత ఎక్కువైతే నరాలు దెబ్బతినడంతో పాటు పక్షవాతానికి దారితీసే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది మార్చిలోనే లాంఫింగ్ గ్యాస్‌ను నిషేధించాలని రిషి సునాక్ ప్రభుత్వం ప్రతిపాదించగా..తాజాగా దీన్ని అమల్లోకి తెచ్చారు. వచ్చే ఏడాది యూకేలో సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈనిర్ణయం కీలకంగా మారింది.



## మహువాపై సిబిఐ విచారణ

### - బిజెపి ఎంపి ట్వీట్

**న్యూఢిల్లీ, నవంబరు 8:** రాజకీయంగా తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటోన్న తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాపై దర్యాప్తుకు రంగం సిద్ధమవుతోంది. వచ్చిన ఆరోపణలపై విచారణ జరపాలని అవినీతినిరోధకసంస్థ లోక్‌పాల్ కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐని ఆదేశించింది. ఈ విషయాన్ని బిజెపి ఎంపి నిశికాంత్ దూబె ట్విటర్ వేదికగా వెల్లడించారు. నా ఫిర్యాదు ఆధారంగా మహువా పాల్పడిన అవినీతిపై లోక్‌పాల్ సిబిఐ విచారణకు ఆదేశించింది అని దూబె వెల్లడించారు.అదానీ గ్రూప్‌ను, ప్రధాని మోడీని లక్ష్యంగా చేసుకునేందుకు ప్రముఖ వ్యాపారవేత్త దర్శన్ హీరానందాని నుంచి మహువా రూ.2 కోట్లతోపాటు ఐఫోన్ వంటి ఖరీదైన బహుమతులు తీసుకున్నారని ఇటీవల దూబె లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారం లోక్‌సభ ఎథిక్స్ కమిటీకి చేరడంతో ఆమె కొద్ది రోజుల క్రితం దానిముందు హాజరయ్యారు. అలాగే ఆమె లోక్‌సభ ఐడీని దుబాయ్ నుంచి మరొకరు ఉపయోగించారని దూబేఆరోపించగా ఆ లాగిన్ వివరాలు తానేఇచ్చినట్లు మహువా అంగీకరించారు.

## ఇండోనేసియాను వణికించిన భూ ప్రకంపనలు

**జకర్తా,నవంబరు 8 :** శక్తిమంతమైన భూ ప్రకంపనలు ఇండోనేసియా దీవులను మరోసారి వణికించాయి. వీటిలో కొన్ని రిక్టర్ స్కేలుపై 6.9, 7.0 తీవ్రతతో నమోదు కాగా.. మరో రెండుసార్లు 5.1 తీవ్రతతో సంభవించాయి. ఇలా వరుసగా తీవ్ర స్థాయిలో భూమికంపించినప్పటికీ.. సునామీ ప్రమాదం లేదని ఇండోనేసియా వాతావరణ, భూభౌతిక విభాగం వెల్లడించింది. అయితే మరిన్ని ప్రకంపనుల వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. భూ కంపం నేథ్యంలో అక్కడ అస్తి, ప్రాణనష్టానికి సంబంధించిన వివరాలు తెలియ రాలేదు. అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకారం, మలుకు ప్రావిన్సులోని తువాల్ పట్టణానికి 341కి.మీ. దూరంలో 6.9 తీవ్రతతో భూకంపం సంభవించింది.

భూకంప కేంద్రం 10కి.మీ లోతులో ఉన్నట్లు అంచనా. అదే ప్రాంతంలో మరోసారి 7.0 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం వచ్చింది. అనంతరం 5.1 తీవ్రతతో మరో రెండుసార్లు ప్రకంపనలు వచ్చాయి. ఈ ప్రకంపనుల కొన్ని నిమిషాల పాటు వచ్చినట్లు తనింబర్ దీవుల్లోని గ్రామాల ప్రజలు తెలిపారు. అయినప్పటికీ ఎటువంటి ప్రమాదం లేదని స్థానిక జాతీయ విపత్తు నియంత్రణ సంస్థ వెల్లడించింది. తనింబర్ దీవులకు సమీపంలో బందా సముద్రంలో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. ఇదిలా ఉంటే సుమారు 27కోట్ల జనాభా కలిగిన ఇండోనేషియాను భూకంపాలు, సునామీలు, అగ్నిపర్వత విస్ఫోటాలు వెంటాడుతూనే ఉంటాయి. రింగ్ ఆఫ్ ఫైర్‌గా పిలిచే అగ్నిపర్వతాల జోనల్‌లోఈ ప్రాంతం ఉంటుంది. 2004లో 9.1 తీవ్రతతో ఏర్పటిన భూకంపంతో హిందూ మహాసముద్రంలో వచ్చిన సునామీ అనేక దేశాల్లో తీవ్రవిషాదంనింపింది. ఒక్క ఇండోనేషియాలోనే 2.3 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు.

## కర్ణాటకలో కాలువలో పడిన కారు

### అయిదుగురు మృతి

**బెంగళూరు, నవంబరు 8:** కర్ణాటకలో ఘోర ప్రమాదం జరిగింది. మాండ్య జిల్లాలోని పాండవపుర సమీపంలోని కాలువలో కారు పడిపోవడంతో వాహనంలో ప్రయాణిస్తున్న అయిదుగురు మరణించారు. విశ్వేశ్వరయ్య కాలువలో బుధవారం కారు పడిపోవడంతో వాహనంలో ప్రయాణిస్తున్న అయిదుగురు వ్యక్తులు మరణించారని పోలీసులు తెలిపారు. ఘటనాస్థలానికిచేరుకున్న సహాయ సిబ్బంది కాలువ నుంచి మృతదేహాలను వెలికితీశారు. మృతులందరూ తుముకూరు జిల్లాలోని తిప్తూర్‌కు చెందిన వారని పోలీసులు వెల్లడించారు.

మైసూర్‌లో జరి గిన ఓ ఫంక్షన్‌లో పాల్గొని తిరిగి వస్తుండగా వారు ప్రయాణిస్తున్న కారు ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయింది. బాధితుల స్వస్థలం తుమూకూరు జిల్లాలోని తిపతూర్ కాగా, వారంతా ప్రస్తుతం భద్రావతిలో నివసిస్తున్నారని పోలీసులు తెలిపారు.

## వందే సాధారణ్ ఎక్స్‌ప్రెస్ ట్రయల్ రన్ సక్సెస్

**ముంబయి,నవంబరు 8 :** దేశంలోని పలు నగరాల్లో త్వరలో 'వందే సాదారణ్ ఎక్స్‌ప్రెస్'లు పరుగులు తీయనున్నాయి. తాజాగా నిర్వహించిన ఈ రైలు ట్రైల్ రన్ విజయవంతమైంది. భారతీయ రైల్వే నూతనంగా ప్రవేశపెట్టబోతోన్న వందే సాధారణ్ ఎక్స్‌ప్రెస్ ట్రయల్ రన్ విజయవంతమైంది. ముంబయి నుంచి బయలుదేరి రైలు ఎటువంటి ఆటంకాలు లేకుండా అహ్మదాబాద్ చేరుకుందని అధికారులు ప్రకటించారు. ఈట్రయల్ రన్‌కు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరలైంది. పలువురు రైల్వే ప్రయాణికులు ఆసక్తిగా తిలకించారు. ఇప్పటికే దేశంలోని పలు రాష్ట్రాల్లో పూర్తిగా ఎయిర్ కండిషన్డ్ బోగీలతో కూడిన వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. వాటితరహాలోనే వందే సాధారణ్ ఎక్స్‌ప్రెస్‌లను రూపొందించారు. కాకపోతే ఇవి పూర్తిగా నాన్ ఏసీ బోగీలను కలిగి ఉంటాయి. మొత్తం 22 కోచ్‌లతో కూడిన ఈ నూతన రైళ్లలో స్లీపర్, జనరల్ క్లాస్‌లు ఉంటాయని రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ వీటిలో సిసి టివి





కెమెరాలు అమర్చారు. పొంచి ఉన్న ప్రమాదాల గురించి ముందుగానే అప్రమమత్తం చేసేందకు భద్రతా సెన్సార్లను ఏర్పాటు చేశారు. వందే సాధారణ్ రైళ్లకు రెండు చివరల ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యవంతంగా ప్రయాణం చేయొచ్చు గరిష్ఠ వేగం130 కిలోమీటర్లు కావడంతో 500 కిలోమీటర్లకు పైగా ఉండే మార్గాల్లో ప్రయాణం సమయం ఆదా అవుతుంది. దేశంలోని పలు ప్రముఖ నగరాల గుండా ఈ వందే సాధారణ్ రైళ్లుపరుగులు తీయనున్నాయి. ముంబయి–న్యూఢిల్లీ, పట్నా–న్యూఢిల్లీ, హౌవ్ దా–న్యూఢిల్లీ, హైదరాబాద్–న్యూఢిల్లీ, ఎర్నాకులం–గుహావాటి మార్గాల్లో వాటిని ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దశలవారీగా ఈ సర్వీసులను పెంచేందుకు రైల్వే అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు.

## క్షమాపణలు చెప్పిన నితీశ్ కుమార్

### జనాభా నియంత్రణ వ్యాఖ్యలపై దుమారం

**పాట్నా,నవంబరు 8 :** తన వ్యాఖ్యలు వివాదస్పదం కావడంతో బీహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ స్పందించారు. తన వ్యాఖ్యలతో తప్పుడు సందేశం వెళ్లి ఉంటే క్షమించాలని కోరారు.జనాభా నియంత్రణ విషయంలో మహిళ విద్యకున్న ప్రాముఖ్యతను ప్రస్తావిస్త బీహార్ సీఎం నీతీశ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. బిజెపి నేతలతో సహా పలువురు నేతలు ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. ఈ వ్యవహారంపై జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్ రేఖా శర్మ స్పందిస్తూ.. నీతీశ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి స్పందించారు. నా వ్యాఖ్యలకు క్షమాపణ చెప్తున్నారు. నామాటలతో తప్పుడు సందేశం వెళ్లిఉంటే వాటి వెనక్కి తీసు కుంటా అని అన్నారు. ఇటీవల బీహార్‌లో నిర్వహించిన కుల గణనకుసంబంధించిన నివేదికను మంగళ వారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా నితీశ్ మాట్లాడుతూ.. 'భర్తల చర్యల వల్ల జననాలు పెరిగాయి. అయితే చదువుకున్నమహిళకు భర్తను ఎలా



నియంత్రించాలో తెలుసు. అందుకే ఇప్పుడు జననాల రేటు తగ్గుతూ వస్తోంది అని మాట్లాడారు. దీనిపై బీజేపీ స్పందించింది.

నీతీశ్ తన వ్యాఖ్యలతో ప్రజాస్వామ్య హుందాతనాన్ని దెబ్బతీశారని విమర్శించి అసెంబ్లీలో అలాంటి వ్యాఖ్యలు సిగ్గుచేటు. ఆయన మానసిక రుగ్మతతో బాధపడుతున్నట్లు కనపడుతోంది. ఆయన తక్షణమే తన పదవికి రాజీనామా చేసి, వైద్యుడిని సంప్రదించాలి' అని పేర్కొంది.

## పాలస్తీనా అధినేత అబ్బాస్ కాన్వాయ్‌పై దాడి

### ఆ వార్తలు అవాస్తమన్న పాలస్తీనా దళాలు



**రఫా,నవంబరు 8 :** పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ కాన్వాయ్‌పై వెస్ట్ బ్యాంక్ ప్రాంతంలోని మిలిటెంట్ గ్రూపు దాడి చేసినట్లుగా అంతర్జాతీయ వార్తా కథనాలు పేర్కొన్నాయి. అయితే, ఆ కథనాలు అవాస్తమని పాలస్తీనా దళాలు తెలిపాయి. సోమవారం వెస్ట్ బ్యాంక్‌లో పర్యటిస్తున్న అబ్బాస్ కాన్వాయ్‌పై 'సన్స్ ఆఫ్ అబు జందాల్ అనే మిలిటెంట్ గ్రూపు దాడి చేసిందని పలు అంతర్జాతీయ వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో దాడికి సంబంధించిన దృశ్యాలు అంటూ ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై పాలస్తీనా దళాలు స్పందించాయి. సోమవారం వెస్ట్ బ్యాంక్‌లో డ్రగ్స్ ముఠాకు, పాలస్తీనా దళాలకు మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్‌తో భేటీ అనంతరం.. కాల్పులు జరుగుతున్న ప్రాంతం గుండా మహమూద్ అబ్బాస్ కాన్వాయ్ వెళ్లడంతో ఆయనపై దాడి జరిగిందనే వార్తలు వెలువడ్డాయి. ఈ కథనాలు అవాస్తమని పాలస్తీనా దళాలువెల్లడించాయి. గతవారం గాజాలో పరిస్థితులపై చర్చించేందకు పాలస్తీనా అధ్యక్షుడితో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ భేటీ అయ్యారు. ఈసమావేశంలో గాజపైదాడులను ఇజ్రాయెల్ తక్షణ ఆపాలని అబ్బాస్ కోరారు. అయితే, హమాస్‌ను నాశనం చేసేంతవరకు దాడులను ఆపేది లేదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజినమణన నేతన్యాహు స్పష్టం చేసిన తెలిసిందే.

## ఆస్ట్రేలియాలో లక్షమందికి కమ్యూనికేషన్లు బంద్!




**క్యాన్‌బెర్రీ ,నవంబరు 8 :** ఆస్ట్రేలియా రెండో అతిపెద్ద టెలికామ్ కంపెనీలో తీవ్రమైన సాంకేతిక సమస్య తలెత్తింది. లక్షమందికిమొబైల్, ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. సమయం గడుస్తున్నా.. సమస్య కారణం మాత్రం గుర్తించలేకపోయారు. ఆస్ట్రేలియా టెలికామ్ దిగ్గజం ఆప్టస్‌లో తీవ్ర సాంకేతిక సమస్య ఎదురైంది. ఫలితంగా లక్షల మందికి ఇంటర్నెట్, మొబైల్ సర్వీసులు నిలిచిపోయాయి. ఆస్ట్రేలియాలో రెండో అతి పెద్ద టెలికామ్ సంస్థ ఇదే. దీనికి దాదాపు కోటిమంది కస్టమర్లు ఉన్నారు. ఇక వందల సంఖ్యలో కంపెనీలతో ఇది వ్యాపారం చేస్తోంది. తాజాగా కమ్యూనికేషన్లలో ఇబ్బందులతో ట్రాన్స్‌ఫోర్ట్ రంగం, వైద్యశాలల్లో, చెల్లింపుల వ్యవస్థల్లో సమస్య మొదలైయ్యాయి. ఈ సాంకేతిక సమస్యకు కారణం ఏంటనేది ఆప్టస్ వెల్లడించలేదు. సైబర్ దాడి అనడానికి ఆధారాలు ఏమీ లేవని పేర్కొంది.

ఆప్టస్ నెట్‌వర్క్‌పై ఆధారపడిన ఇతర సర్వీసు ప్రొవైడర్లు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వీటిల్లో ఆమైసిమ్, ఆసీ బ్రాడ్ బ్యాండ్, మూసే మొబైల్స్ వంటివి ఉన్నాయి.గతేడాది ఈ సంస్థకు చెందిన డేటా లీకైంది.ఆస్ట్రేలియా చరిత్ర లోనే అతి పెద్దడేటా లీకైంది. ఆస్ట్రేలియా చరిత్ర లోనే అతి పెద్ద డేటా లీక్‌గా నిలిచింది. అప్పట్లో దీనికి సైబర్ దాడే కారణమని అనుమానించారు. తాజాగా ఆప్టస్‌లో సోమవారం మధ్యాహ్నం సాంకేతిక సమస్యను గుర్తించారు.దాదాపు ఏడు గంటల తర్వాత కంపెనీ సీఈవో కెల్లీ బాయర్ రోస్మరిన్ నుంచి తొలి అప్‌డేట్ వచ్చింది. సమస్య ఏమిటో అర్థంకావడం లేదని ఆయన వెల్లడించారు. 'మా బృందాలు సమస్య పరిష్కరించడానికి విభిన్న కోణాల్లో ప్రయత్నాలు చేస్తున్నాయి. సర్వీసును బ్యాకప్ చేసేవరకూ మా బృందాలు అవిశ్రాంతంగా పనిచేస్తాయి అని కెల్లీ చెప్పారు. ఈ కమ్యూనికేషన్ల అంతరాయంతో దేశ వ్యాప్తంగా చాలామంది అత్యవసర ఫోన్‌కాల్స్ చేయడానికి అవస్థలు పడుతున్నారు. ఆస్ట్రేలియన్ కమ్యూనికేషన్ మంత్రి మిచెల్ రాల్యాండ్ మాట్లాడుతూ' ఈసమస్యపై ఆస్ట్రేలియా ప్రజలు ఆందోళనలో ఉన్నారు. ఎప్పటి కప్పుడు వారికి అప్‌డేట్లు ఇవ్వాలని కంపెనీని కోరుతున్నా అని పేర్కొన్నారు.

## మానవ అక్రమ రవాణా.. 8 రాష్ట్రాలోఎన్ఐఎ దాడులు

**న్యూఢిల్లీ,నవంబరు 8 :** మానవ అక్రమణ రవాణా కేసు విచారణలో భాగంగా జాతీయ దర్యాప్తు సంస్థ దేశవ్యాప్తంగా ఎనిమిది రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో దాడులు చేపట్టింది. మానవ అక్రమ రవాణా కేసుకు సంబంధించి నిందితులు అరెస్టు చేసేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ దేశ వ్యాప్తంగా దాడులు చేపట్టినట్లు ఎన్ఐఎ ఒక ప్రకటనలో తెలిపింది. మానవ అక్రమం రవాణ కేసులతో సంబంధం ఉన్న మయన్మార్‌కు చెందిన వ్యక్తిని జమ్మూలో ఎన్ఐఎ అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక,పశ్చిమ బెంగాల్, అస్సాం, త్రిపుర, రాజస్థాన్,హరియాణాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూ కశ్మీర్, పుదుచ్చేరిలో ఈ దాడులు నిర్వహిస్తున్నారు. జమ్మూ కశ్మీర్‌లో నిర్వహించిన సోదాల్లో మయున్మార్‌కు చెందిన రోహింగ్యా ముస్లిం జాఫర్ అలామ్‌ను బఠిండి ప్రాంతంలో ఉదయం రెండు గంటల సమయంలో ఎన్ఏఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడితోపాటు ఉన్న మరో నింది తుడు




పరారైనట్లు తెలిపారు. మయన్మార్ నుంచి వలస ఇచ్చి రోహింగ్యాలు నివసిస్తున్నప్రాంతాల్లో ఈ దాడులు చేపట్టారు. పాస్‌పోర్టు చట్టాలను అతిక్రమించడం, మానవ అక్రమ రవాణాకు సంబంధించిన నమోదైన కేసుల విచారణలో భాగంగా ఈదాడులు చేస్తున్నట్లు ఎన్ఐఏ తెలిపిన గత నెలలో శ్రీలంకకు చెందిన పలువురిని తమిళనాడు మీదుగా బెంగళూరు, మంగళూరుకు అక్రమంగా తరలించినకేసులో ఇమ్రాన్ ఖాన్ అనే వ్యక్తిని ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేశారు.



# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం 2 రైతు భరోసా కేంద్రం వద్ద,వరసగా ఐదవ ఏడాది వై.యస్. ఆర్ రైతు భరోసా రెండవ విడత నిధులు విడుదల, రైతులకు సబ్సిడీపై అందించే యంత్ర పరికరాలు (ట్రాక్టర్లు) పంపిణి చేసే కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు . ప్రభాతవార్త నరసాపురం రూరల్

## వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని కలిసిన తలారి కొరారి

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : నల్లజర్ల మండలం అయ్య వరం గ్రామంలో 3ఎఫ్ ఆయిల్ ఫామ్ సంస్థ కొత్తగా ఏర్పాటు చేయబోయే ఆయిల్ ఫామ్ ప్రాసెసింగ్ యూనిట్ కి బుధవారం ఉదయం భూమి పూజ చేసే కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు కొట్టారి అబ్బాయి చౌదరి వైఎస్ఆర్సిపి నాయకులు ఆయనకు పుష్పకృత్యాన్ని అందించి స్వాగతం



పలికారు. అనంతరం ప్రారంభోత్సవ ప్రాంగణానికి తరలి వెళ్లారు.

## రొయ్యకు ప్రభుత్వపు మద్దతు ధర ఏది? ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

భీమవరం నవంబర్ 8 ప్రభాతవార్త :రొయ్యలకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను అమలు చేయాలని, నష్టాలు కు గురవుతున్న ఆక్వా రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నష్టాల భారీ నుండి ఆదుకోవాలని డిమాండ్ చేశారు . ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబురావు బుధవారం నాడు ప్రభుత్వాన్ని కోరారు. పశ్చిమగోదావరి జిల్లాలో 1,20,000 ఎకరాల్లో ఆక్వా చెరువులు ఉండగా 70 వేల ఎకరాల్లో మాత్రమే రొయ్య సాగు జరుగుతుందని ఏటా పద్దెనిమిది వేల కోట్ల రూపాయలు వ్యాపారం సాగిస్తూ వేలాదిమందికి ఉపాధి అవకాశాలు కలిగిస్తున్న ఆక్వారంగం తీవ్ర నష్టాలు తో రైతాంగాన్ని కుదేలు చేసిందని రైతులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని బాబురావు అన్నారు.ఆక్వా సాగులో ఉత్పత్తి ఖర్చులు ధరలు విపరీతంగా పెరిగినయని మేతలు,మందుల ధరలు వివిధ రకాల ఖర్చులతో పాటు విద్యుత్తు చార్జీల పెరుగుదల పెనుబారంగా మారి రైతులను ఆర్థికంగా దివాలా తీయిస్తున్నదని అన్నారు .ప్రభుత్వం ఆక్వా జోన్ పరిధిలో లేరని పేరుతో ఇప్పటికే విద్యుత్తు సబ్సిడీలు ఇస్తున్న చెరువులపై విపరీత భారాలు పెరిగాయని తెలిపారు. జిల్లాలో ప్రాసెస్ యూనిట్ల యాజమాన్యం రోయసేకరణ ధరలు తగ్గించేరని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రొయ్యకు మద్దతు ధర ప్రకటించినప్పటికీ వాటిని అమలు జరపడంలో శ్రద్ధ తీసుకోవడం లేదని మార్కెట్లో 80 కౌంటర్ రొయ్యలు లకు ప్రతిపాదిత ధర 270 రూపాయలు కాగా దళాలు కేవలం 210 రూపాయలు చెల్లిస్తున్నారని దీనివల్ల రైతు ఎకరానికి లక్ష రూపాయలు పైగా నష్టపోతున్నారని బాబురావు అన్నారు. తక్షణమే ఏపీ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ, ప్రభుత్వం బాధ్యత వహించి ఆక్వారైతుల్ని నష్టాలు భారి నుండి ఆదుకోవాలని ఆయన కోరారు. తీవ్ర నష్టాలకు గురవుతున్న ఆక్వా రైతులకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అండగా ఉ ంటుందని బాబురావు ఆ ప్రకటనలో తెలియజేశారు.

## సాధారణ ఎన్నికల కట్టుదిట్టంగా జరిపేందుకు చర్యలు :కలెక్టర్ ప్రశాంతి పోలీస్, ఇతర జిల్లా అధికారుతో చర్చలు

భీమవరం నవంబరు 8 ప్రభాతవార్త : వచ్చే సాధారణ ఎన్నికలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లకు సన్నద్ధత చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు.రానున్న సాధారణ ఎన్నికలు సందర్భంగా భీమవరం నియోజవర్గం సంబంధించి తాత్కాలికంగా ఎన్నికల సామాగ్రి భద్రపరుచుటకు, డిస్ట్రిబ్యూషన్ సెంటరు ఏర్పాటుకు, శిక్షణా తరగతులు నిర్వహణకు బుధవారం స్థానిక ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలోని వివిధ బ్లాక్ లలో అనువైన భవనాల పరిశీలనతో పాటు, జిల్లాలో ఎన్నికల అనంతరం ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన ఈవిఎం లను భద్రపరచడానికి స్ట్రాంగ్ రూములను, ఓట్ల లెక్కింపు కు అనువైన భవనాలను విష్ణు కాలేజీ నందు దాదాపు రెండు గంటల పాటు జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి, జిల్లా సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు యు.రవి ప్రకాష్, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి తో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంలో రెండు కళాశాలలోని పిజి సెంటరు, సెమినార్ రూమ్, ఆడిటోరి యంలు, విష్ణు కాలేజీ పబ్లిక్ స్కూల్, అన్నపూర్ణ క్యాంటీన్, సీతా పాలిటెక్నికల్ కళాశాల, తదితర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి, భద్రత ఏర్పాట్లపై జిల్లా ఎస్పీతో జిల్లా కలెక్టరు చర్చించారు. గదుల లోపల విస్తీర్ణం, విద్యుత్తు, కిటికీలు, చుట్టూ ప్రహరీ గోడ, మెయిన్ గేటు భద్రత, శానిటేషన్, పార్కింగు ప్లేసు తదితర వాటిని జిల్లా కలెక్టరు, జిల్లా యస్ పి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికలు ప్రక్రియ సజావుగా, శాంతియుత వాతావరణంలో జరిగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ఎన్నికలు అనుభవాలు దృష్టిలో పెట్టుకుని ఎక్కడ ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు



జాగ్రత్తలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలోనిఅన్నినియోజకవర్గాల పరిధిలో ఎన్నికల ప్రక్రియ జరిపేందుకు ఇవియంలు, వివి ప్యాడ్స్, తదితర ఎన్నికల సామాగ్రి భద్రపరచుటకు తాత్కాలిక గోడౌన్స్, ఎలక్షను అధికారులకు, సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించుటకు, పోలింగు సామాగ్రి పంపిణీతో కేంద్రాల ఏర్పాటుతోపాటు, ఎన్నికల అనంతరం ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన పార్లమెంటు, శాసనసభ ఈవిఏం లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూపం ఏర్పాటుతోపాటు, ఓట్ల లెక్కింపుకు అనువైన భవనాలను గుర్తించే ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. భవనాలు ఖరారు చేసిన అనంతరం నివేదికన సిద్ధం చేసి ఎన్నికల కమిషన్ కు ఆమోదం నిమిత్తం పంపడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఆర్డీవో కె శ్రీనివాసులు రాజు, తహాశీల్దారు వై రవికుమార్,కళాశాల ప్రతినిధులు, డిప్యూటీ తహాశీల్దారు సి హెచ్ విద్యాపతి,మండల సర్వేయరు జి నాగబాబు, రెవిన్యూ, సర్వే సిబ్బంది, పోలీసు, తదితరులు పాల్గొన్నారు.

## దాళ్వా లో పి ఆర్-126 వరి రకం సాగు చేయవద్దు .. జిల్లా కలెక్టర్



భీమవరం నవంబర్ 8 ప్రభాతవార్త : దాళ్వా సీజన్ లో పీ ఆర్ -126 రకం వరి వంగడం సాగును చేపట్టవద్దని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి రైతులను బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి విజ్ఞప్తి చేశారు.దాళ్వా సాగుకు అధిక మంది రైతులు పిఆర్-126 రకం సాగుకు సన్నద్ధం అవుతున్నారనే విషయం తన దృష్టికి వచ్చిందని, ఎవరైనా రైతులు ఈ రకం సాగు చేస్తే వారు ధాన్యాన్ని ప్రైవేటుగా మాత్రమే అమ్ముకోవాల్సి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం పి ఆర్ -126 రకం ధాన్యాన్ని కొనుగోలు చేయదని స్పష్టం చేశారు. రైతులు వరి నాట్లు వేసే పద్ధతి కాకుండా నేరుగా విత్తనాలు వెదజల్లే పద్ధతిని అలవాటు చేసుకోవాలని సూచించారు. దీని ద్వారా నీటి వినియోగం, కూలీ ఖర్చులు, 7 రోజుల పంట కాలం తగ్గించు కోవచ్చన్నారు. రైతులు దాళ్వా సాగులో వ్యవసాయశాఖ వారి సూచనలు పాటిస్తూ, మంచి దిగుబడులు సాధించుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆ ప్రకటనలో కోరారు.

## కోలమూరులో వేగంగా జల జీవన మిషన్ పనులు..



ఉండి. నవంబర్8. ప్రభాత వార్త : మండల పరిధిలోని కోలమూరు గ్రామంలో జల జీవన మిషన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. గ్రామంలో నెలకొన్న మంచినీటి కొరతను నివారించేందుకు పైపులైన్ పనులను చేపట్టారు. గ్రామంలో 1800 మీటర్ల మేర ఈ పనులు జరుగుతున్నాయి. ఇందుకోసం జేజేఎం నిధులు సుమారు 55 లక్షలు మంజూరైనట్లు విశ్వాసనీయ సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. కోలమూరు అరుంధతి పేటకు పదిన్నర లక్షలు కోలమూరు మెయిన్ విలేజ్ కు 28 లక్షలు కోలమూరు శివారు శ్రీరాంపురం ఎస్ఎస్సి ఫిల్టర్ కు 16 లక్షలు నిధులు మంజూరైనట్లు పంచాయతీ అధికారి తెలిపారు.

# నింగిదాకా ఎగసి నేలకు పడ్డా...

## టి.నర్సాపురం సహకార సంఘం

టి. నర్సాపురం, నవంబరు-08, ప్రభాతవార్త: : ఒకప్పుడు రాష్ట్రవ్యాప్తంగా నెంబర్ వన్ స్థానాన్ని సంపాదించిన ఏలూరు జిల్లా టీ నర్సాపురం సహకార సంఘం నేడు చిన్నా భిన్నమై చెడ్డ పేరు మూట కట్టుకుంది. ఈ సంఘం అభివృద్ధిని చూసి రాష్ట్రంలోని పలు జిల్లాలలోని సహకార సంఘాలు ఈ ప్రాంతానికి వచ్చి ఇక్కడ అభివృద్ధి పనులు చూసి వెళ్తూ ఉండటం ఈ ప్రాంత వాసులకు ఎంతో గర్వకారణంగా ఉండేది . కానీ నేడు కోట్ల అవినీతి బయటపడటంతో పరిస్థితి తారు మారయ్యింది. ఈ సొసైటీలో పాలకేంద్రం, సూపర్ మార్కెట్, మినరల్ వాటర్ ప్లాంట్, పెట్రోల్ బంక్, సొసైటీ కాంప్లెక్స్, సోడా మిషన్ ఇత్యాది వ్యాపారాలు చేస్తూ అనేక లాభాలు సంపాదించింది. అయితే కొద్ది నెలల క్రితం కొంతమంది డిపాజిట్ దారులు తమ సొమ్మును ఇవ్వాలని అడగడంతో వారికి తిరిగి ఇవ్వలేక పోవడంతో ఈ అవినీతి కుంభ కోణం బయటపడింది. రైతులు ప్రెస్ మీట్ లు పెట్టి సహకార సంఘం తమకు పెడుతున్న ఇబ్బందుని బయటపెట్టారు. తమ సొమ్మును తమకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘంలో దాదాపుగా 15 మంది కి పైగా రైతులు ఒక్కొక్కరు కోటి నుంచి మూడు కోట్లు రుణాలు తీసుకున్నట్లుగా ఉంది. అయితే వీరిలో చాలామంది మేము రుణం తీసుకోలేదు. మాకు తెలియదు అంటున్నారు .వీరిలో పెద్ద



నాయకులు కూడా ఉన్నారు. ఈ అవినీతి కుంభకోణంపై మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రైతులు పక్షాన నిలబడి పోరాటం చేశారు. వీరి కృషి మేరకు, జిల్లా సహకార బ్యాంకు ఆధ్వర్యంలో 51 ఎంక్వయిరీ ని





సొసైటీపై వేయడం జరిగింది. ఈ ఎంక్వయిరీలో దాదాపుగా రూ. 16 కోట్లు కార్యదర్శి నిధులను తన సొంత ఖాతాలోకి మళ్లించినట్లు సహకార సంఘ అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా అధికారులు కార్యదర్శి ఆస్తులను కొంతమేరకు అటాచ్మెంట్ చేశారు. ఈ సహకార సంఘంలో 100 మంది గ్రామస్తులు వివిధ ఉద్యోగాలు చేస్తూ ఆనందంగా జీవించేవారు. ప్రస్తుతం వ్యాపారాలు చాలావరకు లాస్ లో ఉండటంతో వీరందరినీ కూడా తీసివేశారు. వీరిలో పర్మినెంట్ అయిన అతి కొద్ది మందిని మాత్రమే ఉంచారు.ఈ సంఘంలో జరిగిన కుంభకోణంపై జిల్లా సహకార సంఘ అధికారులు టీ నర్సాపురం పోలీస్ స్టేషన్లో అక్టోబర్ 16న కేసు పెట్టగా కార్యదర్శి కిషోర్ ను ఇటీవల కొద్ది రోజుల క్రితం అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం జరిగింది. అయితే ప్రస్తుతంఈ ప్రాంత రైతుల పరిస్థితి చూస్తుంటే ఆందోళన కలిగిస్తోంది. పెళ్లి కోసం దాచుకున్న డిపాజిట్ తిరిగి రాకపోవడంతో తమ పిల్లల పెళ్లి ఆగిపోయిన రైతుల ఆవేదన చూస్తుంటే ప్రతి ఒక్కరికి కంట కన్నీరు వస్తుంది. డిపాజిట్ డబ్బులు అందకపోవడం వల్ల తన కూతురు పెళ్లి ఆగిపోయిందని టీ నర్సాపురం గ్రామానికి చెందిన పలివెల రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా బంధం చర్ల గ్రామానికి చెందిన వాసిరెడ్డి సత్యనారాయణ, వాసిరెడ్డి నాగేశ్వరరావు, ఒబిళ్ళనేని ధనలక్ష్మి తమ డిపాజిట్లు కోసం నేటికీ సొసైటీ చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. వీరే కాకుండా అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు. గడువు తీరినా డబ్బు అందకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు .డిపాజిట్లు తిరిగి రాకపోవడంతో మానసికంగా కుళ్ళిపోతూ మెంటల్ డిప్రెషన్ తో తిరిగే పేద రైతులు ఈ ప్రాంతంలో కనిపిస్తున్నారు. టీ నర్సాపురం సహకార సంఘంలో అనేకమంది పేద రైతులు తమ డిపాజిట్లు కోసం ఎదురుచూస్తున్నారు. నాన్చుడి ధోరణి కాకుండా అధికారులు ఇకనైనా డిపాజిట్ దారులకు సొమ్మును చెల్లించే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు. ఈ భారీ అవినీతి కుంభకోణంపై సిబిసిఐడి ఏర్పాటు చేసి కూలంకశంగా పరిశీలించి సమస్య పరిష్కరించాలని బాధిత రైతులను తక్షణమే ఆదుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బొంతు సత్యనారాయణ కోరారు. ఈ విషయమై టీ నర్సాపురం పిఎసిఎస్ సూపర్వైజర్ సిహెచ్ శ్రీనివాస్ ను వివరణ కోరగా సొసైటీలో రూ.16.8 కోట్లు అవినీతి జరిగిందని పోలీస్ స్టేషన్ కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు .అదేవిధంగా డబ్బులు డిపాజిట్ దారులకు చెల్లించాలంటే ఎవరో ఒకరు కొత్తగా డిపాజిట్ చేస్తేనే పాతవారికి ఇచ్చే పరిస్థితి ఉందని తెలిపారు. మినరల్ వాటర్ ప్లాంట్ నష్టాల్లో ఉండటం వల్ల తాత్కాలికంగా మూసేసినట్లు తెలిపారు .దీనిని త్వరలో లీజుకు ఇస్తామని అన్నారు. సహకార సంఘంలో తాత్కాలిక ఉద్యోగస్తులను తీసివేసి పర్మినెంట్ వారిని మాత్రమే ఉంచమన్నారు. అదేవిధంగా పాత కార్యదర్శిని విధుల నుంచి తీసివేసి కొత్త కార్యదర్శిగా సహకార సంఘం లోని మరొక ఉ ద్యోగిని నియమించినట్లు వివరించారు.

## ఆపు బాబు నాటకం జగనే మా నమ్మకం

### - పాలకొల్లులో వైసీపీ సాధికారిక యాత్ర - పాల్గొన్న రాష్ట్ర మంత్రులు
### - పాలకొల్లు అభ్యర్థి గోపిని ఆశీర్వదించండి - మంత్రుల వినతి - జగన్ అంటేనే నిజం



పాలకొల్లు ప్రభాతవార్త : పాలకొల్లులో బుధవారం జరిగిన వైసిపి సామాజిక సాధికారిక విజయవంతమైంది .మంత్రులు కొట్టు సత్యనారాయణ వేణుగోపాల కృష్ణమూర్తి శాసనమండలి చైర్మన్ రాజు పాలకొల్లు వైసీపీ ఇన్చార్జ్ గుడాల గోపి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ ముదునూరి ప్రసాదరాజు ఎంపీ మిధున్ మంత్రి విశ్వరూప్ తదితర ప్రముఖు లు పాల్గొనే మాట్లాడారు మంత్రి వేణుగోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ జగన్ అంటేనే నిజం అన్నారు ఆయన చంద్రబాబు నాటకాలు ఆపాలని ప్రజలు ప్రతి ఒక్కరు కూడా జగనే మా నమ్మకం అంటున్నారని స్పష్టం చేశారు ఈ నినాదాన్ని ఆయన వైసీపీ అభిమానులతో పదేపదే చెప్పించారు ఎన్నో ఏళ్లుగా ఎలాంటి అవకాశాలు ఆర్థిక రాజకీయ ముందడుగు లేని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు జగన్ చేసినంత సహకారం సంక్షేమం ముందెన్నడూ కూడా ఏ ముఖ్యమంత్రి చేయలేదన్నారు సంక్షేమ విషయంలో జగన్ ఎన్నో మైలురాళ్లను దాటారన్నారు రాబోయే ఎన్నికల్లో జగన్కు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని కోరారు పాలకొల్లు నుంచి



వైసీపీ అభ్యర్థి గుడాల గోపి అభ్యర్థిత్వాన్ని ప్రతి ఒక్కరూ మద్దతు ఇచ్చి నీ లపాలన్నారు రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు ఈ రోజున ఎంతో సంతోషంగా ఉన్నాయని ఎందుకోసం జగన్ పద్ద శ్రమ అమలు చేసిన ప్రణాళిక ఎనలేనివని శాసనమండలి చైర్మన్ మోషన్ రాజు అన్నారు పాలకొల్లులో వినిపించిన కేక ప్రతిపక్షాలు చెవులకు దద్దరిల్లిందన్నారు ఎంపీ సురేష్ మాట్లాడుతూ సీఎంకు అబద్ధం మోసం తెలియని స్వచ్ఛంగా ఉంటారు అన్నారు విజయవాడలో ఏమిస్తున్న అంబేద్కర్ విగ్రహం చారిత్రాత్మకమైనది అన్నారు పాలకొల్లు రామానాయుడు డ్రామాలు అందరికీ తెలిసినవేనని ఎంపీ రఘురామ కృష్ణంరాజు నియోజకవర్గ ప్రజలకు తీరిన అన్యాయం చేశారని ఎద్దేవా చేశారు విశ్వరూప మాట్లాడుతూ ఒకేసారి లక్షన్నర ఉద్యోగాలు ఇచ్చిన ఘనత జగన్ దే అన్నారు ఆయనకు మద్దతుగా నిలిస్తే సంక్షేమ రథం రాష్ట్రంలో ముందుకు కదులుతుందన్నారు మేకా శేషుబాబు చెల్లె ం ఆనంద ప్రకాష్ వీరన్న గూడూరు ఉమాబాల కుమార దత్తాత్రేయ వర్మ ఇన్చార్జి గుడాల గోపి తదితరులు మాట్లాడారు

## సాధారణ ఎన్నికల ప్రక్రియ వివిధ అంశాలపై పరిశీలన కలెక్టర్ ఎస్ పి జెసి పర్యవేక్షణ

నరసాపురం:ప్రభాతవార్త : రానున్న సాధారణ ఎన్నికలు సందర్భంగా ఎన్నికల సామాగ్రి భద్రపరచుట, డిస్ట్రిబ్యూషన్ సెంటరు, శిక్షణ తరగతులు నిర్వహణకు వై యన్ కళాశాలలో అనువైన గదులను పరిశీలించిన జిల్లా కలెక్టరు పి ప్రశాంతి. బుధవారం నరసాపురం పురపాలక సంఘం పరిధిలో స్థానిక వై యన్ కళాశాల పిజి సెంటరు, సెమినారు హాలు, ఆడిటోరియంలను జిల్లా కలెక్టరు పరిశీలించారు. రానున్న సాధారణ ఎన్నికలు సందర్భంగా నరసాపురం నియోజకవర్గానికి సంబంధించి తాత్కాలికంగా ఎన్నికల సామాగ్రి భద్రపరుచుటకు, డిస్ట్రిబ్యూషన్ సెంటరు ఏర్పాటుకు, శిక్షణా తరగతులు నిర్వహణకు అనువైన గదులను జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి, జిల్లా సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు యు.రవి ప్రకాష్, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంలో వై యన్ కళాశాల పిజి సెంటరు, సెమినార్ రూమ్లు, ఆడిటోరి యంలను క్షుణ్ణంగా పరిశీలించి, భద్రత ఏర్పాట్లపై జిల్లా ఎస్పీతో జిల్లా కలెక్టరు చర్చించారు. గదుల లోపల విస్తీర్ణం, విద్యుత్తు, కిటికీలు, చుట్టూ ప్రహరీ గోడ, మెయిన్ గేటు భద్రత, శానిటేషన్, పార్కింగు ప్లేసు తదితర వాటిని జిల్లా కలెక్టరు, జిల్లా యస్ పి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికలు ప్రక్రియ సజావుగా, శాంతియుత వాతావరణంలో జరిగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ఎన్నికలు అనుభవాలు దృష్టిలో పెట్టుకుని ఎక్కడ ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నరసాపురం నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రక్రియ జరిపేందుకు ఇవియంలు, వివి ప్యాడ్స్, తదితర ఎన్నికల సామాగ్రి భద్రపరచుటకు తాత్కాలిక గోడౌన్స్, ఎలక్షను అధికారులకు, సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించుటకు,



పోలింగు సామాగ్రి పంపిణీ తదితర వాటికి నిమిత్తం వై యన్ కలశాలను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఆర్డీవో యం అచ్యుత అంబరీష్, తహాశీల్దారు యస్ యం ఫాజిల్, రెవిన్యూ, సర్వే సిబ్బంది, పోలీసు, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో

### ఆయుర్వేద ఆసుపత్రి కి ఫర్నిచర్ బహూకరణ.

నిడదవోలు నవంబర్ 8 (ప్రభాతవార్త) :రోటరీ క్లబ్ అఫ్ నిడదవోలు అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు ఆధ్వర్యంలో పట్టణం లోని ఆయుర్వేద హాస్పిటల్ కు అవసరమైన ఫర్నిచర్ ను దాతలు అసిస్టెంట్ గవర్నర్ పోలదాసు శ్రీనివాస్ పచ్చిపులుసు శ్రీరామరావు ఆత్కూరి దొరయ్య చేతులామీదుగా హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ కె. శ్రీవిద్య కు అందజేశారు. ఈ కార్యక్రమం లో,కార్యదర్శి గుంటుపల్లి శివకుమార్, కాళ్ళ రాంబాబు, గొన్నాబత్తుల రామారావు, గోపిరెడ్డి శ్రీనివాస్ పొన్నా సుబ్రహ్మణ్యం, ఎం. చిట్టిబాబు, ఇన్నెర్ వీల్ అధ్యక్షురాలు షకీరా బేగం, హాస్పిటల్ సిబ్బంది, పలువురు రొటీరియన్స్ పాల్గొన్నారు.

## 12న డయల్ యువర్ ఆర్టీసీ డిఎం



నిడదవోలు నవంబర్ 8 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రజలు ప్రయాణికులకు మేలైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రజల నుండి ప్రయాణికుల నుండి వివిధ సూచనలు సలహాలు పొందేందుకు ఈనెల 10వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ రామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ప్రయాణికులు 91009 54632 73829 05797 ఈ నెంబర్లకు ఫోన్ చేసి తగిన సూచనలు సలహాలు ఇవ్వవచ్చునని ఆర్టీసీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## నిత్యాన్నాధానానికి విరాళం



భీమవరం నవంబర్ 8 ప్రభాతవార్త : బుధవారం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి నిత్యాన్నదానంకు భీమవరం గొల్లవానితిప్పకు చెందిన రాయుడు శ్రీరామమూర్తిలక్ష రూపాయలు విరాళంగా అందచేసారు.వీరికి ఆలయ ముఖ్యఅర్చకులుమద్దిరాలరమణశర్మ పూజలు నిర్వహిచారు . ఆలయ సహాయకమిషనరు, కార్యనిర్వాహనాధికారి యర్రంశెట్టి భద్రాజీ అమ్మవారి ఫోటో ప్రసాదాలు అందించారు.

## వెటర్నరీ సిబ్బందిని నూజివీడు సబ్ డివిజన్‌లో కలపవద్దు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : కొయ్యలగూడెం మండలంలోని వెటర్నరీ సిబ్బందిని నూజివీడు సబ్ డివిజన్‌లో కలపకుండా జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్‌లోనే ఉంచాలని కోరుతూ బుధవారం పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజుకు దుద్దుకూరులో ఆయన కార్యాలయంలో వెటర్నరీ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. గతంలో కొయ్యలగూడెం మండలం జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్‌లో ఉ ఒడేదని, అదే విధంగా ఈ సబ్ డివిజన్‌లోనే ఉంచే విధంగా చూడాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే బాలరాజు తాను సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్య పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కొయ్యలగూడెం మండలం వెటర్నరీ సిబ్బంది అంతా ఎమ్మెల్యే బాలరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ ఎఫ్ ఐ బందు విజయవంతం

అత్తిలి – నవంబర్ 8( ప్రభాత వార్త ):ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తణుకు టౌన్,ఉంద్రాజవరం, పెరవలి మండలంలోని బంద్ ప్రశాంతంగా విజయవంతం అయ్యిందని కార్యదర్శి ఎస్.కార్తీక్ తెలిపారు. కార్తీక్ మాట్లాడుతూ, దేశ ప్రజలకు గర్వకారమైన నవరత్న సంస్థల్లో విశాఖ ఉక్కు కర్మాగారం కీలకమైందని దాని స్థాపనకై 32 మంది విద్యార్థులు ప్రాణ త్యాగాలు చేశారని, 23 వేల మంది రైతులు 22 వేల ఎకరాల భూములను ప్రభుత్వానికి విశాఖ ఉక్కు కర్మాగారం కోసం అప్పగించారని.హొ అటువంటి ఉమ్మడి తెలుగు రాష్ట్ర ప్రజల ఆత్మగౌరమైన రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం ప్రవేటు రంగా సంస్థలకు అమ్మి వేయడానికి ముందుకు రావడం అత్యంత ఘోరమైన చర్యని ఇది ప్రభుత్వ నిర్వాహన వైఫల్యానికి సూచికని వెల్లడించారు. కడప జిల్లాలోని జమ్మలమడుగు మండలం చినిమిటి చింతల వద్ద బ్రాహ్మణ ఉక్కు పరిశ్రమ నిర్మిస్తామనిహొ 10,760 ఎకరాల భూమిని తక్కువ ధరకు కొనుగోలు చేసి రెండు సంవత్సరాల్లో నిర్మిస్తామని ఆనాటి ముఖ్యమంత్రి డాక్టర్. వై.యస్. రాజశేఖర్ రెడ్డి 2007 జూన్ 10 శంకుస్థాపన చేసిన 16 సంవత్సరాలలో ముగ్గురు ముఖ్యమంత్రులు మూడు శంకుస్థాపనలు, నాలుగు పునాదిరాళ్లు వేసిన కనీసం 300 కోట్లు కూడా ఆ ఉక్కు పరిశ్రమ నిర్మాణం కోసం కేటాయించకపోగా ఆంధ్రప్రదేశ్ విభజన హక్కు చట్టాలలో ఈ పరిశ్రమలు నిర్మిస్తామని ఆనాడు 2013లో తీసుకున్న ఈ నిర్ణయాలు ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంపై ఎందుకు ప్రభుత్వం నోరు విప్పట్లేదని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రభుత్వ రంగ పరిశ్రమల వల్ల ఎంతోమంది యువతకు, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని కానీ అటువంటి ప్రభుత్వ రంగ సంస్థలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మక్కువ చూపకపోవడం దురదృష్టకరం అన్నారు. విద్యార్థులు నిరుద్యోగ యువత గోడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసే లాగా చేయడం కోసం విద్యార్థి–యువజన సంఘాల ఆధ్వర్యంలో కే.జీ టు పీ.జీ విద్యాసంస్థల బంద్ కార్యక్రమాన్ని విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, యువకులు, పట్టణ పౌరులందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేసారాని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గణేష్,జాయింట్ సెక్రటరీ అశోక్, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం



పెనుమంట్ర, నవంబర్–08, ప్రభాతవార్త: పెనుమంట్ర ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడి కార్యకర్త మరియు సహాయకుల పోస్టులు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఓ అంగర కృష్ణకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ప్రకారం ఆచంట మండలం వంకటాల చెరువు (అంగన్వాడి కార్యకర్త–బిసి–బి), సహాయకు రాళ్లు సంబంధించి మాముడూరు బొక్కవారిపాలెం–బిసి–డి, ములపర్రు–3 బీసీ–ఏ, సిద్ధాంతం–08–ఓపెన్, ములపర్రు గరువు–04–ఎస్సీ, ఆచంట స్టువర్టుపురం–ఓసి ఈడబ్ల్యూఎస్, మహిళా మండలి ఆచంట వేమవరం–బీసీ ఈ ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులుఈనెల 16వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు శిశు అభివృద్ధి పథక అధికారిని, సమగ్ర శిశు అభివృద్ధి సేవ పథకము, పెనుమంట్ర కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కార్యాలయం ను సంప్రదించాలని సిడిపిఓ కృష్ణకుమారి తెలిపారు.

## ఈనెల 10వ తేదీన ఉండి లో ధన్వంతరి జయంతి!

ఉండి నవంబర్ 8: ప్రభాత వార్త .ఉండి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన ఉదయం ధన్వంతరి జయంతి ఉత్సవాల ఘనంగా నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మల్లు వలస అప్పారావు, దుర్గారావు తెలిపారు. బుధవారం ఉండిలో జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయించినట్లు తెలిపారు. నాయి బ్రాహ్మణ కుల దైవం ఆయుర్వేద వైద్య మూల పురుషులు ధన్వంతరి మహర్షి జయంతి ఉత్సవాల్లో ప్రతి నాయి బ్రాహ్మణుడు పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మల్లువలస వీర వెంకట సత్యనారాయణ, మల్లువలస రవీంద్రనాథ్(రవి) ముత్యాలపల్లి రాంబాబు, హరికృష్ణ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు జగన్ తీరని అన్యాయం

### - పాలకొల్లు ఎమ్మెల్యే రామానాయుడు



ప్రభాతవార్త పాలకొల్లు : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న సామాజిక సాధికారిక యాత్ర వట్టి బూటకం అని పాల్గొని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు .ఎస్సీ, బీసీ ఎస్టీ మైనార్టీ బడుగు వర్గాల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక 27 దళిత స్కీములు రద్దు చేయలేదని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10% పదవులను జగన్ కట్ చేయలేదా అని అడిగానరు. అనేక పథకాలకు అంబేద్కర్ పేరు పెడితే అవి తీసివేసి జగన్ తన పేరు పెట్టుకోవడం సిగ్గుచేటు అన్నారు ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ పాలకొల్లు టిడిపి నాయకులు ఈ ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు

## ఏలూరు నగరపాలక సంస్థ

ఆర్.ఓ.సి.నెం.4041/2012/ఎ1 తేది : 04.11.2023

### బహిరంగ వేలము నోటీసు

ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో గల ఈ దిగువ ఉదహరించిన వివిధ మున్సిపల్ కాంప్లెక్స్‌లోని ఖాళీగా ఉన్న షాపు రూములు బహిరంగ వేలము ద్వారా కేటాయించుటకు గాను ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 56, తేది.05.02.2011 మరియు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 198, తేది.08.05.2012 నందలి నిబంధనలు మరియు పశ్చిమగోదావరి జిల్లా గెజిట్ సప్లిమెంట్ సంఖ్య 76, తేది. 23.08.2014 ప్రకారము ఆదివారపుపేట, లావేటి అప్పలస్వామి మార్కెట్, మెయిన్ ఫిష్ మార్కెట్ షాపులను గుడ్‌విల్ పద్ధతిపై కేటాయించుటకు మరియు బాపూజీ కాంప్లెక్స్, కందుల సూర్యం GF & FF కాంప్లెక్స్ , పాండురంగా కాంప్లెక్స్ "B" బ్లాక్, క్యాటిల్ డిపో మొదటి అంతస్థు, వంగాయగూడెం చేపలచెట్టు, ఆనంద్‌కుమార్ కాంప్లెక్స్, చోడిదిబ్బ, గజ్జలవారి చెరువు ప్రక్కన షాపు మరియు న్యూ ఫిష్ మార్కెట్ నందలి షాపులను అద్దె మొత్తముపై కేటాయించుటకుగాను తేది.16.11.2023 గురువారము ఉదయం గం.11.00 నుండి ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయము ఆవరణ యందు బహిరంగ వేలము నిర్వహించుటకు నోటీసు జారీ చేయడమైనది.

**గుడ్‌విల్ పద్ధతిపై షాపులను కేటాయించుటకు :**

| వ.నెం. | వివరము | షాపు నెంబర్లు | మొత్తము షాపులు | గుడ్‌విల్ | సాల్వెన్సీ |
|---|---|---|---|---|---|
| 1 | ఆదివారపుపేట మార్కెట్ కాంప్లెక్స్ | 1,3,4,5,9,10,12,13,14, 15,17,18 (General), 2,16 (SC), 6 (PHC), 8 (ST), | 16 | రూ. 25,000/- | రూ.1,00,000/- |
| 2 | లావేటి అప్పలస్వామి మార్కెట్ కాంప్లెక్స్ | 1,3,4,5,9,10,11,12,13, 21(General), 2,7(SC),6 (PHC), 8(ST) | 14 | రూ. 25,000/- | రూ.1,00,000/- |
| 3 | మెయిన్ ఫిష్ మార్కెట్ | 76 (General), 87(SC) | 2 | రూ. 1,45,000/- | రూ.1,50,000/- |
| | | | | రూ. 1,00,000/- | రూ.1,00,000/- |

**అద్దె ప్రాతిపదికపై షాపులను కేటాయించుటకు :**

| వ.నెం. | వివరము | షాపు నెంబర్లు | మొత్తము షాపులు | డిపాజిట్ మొత్తము | సాల్వెన్సీ |
|---|---|---|---|---|---|
| 1 | వంగాయగూడెం చేపలచెట్టు మార్కెట్ | 1,3,4,9,10(General), 2(SC), 8(ST), 6(PHC), | 16 | నగరపాలక సంస్థ వారు షాపుల వారీగా నిర్ణయించిన సాంవత్సరిక అద్దెపై 10 శాతము ధరావతుగా చెల్లించవలెను. | రూ. 1,00,000/- |
| 2 | బాపూజీ కాంప్లెక్స్ | 1,3 (SC) | 14 | | |
| 3 | కందుల సూర్యం కాంప్లెక్స్ మొదటి అంతస్థు | 8 (ST) | 2 | | |
| 4 | కందుల సూర్యం కాంప్లెక్స్ క్రింది అంతస్థు | 9 | 1 | | |
| 5 | పాండురంగ కాంప్లెక్స్ 'బి' బ్లాక్ | 15 (General) | 1 | | |
| 6 | క్యాటిల్ డిపో మొదటి అంతస్థు | 1,3,4,5 (General) 2,7 (SC), 8 (ST), 6 (PHC) | 8 | | |
| 7 | ఆనంద్‌కుమార్ కాంప్లెక్స్ | 8 (General) | 1 | | |
| 8 | చోడిదిబ్బ | 1,3 (General) | 2 | | |
| 9 | గజ్జలవారి చెరువు ప్రక్కన | 2 (SC) | 1 | | |
| 10 | న్యూ ఫిష్ మార్కెట్ | 4,5,9,19,20,34, 35,55,56,57 | 10 | | |
| | | మొత్తం షాపులు | 67 | | |

ఇతర వివరములకు ఆఫీసు పని వేళలలో అడిగి తెలుసుకొనగలరు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 7013187783, 9849907144, 9492974794.

**కమీషనర్,** నగరపాలక సంస్థ, ఏలూరు


వార్త

విలేకరులు కావలెను

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...
ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...
భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


## 10న డయల్ యువర్ డీఎం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపోలో ఈ నెల 10వ తేది ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని డీఎం గంగాధరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం, పరిసర ప్రాంత ప్రజలు తమ ప్రయాణ సంబంధ సమస్యలు, బస్టాండ్‌లో ఏర్పాటు చేయవలసిన సదుపాయాలు, సమస్యలపై సలహాలను ఫోన్ ద్వారా తెలియపర్చాలని ఆయన కోరారు. ఫోన్ నెంబరు.9959225489కు ఫోన్ చేయాలన్నారు.

## జంగారెడ్డిగూడెంలో రేషన్ బియ్యం పట్టివేత



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని పేరంపేట రోడ్డులో మారుతీ నగర్‌కు చెందిన అత్యం రూప నాగ వెంకటసత్యనారాయణ గుప్తా ఇంటి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 432 కిలోల రేషన్ బియ్యాన్ని బుధవారం సీజ్ చేసినట్లు సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దార్ వైవీ.లక్ష్మీకుమారి విలేఖర్లకు తెలిపారు. గుప్తాపై నిత్యావసర వస్తువుల చట్టం సెక్షన్ 6ఎ, 7(1) ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆమె వెంట జంగారెడ్డిగూడెం వీఆర్వో ఎస్.శ్రీరాములు ఉన్నారు.

## విద్యాసంస్థల బంద్ జయప్రదం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో పీడీఎస్‌యు, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్, విద్యార్థి యువజన సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం విద్యాసంస్థల బంద్ సంపూర్ణంగా జరిగింది. ఈసందర్భంగా పీడీఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు బి.వినోద్, పీవైఎల్ డివిజన్ సహాయ కార్యదర్శి టి.బాబూరావు, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ సీహెచ్.సురేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు వినోద్‌లు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

## స్వామివార్ల ఆలయాల్లో భద్రాద్రి రామయ్య కళ్యాణ మహోత్సవాలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం అయ్యప్ప క్షేత్రంలో ఈ నెల 14, 15వ తేదిల్లో జరిగే భద్రాద్రి రామయ్య కళ్యాణ మహోత్సవాల కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భద్రాచలం రామాలయ అర్చకులు రామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 14, 15వ తేదిల్లో జరిగే భద్రాద్రి రామయ్య కళ్యాణ మహోత్సవాలకు భక్తులు తరలిరావాలని కోరారు. 14న జంగారెడ్డిగూడెంలో భద్రాద్రి రామయ్య రథోత్సవం ప్రారంభమవుతుందన్నారు. పురవీధుల గుండా రథోత్సవం గుర్వాయిగూడెంలో పర్యటిస్తూ అయ్యప్ప క్షేత్రానికి చేరుకుంటుందన్నారు. 15న ఉదయం 9 గంటలకు గర్వాయిగూడెం అయ్యప్పస్వామివారి దేవస్థానంలో సీతారాముల వారి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. అయ్యప్పస్వామి ఆలయ శాశ్వత కమిటి చైర్మన్ కీసరి రామిరెడ్డి, అయ్యప్ప చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ తమ్మన వెంకటేశ్వరరావు, కోశాధికారి గొంట్ల వెంకటేశ్వరరావు, గంగు జగన్మోహన్‌రెడ్డి, కొల్లేపర కృష్ణారావు, పోలు మాల్యాద్రిరెడ్డి, బాకి శ్రీనివాసరెడ్డి, కృష్ణారావు, కూనా పార్వతి, ఈమని శశికుమార్, రాజాన సత్యనారాయణ (పండు), చిన్ని రామసత్యనారాయణ (సీహెచ్ఆర్), దల్లి చంద్రశేఖర్‌రెడ్డి, దల్లి రామాంజనేయరెడ్డి, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఇతర రాష్ట్రాలకు వలసపోతున్న యువత

నిడమర్రు, నవంబరు 8, ప్రభాతవార్త : రాష్ట్రంలో చదువుకున్న యువత ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాలకు వలసపోతున్నారని జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు విమర్శించారు. గణపవరం మండలం జల్లికొమ్మర గ్రామంలో జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మరాజు ప్రతీ ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామంటూ నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. యువతకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తొలుత గ్రామంలో ఇంటింటికి తిరిగి జనసేన ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఐటీ వింగ్ కోఆర్డినేటర్ అయితం ప్రసాద్, గ్రామ జనసేన అధ్యక్షుడు మద్దాల మహంకాళి, చిన్నం ఆనంద్, చిన్నం సంజు, మద్దాల సురేష్, జక్కంపూడి నాగు, పవన్, రాజు, సాయి పవన్, చంద్రయ్య, రామారావు, మద్దాల చంద్రరావు, శ్రీను, చిలక కిట్టయ్య, మద్దాల చిరంజీవి,అనుమోలు రాంబాబు, కవల సత్యనారాయణ, బుద్దాల వెంకటరత్నం, తోట శ్రీను, తానేటి జోగేశ్వరరావు, తోట పవన్, సూర్యచంద్ర, కొత్తపల్లి చంటి, కొండవీటి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## భవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి



ఉండి:నవంబరు 08, ప్రభాత వార్త : రానున్న సాధారణ ఎన్నికల సామాగ్రి భద్రపరచుట, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, శిక్షణ తరగతులు నిర్వహణకు అనువైన భవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఉండి వ్యవసాయ మార్కెటు కమిటీ భవనం, గోడౌన్స్ ను ఉండి నియోజకవర్గానికి సంబంధించి తాత్కాలికంగా ఎన్నికల సామాగ్రి భద్రపరుచుటకు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటుకు, శిక్షణా తరగతులు నిర్వహణకు అనువైన గోడౌన్ గదులను జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు.రవి ప్రకాష్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ మార్కెటు కార్యాలయం భవనం, ఖాళీ స్థలం , గోడౌన్స్ సంబంధించిన మ్యాపులను క్షుణ్ణంగా పరిశీలించి, భద్రత ఏర్పాట్లపై జిల్లా ఎస్పీతో చర్చించారు. గోడౌన్స్ షట్టర్లు, లోపల విస్తీర్ణం, విద్యుత్తు, కిటికీలు, చుట్టూ ప్రహరీ గోడ, మెయిన్ గేటు భద్రత, శానిటేషన్,పత్రికా ప్రకటన.పార్కింగు ప్లేసు తదితర వాటిని జిల్లా కలెక్టరు, జిల్లా యస్ పి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికలు ప్రక్రియ సజావుగా, శాంతియుత వాతావరణంలో జరిగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ఎన్నికలు అనుభవాలు దృష్టిలో పెట్టుకుని ఎక్కడ ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉండి నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రక్రియ జరిపేందుకు ఇవియంలు, వివి ప్యాడ్స్, తదితర ఎన్నికల సామాగ్రి భద్రపరచుటకు తాత్కాలిక గోడౌన్స్, ఎలక్షను అధికారులకు, సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించుటకు, పోలింగు సామాగ్రి పంపిణీ తదితర వాటికి నిమిత్తం అగ్రికల్చరు మార్కెటు భవనాన్ని పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఆర్డివో కె శ్రీనివాసులు రాజు, తహశీల్దారు ఏడిద శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దారు యస్. వి .యస్. స్వామి నాయుడు, మండల సర్వేయరు రత్నవల్లి, ఏ.యం.సి , సిబ్బంది రెవిన్యూ సిబ్బంది, పోలీసు, తదితరులు పాల్గొన్నారు.

## మద్ది ఆలయంలో కార్తీక మాసోత్సవాలు




జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో కార్తీక మాస మహోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు బుధవారం తెలిపారు. కార్తీక మాసోత్సవాలు ఈ నెల 14 నుంచి డిసెంబరు 12వ తేది వరకు నెల రోజుల పాటు అత్యంత వైభవంగా వివిధ పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వివిధ దీపాలంకరణ, పందిళ్ళు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్తీక మాసంలో వచ్చే ప్రతీసోమవారం స్వామివారికి లక్ష తమలపాకులతో లక్షార్చన, లక్ష తమలపాకుల పూజలు ఉదయం 8గంటల నుంచి జరుగుతాయన్నారు. ప్రతీ బుధవారం వివిధ పుష్పాలతో లక్ష పుష్పార్చనలు జరుగుతాయన్నారు. ఈ నెల 16 నుంచి 23వ తేది వరకు 30వ సంవత్సర సప్తాహ మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. 2 గంటలు శ్రీస్వామివారికి భక్తి గీతాలతో పాటు వివిధ పూజా కార్యక్రమాలు, హెూమాలు దేవాలయ అర్చక స్వాములు, స్థానాచార్యులు, వేద పండితులు, వివిధ దేవాలయాల నుంచి వచ్చే అర్చకులు, పెనుగొండ పరిసర ప్రాంతాల నుంచి వచ్చే అర్చకులు, పురోహితులతో జరుగుతాయన్నారు. సప్తాహహవోత్సవాలు సందర్భంగా ఈ నెల 22న శ్రీవేంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవాలు వైభవంగా జరుగుతాయన్నారు. ఆ రోజు సాయంత్రం 5 గంటల నుంచి వివిధ మేళతాళాలతో గుర్వాయిగూడెం, చక్రదేవరపల్లి, కొంగువారిగూడెం గ్రామాల్లో ఘనంగా గ్రామోత్సవం జరుగుతుందన్నారు. ప్రతీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సువర్చలా సమేత హనుమద్ కళ్యాణం జరుగుతుందన్నారు. డిసెంబరు 10న శ్రీస్వామివారి పుష్కరిణిలో తెప్పోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్తీక మాస మహోత్సవాల్లో జరిగే వివిధ పూజా కార్యక్రమాలు, గ్రామోత్సవం, తెప్పోత్సవం వంటి కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. భక్తులు స్వామివారి ప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని స్వీకరించాలని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు భక్తులను కోరారు.

## స్వమిత్వ సర్వే ప్రక్రియ పారధర్శికంగా పూర్తిచేయాలి :జె సి ఎస్ రామ్ సుందర్



భీమవరం నవంబర్ 8 ప్రభాతవార్త :స్వమిత్వ సర్వే ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చెయ్యాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్ రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో స్వమిత్వ సర్వే మూడో విడత సర్వే ప్రక్రియపై 24 గ్రామాలకు సంబంధించి సచివాలయం కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, మండల యుపిఆర్డీలకు బుధవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వమిత్వ సర్వే ప్రక్రియను స్నేహపూరిత వాతావరణం లో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరికీ నోటీసులు జారీ చేసి వారి సమక్షంలోనే సర్వే చేయాలన్నారు. అనుమానాలకు, వివాదాలకు తావులేకుండా ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఏక్కడ ఏటు వంటి ఫిర్యాదు రాకుండా అధికారులు, సిబ్బంది కలిసికట్టుగా పని చేయాలన్నారు. గ్రామకంఠం సర్వేల పై అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని జిల్లా జాయింట్ కలెక్టరు హెచ్చరించారు. ప్రభుత్వ భూములు, గ్రామ కంఠం భూములు సర్వే చేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆస్తి అనుభవిస్తున్న వారికి యాజమాన్య హక్కు పత్రాలు అందచేయాలని తెలిపారు. స్వమిత్వలో ప్రభుత్వ భూములు, ప్రైవేటు ఇల్లు స్థలాలు పక్కాగా సర్వే చేయాలని అన్నారు. రహదారులు, డ్రైనేజీలు, ప్రభుత్వ, ప్రవేటు స్థలాలు, భవనాలు అన్ని ఖచ్చితమైన ఆధారంతో సర్వే జరపాలని అన్నారు. ప్రైవేటు స్థలాలు సర్వే అనంతరం యజమానులకు యాజమాన్య హక్కు పత్రాలు సకాలంలో అందించాలన్నారు. ఈ ప్రక్రియలో ఎక్కడ తప్పులు జరగడానికి ఆస్కారం ఇవ్వకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈ సర్వే ప్రక్రియలో ఇంటి, స్థల యజమానులతో సిబ్బంది స్నేహపూరిత వాతావరణంలో మెలగాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి జివికె మల్లిఖార్జునరావు, జిల్లా సర్వే అధికారులు కె.జాషువా, ఇవోపియార్డి లు, గ్రామ సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాతృమూర్తి జ్ఞాపకార్థం..! పాఠశాలకు రెండు లక్షలు విరాళం



పెనుమంట్ర, నవంబర్–08, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు బసంతి దేవి జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఉపాధ్యాయులుగా పనిచేసి పదవి విరమణ చెందిన రాజేశ్వరి ఇటీవల మరణించారు. ఆమె జాపకార్థం తన కుమారుడు బెంగుళూరు లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్న నందివాడ శివకుమార్ వాళ్ళ తల్లి పనిచేసిన బసంతి దేవి జిల్లా పరిషత్ హైస్కూల్ కు రూ. 2.00 లక్షలు డిపాజిట్ చేసి తన తల్లి పట్ల ఉన్న మమకారాన్ని చాటుకున్నారు. ప్రతీ సంవత్సరం ఈ డిపాజిట్ పై వచ్చే వడ్డీని ప్రతిభావంతులైన విద్యార్థులు కు బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. తాను చదివిన పాఠశాలకు: అంతే కాకుండా ఇంతకు ముందు నందివాడ శివకుమార్ చదువుకున్న మార్టేరు శ్రీ వేణు గోపాల ఉన్నత పాఠశాలకు కూడా మరో రూ. 2.00 లక్షలు డిపాజిట్ చేసి ఆ పాఠశాల పూర్వ విద్యార్థిగా తన అభిమానాన్ని చాటుకున్నాడు. అంతే కాకుండా ఈ సంవత్సరం తన తల్లి జ్ఞాపకార్థం స్కూల్ విద్యార్థులు అందరికీ అట్టలు, పెన్నులు ఇవ్వడం జరిగింది. క్రిందటి సంవత్సరం పదవ తరగతి మొదటి స్థానం సంపాదించిన విద్యార్థిని కి రూ. 5000/- రూపాయలు ఇవ్వడం జరిగింది. శివ కుమార్ కి పూర్వపు విద్యార్థులు, హైస్కూల్ సిబ్బంది పలువురు అభినందిచారు.

## మావుళ్ళమ్మను దర్శించుకున్న మంత్రి రజని



భీమవరం నవంబర్ 8 ప్రభాతవార్త : రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి విడుదల రజని బుధవారం భీమవరం ఇలవేల్పు శ్రీ మావుల్లమ్మవారిని దర్శించుకున్నారు. మంత్రి రజనికి ఆలయ పాలకమండలి,కార్యనిర్వాహ నాదికారి( ఎ సి )యర్రంశెట్టి భద్రాజీ, అర్చక బృందం పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయ సాంప్రదాయ ప్రకారం పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఎ సి భద్రాజీ మంత్రి రజనికి అమ్మవారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందించారు.

# తెదేపా పథకాలకు విశేష స్పందన



భీమవరం నవంబర్ 8 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిష్యత్తుకు గ్యారెంటీ లబ్ధిదారుల నమోదు కార్యక్రమం భీమవరం పట్టణం నరసయ్యఅగ్రహారం 4 వార్డులో పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న భీమవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్నామని టిడిపి అధినేత చంద్రబాబు మహానాడులో ప్రకటించిన మినీమేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలకు స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్న రానున్న ఎన్నికలలో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయంమన్నారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జీలు బాధ్యతయుతంగా భవిష్యత్తుకు గ్యారెంటీ లబ్ధిదారుల నమోదును ఆన్లైన్లో పొందుపరుస్తూ వారికి సర్టిఫికెట్లను అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరి సుబ్బారావు మైలాబత్తుల ఐజాక్ బాబు క్లస్టర్ ఇన్చార్జిలు మెరగాని నారాయణమ్మ పాలా శ్రీరామదాసు మెంటే గోపి పామర్తి వెంకటరామయ్య ఎద్దు యేసుపాదం ఎండి నౌషాద్ భూపతిరాజు బుజ్జిరాజు యూనిట్ ఇన్చార్జీలు మాదాసు కనకదుర్గ సయ్యద్ నసీమబేగం ఎండి షబీనా గంధం రాధ గంటా త్రిమూర్తులు మద్దుల రాము మాంతి గణపతి చల్లబోయిన గోవింద్ లంకి చిన్ని విజ్జురోతు రాఘవులు బూత్ ఇన్చార్జిలు విన్నకోట వినాయక్ ఐఏఎస్ యాదవ్ బొక్క శ్రీనివాస్ వజ్జిపర్తి గురుమూర్తి చించినాడ శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మందపల్లి లక్ష్మయ్యకు నివాళులర్పించిన కళాకారులు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : కాసరి నరసిరెడ్డి అండ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు, ప్రజాగాయకుడైన స్వర్గీయ మందపల్లి లక్ష్మయ్యకు బుధవారం ట్రస్ట్ సభ్యులు ఘన నివాళులిర్పంచారు. ట్రస్ట్ అధ్యక్షుడు కాసర నర్సిరెడ్డి అధ్యక్షతన జంగారెడ్డిగూడెంలో సంతాప సభ జరిగింది. లక్ష్మయ్య నటుడిగా, బుర్ర కథ కళాకారుడిగా ఎంతో పేరు తెచ్చుకున్నారని, కొందరు కళాకారులను తీర్చిదిద్ది ప్రోత్సహించారని, కార్మిక నాయకుడిగా కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపి జన్మసార్థకం చేసుకున్నారని అధ్యక్షుడు నరిసిరెడ్డి నివాళులర్పించారు. ఈ సమావేశంలో కార్యదర్శి తిప్పాభట్ల రామకృష్ణ, ఉపాధ్యక్షుడు ఎండి. మౌలానా, మల్లవరపు సత్యనారాయణ తదితరులు ప్రసంగిస్తూ లక్ష్మయ్యకు నివాళులర్పించారు.

# గడపగడపకు విజయవంతం ఎమ్మెల్యే బాలరాజు



టి.నర్సాపురం, నవంబర్–08, ప్రభాతవార్త: 200 రోజులు గడపగడపకు మన ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా పోలవరం నియోజకవర్గం లో టి.నరసాపురం ప్రధాన సెంటర్లో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ముందుగా బొర్రంపాలెం నుంచి టీ నర్సాపురం వరకు మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. టి నర్సాపురంలో జరిగిన సభలో శాసనసభ్యులు తెల్లం బాలరాజు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు మళ్లీ గెలిపిస్తాయని అన్నారు. అనేక అభివృద్ధి పథకాలను పార్టీల కతీతంగా పేదలకు ఇవ్వటం జరిగింది అన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయం మనదే నన్నారు. ప్రతి ఒక్క పేదవాడి గుండె చప్పుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. అలాగే ప్రతి ఒక్క సమస్యను తన సమస్యగా భావించే ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి పరిపాలించే ఒక వినూత్నమైన నాయకుడు చెప్పాడంటే చేస్తాడు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సామంతపూడి సూరిబాబు, దేవరపల్లి ముత్తయ్య, కాల్నిడి సుబ్బారావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పలు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎంపీటీసీలు నియోజకవర్గ డైరెక్టర్లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న సీఎం జగన్

## ఎమ్మెల్యేలు దూలం, పుప్పాల వెల్లడి



ప్రభాతవార్త–ఏలూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమమే ధ్యేయంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబులు అన్నారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలతో పాటు చేసిన అభివృద్ధిని వివరించడానికి నేటి నుండి ప్రజల్లోకి వెళ్లి వారి ఫీడ్బ్యాక్ ను తీసుకోవడం జరుగుతుందని వివరించారు. వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంతో ప్రజల ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. బుధవారం ఏలూరులోని వైకాపా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధికి ప్రస్తుత నాలుగున్నర సంవత్సరాల వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధికి చాలా వ్యత్యాసం ఉందని వివరించారు. చంద్రబాబు హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి విషయంలో దేశంలోనే అధమ స్థానంలో నిలవగా సీఎం జగన్ నాలుగున్నర ఏళ్ల పాలనలో ఏపీ అన్ని రంగాల్లో టాప్ టెన్ స్థానాల్లో నిలిచాయన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది మౌలిక సదుపాయాలు కల్పించేందుకు 11700 కోట్లు వెచ్చించి నాడు–నేడు కార్యక్రమాలు ద్వారా విద్యారంగ అభివృద్ధికి ఎనలేని కృషిచేసి ప్రభుత్వ పాఠశాల స్థాయిని పెంపుదల చేశారని కొనియాడారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో నిలిపిందన్నారు. 2019 వరకు చంద్రబాబు హయాంలో ఏపీ వృద్ధిరేటు 22వ స్థానంలో ఉండగా నాలుగేళ్ల జగన్ పాలనలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అదేవిధంగా తలసరి ఆదాయంలో ఏపీ గతంలో 17వ స్థానంలో ఉండగా ప్రస్తుతం 9వ స్థానానికి చేరుకుందన్నారు. టిడిపి హయాంలో 34 వేల ఉద్యోగాలు ఇస్తే వైసిపి ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో 4 లక్షల 93 వేల ఉద్యోగాలను ఇచ్చామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమల వృద్ధిరేటు దేశంలో ఆంధ్రప్రదేశ్ స్థానం 22 లో ఉండగా ప్రస్తుత వైసిపియాంలో పరిశ్రమల వృద్ధిరేటు 3వ స్థానానికి చేరుకుందన్నారు. వ్యవసాయ రంగాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడంతో పాటు రైతులకు తోడుగా నిలిచిందన్నారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 17 వైద్య కళాశాలలను నిర్మిస్తున్న ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 5 వైద్య కళాశాలలు ప్రారంభించగా మరో 12 కళాశాలలు నిర్మాణ దశలో ఉన్నాయని వివరించారు. ప్రారంభమైన వైద్య కళాశాలల్లో మొదటి సంవత్సర విద్యా బోధన తరగతులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ రాష్ట్రవ్యాప్తంగా 10 వేల విలేజ్ క్లినిక్ లు ఏర్పాటు చేయడంతో పాటు గత రెండు నెలల కాలంగా గ్రామ గ్రామాన ఆరోగ్య సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ ని ఆదర్శంగా నిలిపారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుదీర్ఘ తీర ప్రాంతం ఉందని ఈ నేపథ్యంలో ఏపీలో ఎగుమతులు, దిగుమతులకు వీలుగా 4 ఒడరేవుల నిర్మించడంతో పాటు 10 ఫిషింగ్ హార్బర్లను వైకాపా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వివరించారు. ఎం ఎస్ ఎం ఈ ఒప్పందాల్లో భాగంగా రాబోయే కాలంలో ఏపీలో ఏర్పాటు అయ్యే పరిశ్రమల ద్వారా 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసేందుకు ప్రభుత్వ చర్యలు తీసుకుందని చెప్పారు. విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పుల కోసం 60 వేల కోట్ల రూపాయలు కేటాయించి వివిధ పథకాలు అమలు చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలను సీఎం జగన్ బలోపేతం చేశారని కొనియాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కులమతాలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళల ఆర్థిక పరిపుష్టే ధ్యేయంగా ఇప్పటివరకు 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు అందించడంతో పాటు 5 లక్షల ఇళ్ళను సామూహిక గృహప్రవేశాలు చేశామన్నారు. ప్రజల యోగక్షేమాలతో పాటు ప్రజా అవసరాలను తీర్చుతూ సంక్షేమ పాలన అందిస్తున్న ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, ప్రజలకు అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వారికి వివరించడంతో పాటు చైతన్యవంతులు చేసి రాబోయే ఎన్నికల్లో ఏలూరు ఎంపీ స్థానంతో పాటు ఏడు అసెంబ్లీ స్థానాలను గెలుపొందే విధంగా ఎమ్మెల్యేలంతా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని చెప్పారు.

# 11న నరేంద్ర మోడీ సభకు తరలి రండి



చాట్రాయి, నవంబర్ 8, ప్రభాతవార్త : ఏబిసిడి వర్గీకరణ చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంగీకారం తెలిపినందున ఎమ్మార్పీఎస్ అధినేత మహాజన సోషలిస్ట్ పార్టీ నేత మందా కృష్ణ మాదిగ పిలుపుమేరకు హైదరాబాదులో ఈనెల 11న పేరేడ్స్ గ్రౌండ్స్ జరిగే బహిరంగ సభకు మాదిగ సోదరులంతా తరలిరావాలని నూజివీడు నియోజకవర్గం మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకుడు కంకట వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చాట్రాయిలో కరపత్రాలు పంపిణీ చేస్తూ మోడీ సభ విజయవంతం అయ్యేవిధంగా మాదిగ సోదరులు తరలిరావాలని అప్పుడే ఎస్సీ వర్గీకరణ సులభం అవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి స్వయంగా హామీ ఇచ్చారని హామీ నిలబెట్టుకునేందుకు మన స్వరాన్ని ఆయన వినిపించాలని పిలుపునిచ్చారు. లక్షలాదిమంది మాదిగ సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సన్నద్ధం కావాలని నియోజకవర్గంలో అన్ని మండలాల్లో అన్ని గ్రామాల్లో పర్యటించి ప్రజలకు వివరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ మండల కన్వీనర్ మొలుగుమాటి రవిరామ్ మాదిగతదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం

భీమవరం నవంబర్ 8 ప్రభాతవార్త : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైయివేటికరణ వ్యతిరేకిస్తూ , కడప లో ఉక్కు కర్మాగారం నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ ప్రింట్ ఎస్సీ ఏఐవైఎఫ్ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బుదవారం జరిగిన కేజీ టు పీజీ విద్యా సంస్థల బంద్ జిల్లాలో జయప్రదమైదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.వాసు అన్నారు. ఈ మేరకు భీమవరం లో విద్యార్ధి,యువజన సంఘాల నాయకులు సంయుక్తంగా పలు ప్రభుత్వ , ప్రైయివేట్ విద్యా సంస్థలను మూయించివేసారు. ప్రకాశం చౌక్ వద్ద నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.వాసు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో విద్యార్థులు యువకులు కార్మికులు మేధావులు పోరాట ఫలితంగా ఏర్పడింది విశాఖ ఉక్కు కర్మాగారం. ఈ పోరాటంలో విద్యార్థులతో సహా 32 మంది ప్రాణ త్యాగాల తో పునాది పోసుకుంది స్టీల్ ప్లాంట్. అంతా ఘన చరిత్ర కలిగి,లాభాల్లో ఉన్న స్టీల్ ప్లాంట్ ను నష్టాల్లో ఉందంటూ ప్రైవేటు చేసి కార్పొరేట్లకు అప్పచెప్పడం దుర్మార్గమని అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ కి సొంత గనులు కేటాయిస్తే ఇంకా మంచి లాభాలు సాధిస్తూ దేశ ఆర్థిక అభివృద్ధిలో ఒక మంచి పాత్ర పోషిస్తుంది అన్నారు.

# అసమానతలు లేని అభివృద్ధి కోసమే ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర



పెనుమంట్ర, నవంబర్–08, ప్రభాతవార్త: అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం చేపట్టిన ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర రెండో రోజు జిల్లాలో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో సాగింది న రసాపురం నుంచి బుధవారం ప్రారంభమైన ఈ బస్సు యాత్ర పాలకొల్లు మీదుగా మార్టేరు చేరుకఉంది. ఈ యాత్రకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.లోకనాథం, మంతెన సీతారాం నాయకత్వం వహిస్తుండగా రాష్ట్ర నాయకులు ఎవి.నాగేశ్వరరావు, హరిబాబు, ఆర్.శ్రీనివాస రావు, కె.ధనలక్ష్మి, ఆంధ్ర మాల్యాద్రి పాల్గొన్నారు. పాలకొల్లు గాంధీబొమ్మ సెంటర్ వద్ద రాజ్యాంగ , మార్టేరులో జరిగిన సభకఉ సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్ అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సహజ వనరులు ప్రజల హక్కు: ప్రకృతి నుంచి లభించిన సహజ వనరులు ప్రజల హక్కు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం అన్నారు. మార్టేరులో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. మార్టేరు, పాలకొల్లు, భీమవరం ప్రాంతాల్లో సహజ వనరులు అనేక ఉన్నాయన్నారు. పర్యాటకంగా ఈ ప్రాంతాలను ఎంతో అభివృద్ధి చేయొచ్చు అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద ష్టి సారించకపోవడం దారుణం అన్నారు. టిడిపి వైసిపి జనసేన పార్టీలు బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లొ ఈ నాలుగు పార్టీలకఉ తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రజల కోసం ఆలోచించి ప్రజల రక్షణ కోసం సిపిఎం ప్రజా ప్రణాళిక రూపొందించిందని చెప్పారు.

**రాష్ట్రంలో లక్ష మంది రైతులకే రుణాలు :**

రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ చట్టాలు బాలేదని, తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త చట్టాలు తెస్తామని చెప్పిన జగన్ రైతుల అభివృద్ధి కి నాలుగేళ్లలో ఏం చేశారని సిపిఎం రాష్ట్ర నాయకఉలు ఎం హరిబాబు విమర్శించారు.

**ప్రజా ప్రణాళిక అమలు చేయాలి :**

ప్రజల అభివృద్ధి రక్షణ కోసం రూపొందించిన ప్రజా ప్రణాళికను రాజకీయ పార్టీలు అమలు చేయాలని రాష్ట్ర నాయకఉలు కె.ధనలక్ష్మి అన్నారు. 30 అంశాలతో కూడిన అభివృద్ధి ప్రణాళికను తయారు చేయడం జరిగిందని అన్నారు. సామాజిక యాత్రలు వైసిపి చేపట్టి దళితులు ముస్లింలు మైనారిటీలపై దాడులు చేసి సామాజిక యాత్రలు చేపట్టడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆకుల హరే రామ్, చింతకాయల బాబురావు, జుత్తిగ నరసింహమూర్తి, కూసంపూడి సుబ్బరాజు , వైట్ల రాణి , వెంకటేశ్వరరావు, అజరు కఉమారి, ముఉస్వామి , సామాజికవేత్త డివిఎస్ వర్మ పాల్గొన్నారు.

# తణుకు పట్టణంలో భారీ వర్షం



అత్తిలి – నవంబర్ 8( ప్రభాత వార్త ):తణుకు పట్టణంలో బుధవారం భారీ వర్షం కురిసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం తో రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ కురుస్తున్న వర్షాలు కారణంగా వాతావరణం ఒక్క సారిగా మారింది. దీంతో పరిసర ప్రాంతాల్లో బుధవారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. లోతట్టు ప్రాంతాలు, పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి.

## నేడు సామాజిక సాధికార బస్సు యాత్ర పై సమీక్ష

అత్తిలి– నవంబర్ 8 (ప్రభాత వార్త):తణుకు మున్సిపల్ కార్యాలయం నందు రాష్ట్ర పౌరసరఫరాల , వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి సామాజిక సాధికార బస్సు యాత్రకారుమూరి వెంకట నాగేశ్వరరావు అధ్యక్షతన తణుకు నియోజకవర్గంలో జరగనున్న "సామాజిక సాధికార బస్సు యాత్ర పై నియోజకవర్గ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. అనంతరం వై ఏపి నీడ్స్ జగన్ నియోజకవర్గ స్థాయి ప్రచార కార్యక్రమాన్ని తణుకు మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రారంభిస్తారు. వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతిఒక్కరూ తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

# దాడి ఘటనలో కేసు నమోదు.

ఆగిరిపల్లి నవంబర్ 8 ప్రభాతవార్త : స్థానిక వెంకట శోభనాచల సాయి ఎంటర్ప్రైజెస్ యజమాని నిమ్మగడ్డ సాంబశివరావు ను టీ దుకాణం నడుపుకుంటున్న నరేష్ ,అతనిబావ దేవలు సందులో పెట్టిన సామాను విషయమై ఉదయం గొడవపడి పెద్ద మనుషుల సర్దిచెప్పగా వెళ్ళిపోయారు. సాయంత్రము నరేష్ బావ దేవ మద్యం సేవించి అసభ్య పదజాలంతో దూషించి గాయపరచగా ముక్కుకు బలమైన గాయమై కడుపులో కొట్టగా కింద పడిపోయిన సాంబశివరావును స్నేహితులు శ్రీమన్నారాయణ నాగరాజులు నూజివీడు ప్రభుత్వ ఆస్పత్రి లో చికిత్స కు చేర్పించారు. హాస్పిటల్ వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంటిబాబు తెలిపారు.

# దాతల వితరణతో దివ్యాంగులకు పునర్జీవం



ఆగిరిపల్లి నవంబర్ 8 ప్రభాతవార్త.: పుట్టుకతో ప్రమాదంలో అవయవాలు పోగొట్టుకున్న దివ్యాంగులకు పునర్జీవం కలిగించే కృత్రిమ అవయవాలు అమర్చేందుకు దాతలు ముందుకు రావలసిన అవసరం ఉందని డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ డైరెక్టర్ సివి రావు అన్నారు. మండలంలోని తోటపల్లిలో గల హీల్ ఎలిజిబెత్ ఫౌంటెన్ లెగసి ఆఫ్ హోప్ కృత్రిమ అవయవ కేంద్రంలో జి అండ్ జె లక్ష్మీ హెూమ్స్ ఎల్.ఎల్.బి వారి ఆర్థిక సహాయంతో పలువురికి కృత్రిమ కాళ్ళను అందజేసిన సందర్భంగా దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి బాబురావు సీనియర్ న్యాయవాది కలపాల వెంకటరమణ ఏఎంసీ మాజీ డైరెక్టర్ బసవరావు సరేనా మెడోస్ సంస్థ డైరెక్టర్ గుప్తా శ్రీనివాస్ హిల్ ఫెసిలిటీస్ డైరెక్టర్ భాస్కర్ హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 10వ తేదీ లింగపాలెం మండలంలో జగనన్నకు చెబుదాం నిర్వహణ



ప్రభాతవార్త–ఏలూరు : ప్రతి బుధవారం, శుక్రవారం మండలస్థాయిలో జేకేసి గ్రీవెన్స్ డే నిర్వహణలో భాగంగా లింగపాలెం మండలంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఈ నెల 10వ తేదీ శుక్రవారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. లింగపాలెం మండలం ధర్మజిగూడెం కొత్త బస్టాండ్ ఎదురుగా ప్రసాద్ ఫంక్షన్ హాల్ లో ఈ నెల 10వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లింగపాలెం మండలం ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చని తెలిపారు. మండలస్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అందరు జిల్లాఅధికారులతో కలిసి నిర్వహించడం జరుగుతుందన్నారు.

# పల్లెకి పోదాం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## -ఎండిఓ దుర్గాప్రసాద్



చాట్రాయి, నవంబర్8, ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించనున్న పల్లెకు పోదాం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దుర్గాప్రసాద్ చెప్పారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పల్లెకు పోదాం కార్యక్రమాన్ని ఈనెల 9 నుండి ప్రారంభించినట్లు ఆయన వివరించారు. సాయంత్రం 3 గంటల నుండి నిర్వహిస్తారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమ వివరాలను వివరిస్తూ ఈ నెల 9న చనుబండ 1, 10న చనుబండ 2, 14 న బూరుగుగూడెం, 15న చిన్నంపేట, 16న చిత్తపూర్ 1, 17న చిత్తపూర్ 2, 20న జనార్ధనవరం,21న కోటపాడు, 22న కొత్తగూడెం, 23న మర్లపాలెం గ్రామాల్లో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్ గా ఈఓఆర్డి పి మురళీకృష్ణ నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.


# ముఖ్యమంత్రి అసత్యాలు మాట్లాడుతున్నారు

## నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ముద్ర బోయిన



చాట్రాయి, నవంబర్ 8, ప్రభాతవార్త ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతుభరోసా రెండోవిడత నిధుల విడుదల సందర్భంగా జగన్ అసత్యాలు ప్రచారం చేశారని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మండిపడ్డారు. బుధవారం చాట్రాయి మండలం, చనుబండ గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రైతు భరోసా కింద ప్రతి సంవత్సరం 13500 ఇస్తానన్న జగన్ రెడ్డి కేంద్రం ఇచ్చిన నిధులను తన ఖాతాలో కలుపుకొని రైతులకు ద్రోహం చేశారన్నారు. వేలకోట్ల రూపాయల పంచాయతీ నిధులను స్వాహా చేసిన జగన్ రెడ్డికి రైతులకు కేంద్రం ఇచ్చే నిధులను తన ఖాతాలో జమ చేసుకోవడం ఒక లెక్క అంటూ ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ప్రారంభించిన చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి ఉంటే చాట్రాయి మండలం సస్యశ్యామలంగా ఉండేది అన్నారు. ఎన్నికల సమయంలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన వైసిపి అనంతరం ఆ పథకాన్ని రద్దు చేయడంతో ప్రస్తుత అనావృష్టి పరిస్థితుల్లో అనేక పంట పొలాలు నిలువునా ఎండిపోయాయన్నారు. ఇందుకు స్థానిక శాసనసభ్యుడు బాధ్యత వహించాలన్నారు. నూజివీడు అభివృద్ధి తన లక్ష్యమని చెప్పే స్థానిక శాసనసభ్యుడు చింతలపూడి ఎత్తిపోతల పథకం రద్దు చేసినప్పుడు కనీసం అసెంబ్లీలో ప్రతిఘటించకపోవడం శోచనీయమన్నారు. నియోజకవర్గ శ్రేయస్సును మరచి స్వలాభాపేక్షనే నాడు ఎమ్మెల్యే చూసాడన్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో పంట పండే సమయంలో వర్షం లేక పంట కోతకొచ్చే సమయంలో వర్షాలతో నష్టపోయిన రైతులను దృష్టిలో పెట్టుకుని నూజివీడు నియోజకవర్గంను కరువు మండలంగా ప్రకటించాలని ఈ సందర్భంగా ముద్దరబోయిన డిమాండ్ చేశారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం విధానాలతో ప్రజలు విసిగి వేసారి ఉన్నారని వచ్చేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక చింతలపూడి ఎత్తిపోతలను పూర్తి చేయడంతో పాటు ప్రతి గ్రామంలోనూ పక్కా డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు 20వేల వరకు ఆర్థిక సహాయం అందించడంతోపాటు వ్యవసాయ యాంత్రికరణ బిందు సేద్యం పంట ప్రోత్సాహకాలను యధావిధిగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు మరిడి చిట్టిబాబు, పుచ్చకాయల నోబుల్ రెడ్డి, నక్కా రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకయ్య, నారాయణమ్మ,విగ్రహ ప్రతిష్ట



పల్లెర్లమూడి (నూజివీడు)నవంబరు08ప్రభాతవార్త: పల్లెర్లమూడి గాంధీగా పేరుగాంచిన దివంగత మాజీ సర్పంచ్ కంభంపాటి వెంకయ్య, నారాయణమ్మ, దంపతుల విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం మండలంలోని పల్లెర్లమూడిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రతిష్టించిన విగ్రహాలను రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు మాజీ సభ్యులు తుమ్మల రమేష్ చంద్రబోస్, కంభంపాటి గోవర్ధన్ రావు, కంభంపాటి శ్రీమన్నారాయణ, కంభంపాటి రవికుమార్, నందమూరి శోభారాణి, విశ్వేశ్వరరావు దంపతులు, లింగం రాణి దంపతులు, కొడాలి ప్రమీళా రాణి దంపతులు, కంభంపాటి రాజాలు ఆవిష్కరించారు. మాజీ సర్పంచ్ యనమదల దాసు, అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ అధినేత అట్లూరి రమేష్, టీడీపీ సీనియర్ నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ తదితరులు మాట్లాడుతూ కంభంపాటి వెంకయ్య పల్లెర్ల మూడి సర్పంచ్ గా పనిచేసిన కాలంలో గ్రామంలోని ప్రతి పిల్లవాడు చదవాలని ఉద్దేశ్యంతో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టి అమలు చేసారన్నారు. బడి ఈడు పిల్లలు, పనిలో కాదు బడిలో ఉండాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు. పాఠశాల నిర్మాణం కోసం చుట్టుపక్క గ్రామాల వారందరినీ ఒకే తాటిపై తెచ్చి . పల్లెర్లమూడిలో పాఠశాలల నిర్మాణం అయ్యేవిధంగా కృషి చేశారన్నారు. పల్లెర్లమూడికి రహదారులను విడగొట్టడంలో ఆయన చేసిన సేవ ఎనలేనిదని కొనియాడారు. మంచినీటి సరస్సులు, రక్షిత మంచినీటి పథకాల నిర్మాణం చేపట్టి గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా చేసిన ఘనుడని కీర్తించారు. విగ్రహాల ప్రతిష్ట అనంతరం శిలాఫలక ఆవిష్కరణని చేపట్టారు. వేములపల్లి సీతారావమ్మ, వేములపల్లి శ్రీనివాసరావు వేములపల్లి మస్తాన్ రావు, వేములపల్లి శ్రీహరి, విద్యార్థుల తరపున ఉప్పలపాటి శ్రీనివాసరావు, కంభంపాటి రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అనంతరం, అన్నదాన కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంతో పల్లెర్లమూడి గ్రామంలో ఒక్కసారిగా పండుగ వాతావరణం నెలకొని సందడి నెలకొంది.

# ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించి రైతులకు గొనెసంచులు అందించాలి



ప్రభాతవార్త–ఏలూరు/ఉంగుటూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరిచి కొనుగోళ్లు ప్రారంభించి రైతులకు గోనె సంచులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ఉంగుటూరు మండలం కైకరం ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించిన రైతులు,కౌలు రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఖరీఫ్ వరి కోతలు ప్రారంభమయ్యాయని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరిచి కొనుగోళ్లు ప్రారంభించకపోవడం వలన అయినకాడికి దళారులకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 75 కేజీల బస్తాకు సాధారణ రకానికి రూ.1637, ఏ గ్రేడ్ కు రూ.1652 కాగా దళారులు రూ.1280 కే కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. తేమ శాతం పేరుతో రైతులు బస్తాకు రూ.350 నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉంగుటూరు మండలంలోని బొమ్మిడి,బాదంపూడి గ్రామాలలో తక్కువ ధరకు దళారులకు అమ్ముకొని రైతులు నష్టపోయారని చెప్పారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలని కోరారు. తేమ శాతం నిబంధనలు సడలించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కేంద్రం వద్ద నిర్ణయించిన తేమశాతం తూకం ఆధారంగానే మిల్లులు వద్ద ధాన్యం దిగుమతి చేసుకోవాలని కోరారు. రవాణా కు సంబంధించి ఈ ఖరీఫ్ నుండి జిపిఎస్ పద్ధతి అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. రవాణాకు ఏర్పాటు చేసే వాహనాలకు జిపిఎస్ పరికరాలను అమర్చుతున్నారని,ఒక్కో జిపిఎస్ పరికరానికి రూ.2950 ఖర్చు అవుతుందని ఆ ఖర్చు మొత్తాన్ని వాహన యజమానులే భరించాలని అధికారులు చెబుతున్నారని అన్నారు. గత కొనుగోళ్ల సందర్భంగా తగినన్ని వాహనాలు ఏర్పాటు చేయకపోవడంతో వర్షాలకు కల్లాల్లో ఉన్న ధాన్యం తడిచి రైతులు నష్టపోయారని గుర్తు చేశారు. సొంతంగా ట్రాక్టర్లు ఉన్న రైతులు తమ ధాన్యాన్ని మిల్లులకు తరలించుకుంటున్నారని, ప్రభుత్వం చెల్లిస్తున్న రవాణా చార్జీలను రైతులే పొందుతున్నారని చెప్పారు. జిపిఎస్ పరికరాలకు అయ్యే ఖర్చు వాహన యజమానులే భరించాలని చెప్పడంతో ఆ భారం రైతులపై పడుతోందన్నారు. జిపిఎస్ పేరుతో ధాన్యం రవాణాకు తగినన్ని వాహనాలు ఏర్పాటు చేయకపోతే రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉందని, రైతుల ట్రాక్టర్లకు జిపిఎస్ కు అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. కల్లాల నుండే ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కన్వీనర్ కొర్ని అప్పారావు, జిల్లా కో కన్వీనర్ వెజ్జు శ్రీరామచంద్రమూర్తి పలువురు రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

# వెదురుతో వెలుగులు..




'ఇంటికి దీపం ఇల్లాలన్న' నానుడి మీరాదేవికి సరిగ్గా నప్పుతుంది. తన కుటుంబ పరిస్థితుల్ని చక్కదిద్దుకోవడానికి చేతివృత్తినే చేయూతగా మలుచుకుని భర్తకు భరోసా అందించింది. తాను ఆర్థిక సాధికారత సాధించడమే కాదు.. మరెంతో మందికి అండగానూ నిలబడింది. ఆమె కథ మనమూ తెలుసుకోవాల్సిందే...

మీరాది ఝార్ఖండ్‌లో మావోయిస్టుల ప్రాబల్యం ఎక్కువగా ఉండే కేలో గ్రామం. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఈ గిరిజన ప్రాంతం రాజధానికి కేవలం 71 కి.మీ దూరంలో ఉంది. ఏళ్లుగా పేదరికంలో మగ్గిన ఇక్కడి మహిళలు మీరా కృషితో తమ జీవితాల్లో వెలుగులు నింపుకొంటున్నారు. అడవిలో దొరికే వెదురునే ముడిసరకుగా చేసుకుని తమ చేతి పనితనంతో అందమైన కళాకృతులెన్నో తయారు చేస్తున్నారు. వాటిని అమ్మగా వచ్చే ఆదాయంతో తమ కుటుంబాలను చక్కదిద్దుకుంటున్నారు. ఈ ఘనత వెనక మీరా కష్టం ఎంతో ! **అది చూశాకే..** మీరా భర్త బిర్సా మాంజీ తాపీ మేస్త్రి. ఆయనకొచ్చే అరకొర డబ్బులతోనే ఇద్దరు పిల్లలను, ఇంటినీ పోషించేవారా దంపతులు. ఓ సారి అనారోగ్యంతో కొన్నాళ్ల మాంజీ పనికి వెళ్లలేని పరిస్థితి ఎదురైంది. ఇంకోసారి స్థానిక సమస్యలతో చేసేందుకు దొరికేవి కావు.. ఇలాంటి సందర్భాల్లో ఇల్లు గడవడం కష్టంగా ఉండేది. దాంతో తన వంతుగా ఏదైనా చేసి భర్తకు చేదోడువాదోడుగా ఉండాలనుకుంది మీరా. కానీ, తానేమోపెద్దగా చదువుకోలేదు. దాంతో మొదట్లో తమ గ్రామంలోని ఇతర స్త్రీల్లానే అడవి నుంచి లక్క చిరోంజి, ఇప్పపువ్వుతో పాటు వెదురు సేకరించి తెచ్చి అమ్మేది. కానీ ఎంత కష్టపడినా పెద్దగా ఆదాయం వచ్చేది కాదు. దాంతో మరేదైనా ఆలోచన చేయాలనుకుంది. అప్పుడే రాంచీలో ఉన్న 'మహిళా వికాస్ సంస్థ'లో వెదురు ఉత్పత్తుల తయారీపై శిక్షణ ఇస్తున్నారని తెలిసి వెళ్లి నేర్చుకుంది. ఆ నైపుణ్యంతో బుట్టలే కాదు.. అందమైన బొమ్మలు, పెన్సిల్/పెన్ స్టాండ్స్, దీపాలు, అలంకరణ వస్తువులు వంటివాటిని ఆధునిక అవసరాలకు అనుగుణంగా తయారు చేసి అమ్మడం ప్రారంభించింది. మీరాలోని ప్రతిభను గుర్తించిన 'ఝార్ఖండ్ స్టేట్ లైవ్లీ హుడ్ ప్రమోషన్ సొసైటీ' ఈ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించింది. దీంత వీటికి మంచి డిమాండ్ లభించింది. ఇలా మంచి ఆదాయం అందుకోవడం, ఆమె జీవితం మెరుగుపడటం చూసిన మరికొందరు మహిళలు తన సాయం కోరారు. దాంతో ఊళ్లోని ఆసక్తి ఉన్న ఆడవాళ్లందరినీ గ్రూపులుగా చేసి శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలనూ చూపించడం ప్రారంభించింది. రాంచీతో పాటు దేశవ్యాప్తంగా హస్తకళా ఉత్పత్తుల తయారీ కేంద్రాలు, వివిధ ప్రదర్శనశాలల్లో స్టాల్స్ ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున అమ్మడం ప్రారంభించింది. మాస్టర్ ట్రైనర్‌గా మారి వివిధ ప్రాంతాల్లోని ఔత్సాహికులకూ శిక్షణ ఇస్తోంది. ఆడవాళ్లు చేయలేనిదంటై ఏమీ లేదు. వారికి స్వేచ్ఛ కావలంటే ఆర్థిక సాధికారత సాధించాలి అంటోంది మీరా. ❑

## నీటిలో వెలిగే దీపాలివి !

దీపం అనగానే నూనెతో వెలిగించడమే మనకి తెలుసు. కానీ, వీటిని మాత్రం నీళ్లల్లో వేస్తే వెలుగుతాయి. ఈ ఫ్లోటింగ్ ఎల్ఈడి లైట్స్ బ్యాటరీ సాయంతో పనిచేస్తాయి. గుమ్మం ముందు పళ్లెంలోనో, పూజ గది ఎదురుగానో నీళ్లల్లో అలంకరిస్తే చాలు. పండగ శోభంతా మీదే !



## బాధ పడనీయను



సాయిబాబా 15-10-1918 దేహాన్ని విడిచారు. సాయిబాబాకు ఎందరో భక్తులు, సందర్శ కులు, సాయి తన భక్తులతో అరమరికలు లేకుండ మాట్లాడువాడు. అట్లే తన బిడ్డలను కాపాడువాడు. ఈ రక్షణ స్వభావము సాయిబాబా జీవితచరిత్రలో అనేక సందర్భములలో కానవస్తుంది. సాయిబాబాయే స్వయంగా 'నేను నా భక్తుల నాపదలకు పాల్పడనీయను. భక్తులను గూర్చి యోచించుచుం దును. నా వాడు కూలచున్నసమ యమున నా చేతులను ఒక్కమారుగా చాచి ఆదుకొందును. నా భక్తుడగువాని నేతరుణమందయినను పడనీయను అని పలికేవారు. సాయి బాబా మహాసమాధి చెందాడు. అయినా కార్యాన్ని చేయుచున్నాడు. సాయివలెనె అట్టి కార్యక్రమమును చేపట్టినది శంకరమహారాజ్. ఆయన వైశాఖమాసం శుక్లపక్షం అష్టమినాడు తన దేహాన్ని విసర్జించారు. ఆదినాం నేడే మే.20.5.2021. అషర్‌బాయ్, ఆయన భార్య [illegible] వృద్ధాప్యం వలన మరణించాడు. ఆయన భార్యకు కూడా వృద్ధాప్యం వచ్చింది. అయినా తన పను లను తాను చేసుకొనగలిగేది. ఒకసారి ఆమె స్నానాల గదిలోనికి వెళ్లింది. ఆ గదిలో నున్నసబ్బు మీద ఆమె కాలును చూడకూడవేసింది. ఈ సంగతి ఆమెకు తెలియదు. ఆమె కాలిజారిపడి పోతున్నట్టు అన్పించింది. వెంటనే 'శంకర్' అని కేక వేసింది. ఆమెకు కేక వేయటం మాత్రమే తెలుసు. తరువాత ఏమి జరిగినదో తెలియదు. ఆమెను ఎవరో వచ్చి కింద పడకుండా పట్టుకున్నారు. ఎవరు? ఇంకెవరు? శంకర్‌మహా రాజ్ అంటుందామె.

ఆధ్యాత్మికం - యం.పి.సాయినాథ్

## వ్యధ

# పిల్లల్ని బందీలుగా మార్చకండి !



మా ఇద్దరు పిల్లలు అనుకున్న స్థాయిలో మార్కులు లెచ్చుకోలేక పోతున్నారు. చాల పెద్ద పేరున్న స్కూలులో చదివిస్తున్నాము. వారి కోసం చాల ఖర్చు చేస్తున్నాము. అయినా ఆశించిన విధంగా వారు ప్రతిభ చాటు కోలేకపోతున్నారు. పైగా వారిలో శారీరక సామర్థ్యం కూడ తక్కువగానే ఉన్నట్టు అనిపిస్తున్నది. చురుగ్గా ఉండాల్సిన వయస్సులో చాల డల్‌గా ఉన్నారు. మా బాబుకు 11 ఏళ్ళు, ఆరవతరగతి చదువుతున్నాడు. పాపకు తొమ్మిది సంవత్సరాలు నాలుగవ తరగతిలో ఉంది. ఆ వయస్సు పిల్లలు చలాకీగా ఉంటారు. అయితే మావారు, పిల్లలు సాయంత్రం ఇంటికి వచ్చేటప్పటికి వాడిపోయిన తోటకూరకాడలా ఉంటారు. మావారు పెద్ద ప్రభుత్వ ఉద్యోగి కావడంవల్ల పిల్లలకు సకల సౌకర్యాలు సమకూర్చాము. ఎండ తగిలితే కమిలి పోతారన్నంత అపురూపంగా పెంచుతున్నాము. వారిద్దరూ రోజంతా ఎసి గదిలోనే ఉంటారు. స్కూలుకు వెళ్లే రావాడానికి ఎసి కారు వాడుతాము. వారి స్కూలు గది కూడ ఎసిదే అలాగే అందరిలాగా ఇడ్లీ, దోశ లాంటివి కాకుండా చాల ఖరీదైన, రుచికరమైన రకరకాల ఫుడ్ ఐటమ్స్ కొనిపెడుతుంటాము. అలాగే చిల్లర స్నేహాలు చేయకుండా ఎవరితో పడితే వారితో తిరక్కుండా కట్టడి చేస్తాము. చాలా క్రమశిక్షణగా పెంచుతున్నాము. అయినా వారు క్లాస్‌లో కనీసం టాప్ టెన్‌లో కూడా లేరు. మా అబ్బాయి వారంలో నాలుగు రోజులు తలనొప్పి, అంటుంటారు. కుదురుగా కూర్చుని చదవలేడు. పడుకుని చదువుతుంటాడు. చదివింది పరీక్షల్లో గుర్తుకు రావడం లేదని అందుకే మార్కులు తగ్గుతున్నాయని బాధ పడుతుంటాడు. మా అమ్మాయి పరిస్థితి దాదాపు అంటే, ఎప్పుడు ఏదో ఒక నొప్పి అంటుంటుంది. ఎంతసేపు చదివినా బుర్రెక్కడం లేదని ఏడుస్తుంది. మా వారు పిల్లలను సరిగా పెంచడంలేదని నాపై కోపడుతుంటారు. నేను ఎంబిఎ చదివాను. మా వారు గ్రూప్ ఒన్ ఆఫీసరు అయినా పిల్లలు చదువులో వెనక బడటం చూసి బాధపడుతున్నాము. మా ఇంటిలో పని మనిషి కూతురు కూడా ప్రభుత్వ పాఠశాలలో ఐదవతరగతి చదువుతున్నది. ఆమెకు పదేళ్ళు ఉంటుంది. చాలా చలాకీగా తిరుగుతుంది. సెలవు రోజుల్లో తల్లితో పాటు వస్తుంది. తల్లికి సహాయపడాలన్న ఉద్దేశ్యంతో సగం పని తానే చేసేస్తుంది. చదువులో కూడా బాగా రాణిస్తున్నది. క్లాసులో ఎప్పుడు తానే ఫస్ట్ అని చెపుతుంది. ఇటీవల వారి పాఠశాలలో జరిగిన వక్తృత్వ పోటీలో ప్రథమ బహుమతి పొందింది. ఆమెకు పాఠశాలవారు ఇచ్చిన సర్టిఫికెట్టు, మెడల్ తీసుకొచ్చి నాకుచూపి ఆశీస్సులు కోరింది. ఆ పాపను చూసి ముచ్చటవేసి 500 బహుమతిగా ఇచ్చాను. అయితే నా పిల్లలు అలా ఎందుకు రాణించలేకపోతున్నారో అర్థం కావడం లేదు. మా పిల్లలను గొప్పవారిగా తీర్చిదిద్దడానికి తగిన సలహాలు ఇవ్వండి. - ఒక సోదరి, విశాఖపట్నం

**జవాబు :** అమ్మా, మీ సమస్య అర్థమయ్యింది. నన్ను తప్పుగా అనుకోకపోతే మీరు పిల్లల పెంపకంలో చాల తప్పు చేస్తున్నారు. ఒక విధంగా చెప్పాలంటే వారిని ఖైదీల్లా ఒక పరిధిలో బంధించారు. వారికి బాల్యం లేకుండా చేస్తున్నారు. హఠాత్తుగా వచ్చిన సంపద చూసి మురిసిపోయి పిల్లల్ని మరుగుజ్జులుగా మార్చేశారు. వారిని ఫారంకోళ్ళులాగా మార్చేశారు. పిల్లల పెంపకం అన్నది శాస్త్రీయమైన కళ లేదా కళాత్మక శాస్త్రం. పిల్లలకు ఇల్లు వికాస క్షేత్రం కావాలి. తల్లి గురువుగా, తండ్రి మార్గదర్శిగా ఉండాలి. వారిని సహజ సిద్ధంగా ఎదుగనివ్వాలి. ప్రకృతిని ఆస్వాదిస్తూ పెరగనివ్వాలి. స్నేహసంబంధాలు, ఆట, పాటలు, సరదాలు తీర్చుకోవడానికి అవకాశం కల్పించాలి. అప్పుడే వారిలో సమగ్ర వికాసం ఎదుగుదల ఉంటుంది. మీరు ముందు సమాజాన్ని, ప్రకృతిని గమనించండి. మనం కుండీలో పెంచే మొక్కలు మూడునాలుగు రోజులు నీళ్ళు పోయకపోతే ఎండిపోతాయి. అదే అడవిలో మొక్కలు, చెట్టు నెలల తరబడి వర్షం పడకపోయినా బతికి ఉంటాయి. అంటే వాటి వేర్లు లోతుగా విస్తరించి ఉంటాయి. భూమిలో ఉన్న తేమను పీల్చుకుని జీవం సాగిస్తాయి. అలాగే గాలిలోని తేమను గ్రహిస్తాయి. అలాగే గొళ్లను పరిశీలించండి. కోళ్ళ ఫారాలలోని కోళ్ళను బయట వదిలితే ఎక్కువ దూరం నడవలేవు. గ్రామాలలో పెంచే నాటు కోళ్ళ (దేశవాళి) పరుగులు తీస్తుంటాయి. అయితే అవి చాల ఎత్తుకు ఎగరలేవు. అడవిలో ఉన్న కోళ్ల ఒక చెట్టు మీద నుంచి మరొక చెట్టు పైకి ఎగిరి దూకగలవు. చాలా జోరుగా పరిగెత్త గలవు. అడవిలో ఉన్న ఏనుగుకు కోపం వస్తే చెట్టును కూడ తలతో గుద్ది నేలకు కూల్చివేయగలదు. అదే పెంపుడు ఏనుగు తనకాలికి కట్టబడి ఉన్న తాడును ఊడ తెంచలేదు. ఈ ఉదాహరణలు మీకు అర్థం అయితే మీ పిల్లలు ఎందుకు చురుగ్గా లేరో అవగతం అవుతుంది. మీకు ఎంత సంపద ఉన్నా పిల్లలు పిల్లలే అన్న విషయం గుర్తించండి. నిరంతరం ఎసి గదుల్లో ఉంటే రక్తప్రసరణ జీవన రసాయన చర్యలు సజావుగా ఉండవు. ఎండ తగలకపోతే విటమిన్ డి లభించదు. ఇంటి వంట లేదా భోజనాలు మానేసి కొని పెట్టే జంగ్‌ఫుడ్‌లో, చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది తప్ప పూర్తి పోషకాలు ఉండవు. ఎప్పుడూ ఇంటికి, గడికి పరిమితం అయిన పిల్లల్లో ఏకాగ్రత జ్ఞాపక శక్తి క్షీణిస్తుంది. కాబట్టి పిల్లల శరీరక, మానసిక వికాసం, ఆరోగ్యం, ఆనందం పట్ల శ్రద్ధ చూపండి. సమగ్ర వ్యక్తిత్వ వికాసం ముఖ్యమని గమనించండి. ❑



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

# స్నాక్స్‌తోనే సగం చేటు !



కుకీలూ కేకులూ మిఠాయిలూ కారప్పూసలూ.. ఇలా రకరకాల స్నాక్స్ తినే అలవాటు చాలామందికి ఉంటుంది. కానీ ఈ స్నాక్స్.. ఆరోగ్యకరమైన భోజనం తిన్న ఫలితాన్ని శరీరానికిఅందనివ్వడంలేదు. అంతేకాదు. ప్రపంచంలో నాలుగోవంతు మంది ఈ స్నాక్స్‌ను తినడం ద్వారా అనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నారు అంటున్నారు కింగ్స్ కాలేజ్ ఆఫ్ లండన్‌కు చెందిన నిపుణులు. అదెలా అంటే ఆరోగ్యకరమైన భోజనం చేసినప్పటికీ ప్రాసెస్ చేసిన అనారోగ్యకరమైన స్నాక్స్ తినడం వల్ల రక్తంలో చక్కెర, కొవ్వు స్థాయిలు పెరుగుతున్నాయి. దాంతో భోజన ఫలితం చేకూరకపోగా పక్షవాతం, గుండెజబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువవుతుంది. ఎందుకంటే రోజువారీ తినే ఆహారంలో 95 శాతం మందికి 25 శాతం క్యాలరీలు కుకీలూ, కేకులూ వంటి స్నాక్స్ నుంచే వస్తున్నాయి. అందువల్లే ఆరోగ్యసమస్యలు పెరుగుతున్నాయట. అదే వీటికి బదులుగా పండ్లూ, నట్స్ వంటివి తీసుకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తడం లేదట. ఎందుకంటే ఇవి ఆకలిని తగ్గించి, జీవక్రియను పెంచడంవల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. అంతేకాదు, స్నాక్స్‌ను రాత్రి తొమ్మిది తరువాత తినడం అస్సలు మంచిది కాదనీ హెచ్చరిస్తున్నారు. ❑

# పండుగ వేళ లక్ష్మీకళ ..





ఎన్ని నగలు ఉన్నా మన మగువల మనసు కొత్తవాటి కోసం ఎదురు చూస్తూనే ఉంటుంది. అసలే పండుగ. అమ్మవారిని భక్తితో పూజించే మనకు ఆమె రూపాలతో కొలువుదీరిన నగలు మరింత మెప్పిస్తాయనుకున్నారేమో! లక్ష్మీదేవి రూపాలతో ఉన్న చోకర్లు, నగలను సిద్ధం చేశారిలా ! ముచ్చటగా భలేగున్నాయి కదూ! ధరించిన మనకూ అందాన్ని తెస్తున్నాయి. కావాలంటే ప్రయత్నించి చూడండి.













# అత్తాకోడళ్లు స్నేహంగా..

కుటుంబ బాంధవ్యాల్లో అత్తాకోడళ్లది కొంచెం జటిలం. పిల్లీ ఎలుకల్లా గోడవపడతారని, ఉప్పునిప్పుల్లా చిటపట లాడతారని బోల్డన్ని వెక్కిరింతలూ వ్యంగ్యక్తు ఉన్నాయి. ఆ కోవకి చెందకుండా తల్లీబిడ్డల్లా ప్రేమగా, స్నేహంగా ఉండటం. కొందరు పిండి చేయడం, సముద్రాన్ని తోడిపోయడం అంత కష్టకాదు కానేకాదు. అందుకు మనోవిశ్లేషకులు సూచిస్తున్న ఈ సూత్రాలు పాటిస్తే చాలు.

- అత్తాకోడళ్లు ఇద్దరివీ చిన్న పరిస్థితులూ మనస్థితులూ అవడం వల్ల ఆలోచనలో. అలవాట్లలో తేడాలుండటం సహజం ముఖ్యంగా వంటావార్పూ, ఇల్లు సర్దడం లాంటి పనుల్లో కోడలి అలవాట్లను ఖండించబోతుంది లేదా సరి చేయబోతుంది అత్తమ్మ. ఆ మాత్రానికి వాదించడమో, కించ పడటమో కాకుండా వయసు పెద్ద అయ్యి నచ్చజెప్తే సరిపోతుంది.
- అవతలి వారి చర్యల కంటే మన ప్రతిచర్యల వల్లే కోపతాపాలు పెచ్చరిల్లుతాయి. ఒకవేళ అత్తగారు చెప్పింది సరికాదనిపిస్తే అందుకు రాద్ధాంతం చేసే బదులు శాంతంగా అభిప్రాయాం చెబితే ఆవిడ కూడా తన మనిషి అనే భావన కలగదు కదా!
- అందాకా తనచుట్టూ తిరిగిన కొడుకు కోడలికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడంతో..ఏదో మిషంమీద కోపతాపాలు వ్యక్తం చేసి ఉండొచ్చు. ఆదేం శాశ్వతం కాదు. చిన్నపాటి ఉక్రోషమేనని అర్థం చేసుకుంటే సానుభూతి కలుగుతుందే తప్ప ద్వేషం కాలగదు. నిజానికి ఆలాంటి పరిస్థితి తలెత్తకుండా ఇద్దర్నీ సమంగా చూసుకోవాల్సిన బాధ్యత కొడుకుది. కాస్తంత సర్దుకుపోతే చాలు వాతావరణం కలుషితం కాదు.
- వయసు రీత్యా వచ్చే చిన్న చిన్న చాదస్తాలకు అగ్రం తెచ్చేసుకుని బీభత్సం సృష్టిచ కూడదు. అత్తను మామాలను అమ్మానాన్నలూ అనుకుని చూడండి. అత్తగారిలో తక్షణం మార్పొస్తుంది. తానూ ఒకనాటి కోడలినేనని గుర్తుచేసుకుని ఆత్మీయ సంబంధాన్ని కొనసాగిస్తుంది.
- పనంతా అత్తగారే చేయాలనుకుంటే ఆ దౌర్జన్యంతో మీమీద ప్రేమ ఇంకపోతుంది. వయసు పెరిగేకొద్దీ ఓపిక తగ్గుతుంది కనుక తేలికైన పనులే చేయనివ్వండి కొన్ని భర్తకూ అప్పగిస్తే ఎవరికీ భారమనిపించదు. ❑



# దీపాలతో పోటీపడి.. వెలిగిపోండి

వెలుగుల పండగ దీపావళికి.. సంప్రదాయ దుస్తులతో తళుక్కున మెరవాలనుకునేవారికి మొదటి ఎంపిక చీరే. దీన్ని కట్టడంతో పాటూ స్టైలింగ్ చేసుకోవడంలోనే దాగుంది సొగసంతా. మరి మీరు ముందుగానే సిద్ధం కావాలంటే ఈ చిట్కాలు పాటించాల్సిందే.



1. చీర కట్టుకుంటే.. బోలెడు నగలు వేసుకోవాలనుకుంటారు కొందరు. హెవీ ఎంబ్రాయిడరీ బ్లవుజులు ఎంచుకున్నప్పుడు కాస్త పెద్ద ఇయర్ రింగ్స్, చేతికో బ్రాస్‌లెట్ సరిపోతుంది. అలాకాకుండా అన్నీ వేసుకుంటే అవి మిమ్మల్ని డామినేట్ చేసే అవకాశం ఉంది. సంప్రదాయంగా కనిపించాలనుకుంటే ప్లెయిన్ పట్టు చీరకట్టి.. ఒంటి నిండుగా నగలు వేసుకోండి తళుక్కుమంటారు.
2. చీర డిజైన్, రంగు విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటామో బ్లవుజుల విషయంలోనూ అంతే జాగ్రత్త తీసుకోవాలి. ఫ్యాషన్ పేరుతో మరీ బిగుతుగా ఉన్న బ్లవుజుల్ని ఎంచుకోకపోవడమే మంచిది. అవి పట్టకపోతే.. అసౌకర్యంతోపాటూ ఆహార్యం మొత్తం దెబ్బతింటుంది.
3. చీరలపైకి ప్లాట్‌ఫాం హీల్స్ లేదా వెడ్జెస్ వేసుకుంటుంటే మానేయండి. అవి ఏ మాత్రం బాగోవు. అలాగే ఫ్లాట్స్, సాధారణ స్లిప్పర్లు కూడా అంతగా నప్పవు. ఈ చెప్పులు మీ ఆహార్యాన్నే దెబ్బతీస్తాయి. ఇలాంటప్పుడు ఎత్తుమడమల చెప్పులు, స్టిలెటోలు బాగుంటాయి. దానివల్ల సన్నగానే కాదు.. పొడుగ్గానూ కనిపిస్తారు.
4. చాలామంది వెడల్పుగా పరుచున్నట్లు ఉన్న పెట్టీకోట్లను ఎంచుకుంటారు. దానివల్ల లావుగా కనిపిస్తారు. చీ కూడా అసౌకర్యంగా అనిపిస్తుంది. అందుకే మీకు అతికినట్లు ఉండే రకాలనికే ప్రాధాన్యం ఇవ్వాలి.

# నెదర్లాండ్స్‌పై ఇంగ్లండ్ విజయం




## 160 పరుగుల తేడాతో గెలుపు

## ఫోర్లతో విరుచుకు పడిన మలన్

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** మెగా టోర్నీలో వరుసగా ఐదు మ్యాచ్‌లలో ఓడిన ఇంగ్లాండ్ జట్టుకు ఎట్టకేలకు ఓ విజయం దక్కింది. నెదర్లాండ్స్‌పై ఇంగ్లాండ్ విజయం సాధించింది. 160 పరుగుల తేడాతో గెలిచింది. బట్లర్ సేన నిర్దేశించిన 340 పరుగుల ఛేదనలో నెదర్లాండ్స్ 37.2 ఓవర్లలో 179 పరుగులకే కుప్పకూలింది. తెలుగు మూలాలు ఉన్న నెదర్లాండ్స్ మిడిలార్డర్ బ్యాటర్ తేజ నిడమనూరు 34 బంతుల్లో 41 పరుగులతో నాటౌట్, 2 ఫోర్లు, 3 సిక్సర్లతో టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో మోయిన్ ఆలీ, అదిల్ రషీద్‌లు తలా మూడు వికెట్లు పడగొట్టారు. భారీ ఛేదనలో నెదర్లాండ్స్ ఏ దశలోనూ విజయం దిశగా సాగ లేదు. ఐదో ఓవర్లోనే ఆ జట్టు ఓపెనర్ మ్యాక్స్ ఔడౌడ్ 5 పరుగులతో వికెట్ కోల్పోయింది. వన్ డౌన్ బ్యాటర్ కొలిన్ అకర్‌మన్ డకౌట్ అయ్యాడు. వెస్లి బరెసి 37 పరుగులు, సిబ్రండ్ 33 పరుగులు చేసి ఫర్వాలేదనిపించారు.

ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 55 పరుగులు జోడించారు. అయితే బరెసి రనౌట్ అవడంతో నెదర్లాండ్స్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. మహారాష్ట్రలోని పూణె వేదికగా బుధవారం జరిగిన వన్డ్ వరల్డ్ కప్ 40వ లీగ్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ మొదట బ్యాటింగ్ చేస్తూ భారీ స్కోరు చేసింది. ఓపెనర్ డేవిడ్ మలన్, స్టార్ ఆల్ రౌండర్ బెన్ స్టోక్స్ సెంచరీతో నెదర్లాండ్స్ ఎదుట భారీ లక్ష్యాన్ని ఉంచగలిగింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ వచ్చిన ఇంగ్లండ్ ఏడో ఓవర్లోనే తొలి వికెట్‌ను కోల్పోయింది. ఓపెనర్ జానీ బెయిర్ స్టో 15 పరుగులతో మరోసారి విఫలమయ్యాడు. కానీ మరో ఓపెనర్ డేవిడ్ మలన్ మాత్రం ఫోర్లతో విరుచుకుడ్డాడు. వాన్ బీక్ వేసిన రెండో ఓవర్లోనే హ్యాట్రిక్ ఫోర్లు కొట్టిన మలన్ ఆర్యన్ దత్ వేసిన మూడో ఓవర్లో కూడా రెండు బౌండరీలు సాధించాడు. వాన్ బీక్ వేసిన 8వ ఓవర్లో మూడు బౌండరీలు బాదాడు. 36 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసిన మలన్ రెండో వికెట్‌కు జో రూట్ 35 బంతులు, 28 పరుగులు, 1 ఫోర్ చచేసి 85 పరుగులు జోడించాడు. డేవిడ్ మలన్ 74 బంతుల్లో 87 పరుగులు, 10 ఫోర్లు, 2 సిక్సర్లు చేశారు. అలాగే స్టార్ ఆల్ రౌండర్ బెన్ స్టోక్స్ 84 బంతుల్లో 108 పరుగులు, 6 ఫోర్లు, 6 సిక్సర్లతో సెంచరీ కొట్టి 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి ఇంగ్లండ్ జట్టు 339 పరుగుల భారీ స్కోరు చేసింది. మలన్, స్టోక్స్‌తో పాటు, చివర్లో క్రిస్ వోక్స్ 45 బంతుల్లో 51 పరుగులు, 5 ఫక్షర్లు, ఒక సిక్స్ చేయడంతో ఇంగ్లండ్ భారీ స్కోరు చేయగలిగింది. 20 ఓవర్లలో 130 పరుగులు, రెండు వికెట్లతో ఉన్న ఇంగ్లడ్ స్కోరు తర్వాత గాడితప్పింది. వాన్ బీక్ వేసిన 21వ ఓవర్లో తన ట్రేడ్ మార్క్ షాట్ రివర్స్ స్కూప్ ఆడబోయిన రూట్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు.హ్యారీ బ్రూక్ 11 పరుగులతో పాటు, కెప్టెన్ జోస్ బట్లర్ 5 పరులుతో అలా వచ్చి ఇలా వెళ్లారు. మోయిన్ ఆలీ 4 పరులు చేసి అదే దారిలో నడిచాడు. వరుసగా వికెట్లు కోల్పోవడంతో స్టోక్స్ కూడా ఆచితూచి ఆడాల్సి వచ్చింది. మరోపక్క 192 పరుగులకు ఆరు వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్‌ను బెన్ స్టోక్స్ ఆదుకున్నాడు. ఏడో స్థానంలో వచ్చిన క్రిస్ వోక్స్‌తో కలిసి ఏడో వికెట్‌కు 81 బంతుల్లోనే 129 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 58 బంతుల్లో అర్థ సెంచరీ పూర్తి చేసిన స్టోక్స్ ఆ తర్వాత రెచ్చిపోయి ఆడాదు. ఆర్యన్ దత్ వేసిన 45వ ఓవర్లో 4,6,6,6తో 80 పరుగుల్లోకి వచ్చాడు. బస్ డే లీడె వేసిన 47వ ఓవర్లో 4, 6 కొట్టి 90 పరుగుల్లోకి వచ్చిన స్టోక్స్ మరుసటి ఓవర్లో బౌండరీ కొట్టి వరల్డ్ కప్‌లో తన మొదటి సెంచరీని సాధించాడు. 58 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన స్టోక్స్ తర్వాత 50 పరుగులు చేయడగానికి 20 బంతులే తీసుకోవడం గమనార్హం. వోక్స్ కూడా లీడె వేసిన 49వ ఓవర్లో 6, 4 కొట్టి 44 బంతుల్లో అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. డచ్ బౌలర్లలో లీడె మూడు వికెట్లు తీయగా వాన్ బీక్, ఆర్యన్ దత్‌లు తలా రెండు వికెట్లు తీశాడు.

# ఐపిఎల్ బాటలో ఉమెన్స్ ప్రీమియర్ లీగ్

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగాగానే గాక ప్రపంచ క్రికెట్ అభిమానులను తన వైపునకు తిప్పుకునన ఐపీఎల్ విజయవంతం కావడానికి ఫ్రాంచైజీలు తమ సొంత నగరాలలో ఆడటమేనన్నది జగమెరిగిన సత్యం.

ఈనేపథ్యంలో భారత్ క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)కి బంగారు బాతుగుడ్డులా మారిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) బాటలోనే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) పయనించేందుకు సిద్ధమైంది. 16 సీజన్లుగా దేశ వ్యాప్తంగానే గాక ప్రపంచ క్రికెట్ అభిమానులను తనవైపునకు తిప్పుకున్న ఐపీఎల్ విజయవంతం అయింది. గత ఏడాది ఐపీఎల్‌లో 10 జట్టు పాల్గొనగా హైదరాబాద్, ముంబై, చెన్నై, బెంగుళూరు, ఢిల్లీ, లక్నో, కోల్‌కతా, మొహాలీ, జైపూర్, అహ్మదాబాద్‌తో పాటు, రాజస్థాన్ ఆడిన పలు మ్యాచ్‌లో అస్సాంలోని గువహతిలో కూడా జరిగాయి. ఇప్పుడు ఇదే ఫార్ములా (హోం అండ్ అవే)ను డబ్ల్యూపీఎల్‌లో కూడా తీసుకువచ్చేందుకు బీసీసీఐ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో మొదలు కాబోయే రెండో సీజన్‌లో ముంబైతో పాటు, బెంగుళూరులో కూడా మ్యాచ్‌లను నిర్వహించే దిశగా బీసీసీఐ పావులు కదుపుతోంది.




# భారత్‌తో ఢీ కొట్టేది ఎవరు?

## ఆసక్తికరంగా మారిన ఫైనల్స్

## చివరి దశకు చేరిన వన్డే వరల్డ్ కప్

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్ ఫైనల్స్‌లో భారత్‌తో తలపడేది ఎవరనేది ఆసక్తికరంగా మారింది. చివరి దశకు చేరిన వరల్డ్ కప్‌లో ఇప్పటికే రెండు జట్లు సెమీస్‌కు అర్హత సాధించగా, మరో రెండు బెర్తుల కోసం తీవ్ర పోటీ నెలకొంది. వరల్డ్ కప్‌లో భారత్, దక్షిణాఫ్రికా ఇప్పటికే సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. లీగ్ దశలో 8 మ్యాచ్‌లు ఆడిన భారత్ అన్నింటిలోనూ విజయం సాధించి అగ్రస్థానంలో నిలిచింది. అయితే ప్రత్యర్థిగా ఎవరు ఎదురుపడతారనేది సర్వత్రా ఉత్కంఠత నెలకొంది. మిగిలిన రెండు సెమీస్ బెర్తుల కోసం నాలుగు జట్లు పోటీలో నిలిచాయి. వాటి పరిస్థితిని అంచనా వేస్తే ఆస్ట్రేలియా సెమీస్‌కు చేరుకుంది. అయితే ఏ స్థానమనేది మిగిలిన మ్యాచ్‌లు, జట్ల ఫలితాలపై ఆధారపడి ఉంది. ఇక వరల్డ్ కప్‌లో భారత్ తర్వాత మొదట్లో సాధికారికంగా ఆడిన జట్టు కివీస్. వరుసగా నాలుగు మ్యాచ్‌లలో గెలిచి సెమీస్ వైపు పరుగులు తీసింది. కానీ ఆ తర్వాతే




న్యూజిలాండ్ బోల్తా పడింది. మళ్లీ నాలుగు ఓటములను చవిచూసి సెమీస్ బెర్తు కోసం పోరాడాల్సిన పరిస్థితిని తెచ్చుకుంది. ప్రస్తుతం 8 మ్యాచ్‌ల్లోన నాలుగేసి విజయాలు, ఓటములతో ఎనిమిది పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. చివరి మ్యాచ్ శ్రీలంకతో ఈ నెల 9వ తేదీన తలపడనుంది. ఇందులో గెలిచినా సెమీస్‌కు చేరుతుందనే నమ్మకం లేదు. పాక్, ఆఫ్గన్ తమ ఆఖరి మ్యాచ్‌ల్లో ఓడితేనే కివీస్ నాకౌట్ దశకు చేరుకుంటుంది. కివీస్‌కు ఓటమి ఎదురైతే మాత్రం సెమీస్‌పై ఆశలు వదులుకోవాల్సి ఉంటుంది. నెట్‌రన్‌రేట్ ప్రకారం బెర్త్ దక్కే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. పాకిస్తాన్ విషయానికి వస్తే ఇప్పటి వరకూ పాక్ జట్టు ఆడిన తీరును చూసిన తర్వాత సెమీస్ రేస్‌లో నిలుస్తుందని ఎవరూ భావించ లేదు. అందుకే పాక్‌ను ఎవరి అంచనాలకు అందని జట్టుగా భావిస్తుంటారు. ప్రస్తుత వరల్డ్ కప్‌లో ఇప్పటి వరకూ 8 మ్యాచ్‌లలో 4 విజయాలు, మనో 4 ఓటములతో 8 పాయింట్లు సాధించింది. గత మ్యాచ్‌లో కివీస్‌పై అద్భుత విజయంతో నెట్‌రన్‌రేట్‌ను కూడా మెరుగుపరచుకుంది. తన చివరి మ్యాచ్ అయిన ఈ నెల 11వ తేదీన ఇంగ్లాండ్‌తో పాక్ తలపడనుంది. ఫామ్ పరంగా ఇంగ్లాండ్ అంత గొప్పగా ఏమీ లేదు. పాక్ భారీ విజయం సాధిస్తే మాత్రం సెమీస్‌లో బెర్తు దక్కే అవకాశాలు ఉన్నాయి. ఒక వేళ ఓడినా చోటు కలిగివే చాన్స్ కూడా ఉన్నాయి. ఇతర జట్లు ఫలితాలు, రన్‌రేట్ కీలకంగా మారుతుంది. కాగా ఆఫ్గనిస్తాన్ విషయానికి వస్తే సంచలన విజయాలతో ఆఫ్గన్ జట్టు వరల్డ్ కప్ సెమీస్ రేసును రసవత్తరంగా చేసింది. ఇంగ్లాడ్‌ను ఓడించిన తర్వాత కివీస్ చేతిలో ఘోర ఓటమిని చవిచూసిన ఆఫ్గన్ జట్టు వేగంగా పుంజుకుంది. వరుసగా పాకిస్థాన్, శ్రీలంక, నెదర్లాండ్స్‌ను ఓడించి సెమీస్ రేస్‌లోకి దూసుకొచ్చింది. ప్రస్తుతం 7 మ్యాచ్‌ల్లో 4 విజయాలు, 3 ఓటములతో 8 పాయింట్లను సాధించింది. అయితే ఆస్ట్రేలియా చేతిలో పరాజయం పొందింది. న్యూజిలాండ్, పాకిస్థాన్‌తో పోలిస్తే సెమీస్ అవకాశాలు ఆఫ్గన్‌కే కాస్త ఇబ్బందికరం. ఇక దక్షిణాఫ్రికాతో ఈ నెల 10వ తేదీన ఆఫ్గన్ జట్టు ఆడనుంది. ఇప్పటికే సంచలన విజయాలు సాధించిన ఆఫ్గన్ అలాంటి ప్రదర్శననే పునరావృతం చేసి ఒక్క మ్యాచ్ గెలిచినా సెమీస్‌కు చేరే అవకాశం దక్కుతుంది. ఆఫ్గన్ చివరి రెండు మ్యాచ్‌లను గెలిస్తే మాత్రం పాక్, న్యూజిలాండ్ ఇంటిముఖం పట్టాల్సిందే. కానీ ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. పాయింట్ల పట్టికలో భారత్ తొలి స్థానాన్ని ఎవరూ ఆక్రమించే అవకాశాలు లేవు. రెండు, మూడు స్థానాల కోసం దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య తీవ్ర పోటీ ఉండే అవకాశాలు ఉన్నాయి. నాల్గవ స్థానంలోకి ఎవరు వస్తారనేది చర్చనీయాంశంగా మారింది. ఇక సెమీస్‌లో తొలి స్థానంలో ఉన్న జట్టు నాలుగ స్థానంలో ఉన్న జట్టుతో ఆడనుంది. రెండో స్థానంలో ఉన్న జట్టు మూడో స్థానంలో ఉన్న జట్టుతో తలపడనుంది.

# అదానీ ప్రాజెక్టులోకి యుఎస్ నిధులు

**న్యూఢిల్లీ, నవంబరు 8:** శ్రీలంక రాజధాని కొలంబోలో అదానీ గ్రూప్ అభివృద్ధి చేస్తోన్న నౌకాశ్రయానికి రుణం అందించేందుకు అమెరికా ముందుకొచ్చింది. అగ్రరాజ్యానికి చెందిన ఆర్థికాభివృద్ధి సంస్థ 'ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (డిఎఫ్‌సి)' 533 మిలియన్ డాలర్లు ఇవ్వనుంది. భారత్‌లో అతి పెద్ద పోర్టుల నిర్వహణ సంస్థ 'అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ (ఎపిసెజ్)', శ్రీలంకకు చెందిన జాన్ కీల్స్ హోల్డింగ్స్, శ్రీలంక పోర్ట్స్ అథారిటీ కలిసి 'కొలంబో వెస్ట్ ఇంటర్నేషనల్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్(సిడబ్ల్యూఐటి)' అనే కన్సార్షియాన్ని ఏర్పాటు చేశాయి. సిడబ్ల్యూఐటియే పోర్టు అభివృద్ధిని చేపడుతోంది.

తాజాగా అమెరికా డిఎఫ్‌సి ఈ సంస్థకే నిధులు అందచేయనుంది. ఇలా అదానీ గ్రూప్ చేపట్టిన ఓ ప్రాజెక్టుకు అమెరికా నిధులు అందచేయడం ఇదే తొలిసారి. దక్షిణాసియాలో చైనా ప్రాబల్యాన్ని అడ్డుకోవడం కోసమే అమెరికా ఈ నిర్ణయం తీసుకుందని నిపుణులు విశ్లేషిస్తుండడం విశేషం. కొలంబో పోర్టులోని డీప్‌వాటర్ షిప్పింగ్ కంటైనర్ టెర్మినల్ అభివృద్ధికి అమెరికా నిధులు అందచేస్తోందని, 'ఎపిసెజ్' ప్రకటించింది. శ్రీలంకలో ప్రైవేట్ రంగ వృద్ధికి ఈ నిధులు దోహదం చేస్తాయని పేర్కొంది. అలాగే దేశ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు కావాల్సిన విదేశీ మారక నిల్వలూ సమకూరుతాయని తెలిపింది. స్మార్ట్, గ్రీన్‌పోర్టుల వంటి సుస్థిర మౌలిక వసతుల అభివృద్ధిలో అమెరికా, శ్రీలంక, భారత్‌ల సమన్వయం దీనితో మరింత ముందుకు సాగుతుందని అభిప్రాయపడింది.



అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో కీలక ప్రాజెక్టులకు డిఎఫ్‌సి ఆర్థిక పరిష్కారాలను అందచేస్తుంటుంది. ఇంధనం, ఆరోగ్య సంరక్షణ, మౌలిక వసతులు, వ్యవసాయం, చిరు వ్యాపారాలు, ఆర్థిక సేవలరంగానికి కావాల్సిన ఆర్థిక సాయం చేస్తుంటుంది. హిందూమహాసముద్రంలో కొలంబో పోర్టు అతిపెద్ద, అత్యంత రద్దీ నౌకాశ్రయం. 2021 నుంచి ఈ పోర్టు సామర్థ్యంలో 90శాతం వినియోగంలో ఉంది. తాజా ప్రాజెక్టు పూర్తయితే, 1,400 మీటర్ల పొడవు, 20 మీటర్ల లోతు రేవు అందుబాటులోకి వస్తుంది. ఫలితంగా 24వేల టిఇయుల భారీ కంటైనర్ వెసెల్స్ కూడా ఆగేందుకు సదుపాయాలు ఉంటాయి. డిఎఫ్‌సి నిధులను ఎపిసెజ్ సిఇఒ కరణ్ అదానీ స్వాగతించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే శ్రీలంక వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో గణనీయ మార్పు వస్తుందని తెలిపారు.

# ఎస్ఎఆర్ టెలివెంటర్స్ లిస్టింగ్ అదుర్స్

**ముంబై, నవంబరు 8:** ఎస్ఎఆర్ టెలివెంటర్స్ ఐపిఒ ఇన్వెస్టర్లకు తొలిరోజే భారీ లాభాలను అందించింది. వాస్తవంగా కంపెనీ ఇష్యూ ధర కంటే 91శాతం ప్రీమియం రేటు అయిన 105 రూపాయల వద్ద ఎన్ఎస్ఇ ఎస్ఎమ్ఇ కేటగిరీలో స్టాక్ అరంగేంట్రం చేసింది. వాస్తవానికి కంపెనీ తన షేర్ ధరను ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ కోసం రూ.55గా నిర్ణయించింది. అయితే లిస్టింగ్ ముందు కూడా కంపెనీ షేర్ ధర 96శాతం గ్రేమార్కెట్ ప్రీమియం కలిగి ఉంది.గ్రేమార్కెట్ అంచనాలకు అత్యంత దగ్గరగా బలమైన ప్రవేశాన్ని ఎస్ఎఆర్




టెలివెంటర్స్ నమోదు చేసింది. దీంతో ఐపిఒలో షేర్లను పొందిన ఇన్వెస్టర్ల సంపద అమాంతం రెండింతలైంది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి 24.75 కోట్ల రూపాయలను సమీకరించింది. నవంబరు 1న రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం తెరచుకున్న ఐపిఒ నవంబరు 3న ముగిసింది. దీని కోసం కంపెనీ ప్రైస్ బ్యాంకు రూ.52-55గా నిర్ణయించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి ఎస్ఎఆర్ టెలివెంటర్ ఇష్యూ 2678 సార్లు సబ్‌స్క్రయిబ్ చేయబడింది. ఇష్యూ సైజు 32.28 లక్షల షేర్లు మాత్రమే ఉన్నప్పటికీ, ఇన్వెస్టర్ల నుంచి 86.38 కోట్ల షేర్లకు బిడ్లు వచ్చాయి. నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు 715 సార్లు, రిటైల్ ఇన్వెస్టర్ల పోర్షన్ 222 సార్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటాల కంటే 77 రెట్లు దరఖాస్తులను అందుకుంది. తాజాగా సమీకరించిన సొమ్మును కంపెనీ 5జి/4జి టవర్‌ల ఇన్‌స్టాలేషన్ కోసం ఉపయోగించనుంది. అలాగే రుణాల చెల్లింపులు, వర్కింగ్ కేపిటల్, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగించాలని చూస్తోంది.

# గోల్డ్ బాండ్లలో పెట్టుబడితో భారీ రిటర్న్స్!

**న్యూఢిల్లీ, నవంబరు 8:** ఆర్‌బిఐ తీసుకొచ్చిన సావరిన్ గోల్డ్ బాండ్లలో తొలి విడతలోనే ఇన్వెస్ట్ చేసిన వారికి అదిరిపోయే లాభాలు రానున్నాయి. దేశంలో భౌతిక బంగారం కొనుగోళ్లను తగ్గించాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని 2015 నవంబర్‌లో ఆర్‌బిఐ తీసుకొచ్చిన విషయం విదితమే. 8యేళ్ల కాలపరిమితితో వస్తున్న ఈ బాండ్ల గడువు ఈ యేడాది నవంబరు 30తో ముగియనుంది. ప్రస్తుతానికి బాండ్ల మెచ్యూరిటీపై ధరలను నిర్ణయించనప్పటికీ, ప్రస్తుత బంగారం ధర వద్ద లెక్కిస్తే మంచి ప్రతిఫలం లభించే అవకాశం ఉంది. ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బిఐ ఈ గోల్డ్ బాండ్లను జారీచేస్తుంటుంది. ఇందుకోసం సబ్‌స్క్రిప్షన్ తేదీలను ప్రకటిస్తుంది. గ్రాము ధర నిర్ణయించేందుకు సబ్‌స్క్రిప్షన్ ముందు వారం చివరి మూడు పనిదినాల్లో 999 స్వచ్ఛత కలిగిన బంగారానికి ఇండియా బులియన్ అండ్ జ్యుయెల్లర్స్ అసోసియేషన్ లిమిటెడ్ నిర్ణయించిన సగటు ధరలను పరిగణనలోకి తీసుకుంటుంది. ఇప్పుడు మెచ్యూరిటీ విషయంలోనూ సూత్రం వర్తించనుంది. 2015 నవంబర్‌లో తొలి విడత గోల్డ్ బాండ్లను జారీచేసినప్పుడు గ్రాము ధరను రూ.2,684గా నిర్ణయించారు. ప్రస్తుతం అంతర్జాతీయ ధరలు అధికంగా ఉన్నాయి. దీపావళి సాధారణంగానే దేశీయంగా బంగారం ధరలు అధికంగా ఉంటాయి. ఆ లెక్కన 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన బంగారం ధర గ్రాము రూ.6వేలు పైనే ఉండనుంది. నవంబరు 30న మెచ్యూర్ అయ్యే బాండ్లకు గాను ఆర్‌బిఐ నెలాఖరును ధర నిర్ణయించనుంది. ఆ లెక్కన దాదాపు డబుల్ కంటే ఎక్కువే రిటర్న్స్ రానున్నాయి. సావరిన్ గోల్డ్ బాండ్లలో 8 యేళ్ల క్రితం ఓ లక్ష రూపాయలు ఇన్వెస్ట్ చేసి ఉంటే, ప్రస్తుత అంచనా ప్రకారం రూ.2.20 లక్షలపైనే ప్రతిఫలాన్ని అంచనా వేయొచ్చు. అంటే దాదాపు 120 శాతం ప్రతిఫలం లభిస్తుంది. యేడాదికి వార్షిక సమ్మిళిత వృద్ధిరేటు 10శాతానికిపైనే గిట్టుబాటు అవుతుంది. దీనికి గోల్డ్ బాండ్లపై ఇచ్చే వడ్డీ అదనం. యేటా 2.50 శాతం నామమాత్ర వడ్డీని బాండ్ల కొనుగోలుపై ఆర్‌బిఐ చెల్లిస్తుంది. అంటే సగటున 12-13 శాతం వృద్ధితో ప్రతిఫలం పొందొచ్చు. ఒకవేళ గోల్డ్ బాండ్లలో ఇన్వెస్ట్ చేయాలంటే షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు, పోస్టాఫీసులు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, క్లియరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్ఛేంజీల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికి సంబంధించిన తేదీలను ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు ప్రకటిస్తుంది.




# వాణిజ్యం


## భారత్ వృద్ధి రేటింగ్‌ను సవరించిన ఫిచ్..




**న్యూఢిల్లీ, నవంబరు 8:** మాంద్యం పరిస్థితులు ప్రపంచాన్ని అంధకారంలోకి నెట్టేసినా, ఇండియా ఓ బ్రైట్ స్పాట్‌గా దూసుకుపోతోంది. అగ్రరాజ్యాలు కూడా వృద్ధిబాటలో డకౌట్ అవుతున్న వేళ భారత్ మాత్రం పరుగులు పెడుతోంది. ఇప్పటికే పలు సంస్థలు ఇండియా వృద్ధిపై సానుకూల దృక్పథాన్ని కనబరిచాయి. తాజాగా భారత్‌పై ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ తన అంచనాలను విడుదల చేసింది. భారత్ మిడ్-టర్మ్ వృద్ధి అంచనాలను రేటింగ్ సంస్థ ఫిచ్ అప్‌డేట్ చేసింది. గతంలో ఇచ్చిన 5.5 శాతం వృద్ధి రేటుకు మార్పులు జోడించింది. 70 బేసిస్ పాయింట్ల మేర పెంచి 6.2శాతానికి తీసుకెళ్లింది. అయితే ఇదే సమయంలో పొరుగు దేశం చైనా రేటింగ్‌ను మాత్రం దారుణంగా కట్ చేసింది. ఇండియా, మెక్సికోల వృద్ధిరేటు పట్ల తమకు నమ్మకం ఉందని ఫిచ్ ప్రకటించింది. దీంతో ఈ దేశాల రేటింగ్‌ను గణనీయంగా అప్‌గ్రేడ్ చేసింది. మెరుగైన మూలధన వ్యయం, లేబర్ రేషియో ఆధారంగా తన ఔట్‌లుక్‌ను మార్చుకున్నట్లు నివేదికలో పేర్కొంది. ఉపాధి రేటు, కార్మిక ఉత్పాదకత అంచనాలు, పని వయస్సు జనాభాలో పెరుగుదల ఇందుకు కారణాలుగా చెప్పింది. ఇదే సమయంలో వివిధ దేశాల రేటింగ్‌ను ఫిచ్ తగ్గించింది. చైనా వృద్ధి అంచనాను 5.3శాతం నుంచి 4.6శాతానికి, రష్యా 1.6నుంచి 0.8, దక్షిణ కొరియా 2.3 నుంచి 2.1, దక్షిణాఫ్రికా మునుపటి అంచనాను 1.2శాతం నుంచి ఒక శాతానికి కట్ చేసింది. సానుకూల సర్దుబాట్లు ఉన్నప్పటికీ అంతర్జాతీయంగా ఏర్పడిన అనిశ్చితి, మహమ్మారి దీర్ఘకాలిక ప్రభావం వెరసి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లను ప్రభావితం చేసినట్లు పేర్కొంది.

## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. ఉదయం ఫ్లాట్‌గా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా దాదాపు అదే ధోరణిని కనబరచాయి. చివరికి సెన్సెక్స్ 33.21 పాయింట్లు పుంజుకుని 64,975.61 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 36.80 పాయింట్లు పెరిగి 19,443.50 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.83.28 వద్ద నిలిచింది. ఏసియన్ పెయింట్స్, టైటాన్ కంపెనీ, ఎల్‌అండ్‌టి, ఐటిసి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టిసిఎస్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు అత్యధికంగా పుంజుకున్నాయి. ఐసిఐసిఐ బ్యాంకు, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెప్టెంబరు త్రైమాసికంలో ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ఏకీకృత నికర లాభం ఆరింతలు పెరిగి రూ.850.9 కోట్లకు చేరింది. ఆదాయం వార్షిక ప్రాతిపదికన రూ.1,474.7 కోట్ల నుంచి రూ.3,256 కోట్లకు పెరిగింది. కంపెనీ షేరు బుధవారం 5.01శాతం పెరిగి రూ.830.60 వద్ద నిలిచింది. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో జెన్‌సోల్ ఇంజినీరింగ్ స్టాండలోన్ నికర లాభం రెండింతలకు పైగా పెరిగి రూ.16కోట్లకు చేరింది. క్రితం యేడాదితో పోలిస్తే ఆదాయం రూ.80.29 కోట్ల నుంచి రూ.201 కోట్లకు పెరిగింది. కంపెనీ షేరు 3.80శాతం పెరిగి రూ.827 వద్ద నిలిచింది.



## ఆరు ఉత్పత్తులతో 'భారత్ ఆర్గానిక్స్' బ్రాండ్

**న్యూఢిల్లీ, నవంబరు 8:** దేశంలో సేంద్రియ ఉత్పత్తులను పండించే వారి కోసం నేషనల్ కోఆపరేటివ్ ఆర్గానిక్స్ లిమిటెడ్‌ను ప్రారంభించినట్లు కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా బుధవారం ఎన్‌సిఒఎల్‌లో భాగంగా ఆరు ఉత్పత్తులతో 'భారత్ ఆర్గానిక్స్' బ్రాండ్‌ను అమిత్ షా విడుదల చేశారు. త్వరలో ఇది భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా నమ్మకమైన బ్రాండ్‌గా మారుతుందని అమిత్ షా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిఒఎల్ లోగో, వెబ్‌సైట్‌ను విడుదల చేసి, ఐదు సహకార సంఘాలకు ఎన్‌సిఒఎల్ ధ్రువ పత్రాలను అందచేశారు. 'భారత్ ఆర్గానిక్స్ బ్రాండ్ ద్వారా సేంద్రియ పద్ధతిలో పండించిన కందిపప్పు, శనగ పప్పు, పంచదార, రాజ్మా, బాస్మతి బియ్యం, సోనామసూరి బియ్యంలను విక్రయిస్తారు. డిసెంబర్ నాటికి ఈ బ్రాండ్ కింద మరో 20 ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకొస్తాం. మదర్ డెయిరీ సఫల్ అవుట్‌లెట్లతో పాటు, ఆన్‌లైన్‌లో భారత్ ఆర్గానిక్స్ ఉత్పత్తులను కొనుగోలు చేయొచ్చు. క్రమంగా ఈ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తాం. వీటి అమ్మకాల ద్వారా వచ్చిన లాభాల్లో 50శాతం నేరుగా వాటిని పండించిన వారి ఖాతాలకు బదిలీ అవుతాయి' అని అమిత్ షా తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 190 దేశాల్లో 749 లక్షల హెక్టార్లలో సేంద్రియ వ్యవసాయం జరుగుతోంది. 2020 నాటి డేటా ప్రకారం సేంద్రియ వ్యవసాయం చేసే దేశాల్లో భారత్ నాలుగో స్థానంలో ఉంది. భారత్‌లో 27 లక్షల హెక్టార్లలో సేంద్రియ వ్యవసాయం జరుగుతోంది. 2022-23 గణాంకాల ప్రకారం భారత్‌లో యేటా 29 లక్షల టన్నుల సేంద్రియ ఉత్పత్తులను పండిస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.